మన సమగ్ర
# ప్రజావాణి
తెలుగు డైలీ
RNI NO:TGTEL/25/A5443
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

Wanted Reporters
తెలుగు రాష్ట్రాలలో దిగ్విజయంగా నడుపబడుతున్న ప్రజావాణి దిన పత్రిక మరియు ప్రజావాణి చానల్
నందు పనిచేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా
విలేఖరులు కావలెను
(కొత్తవారికి అవకాశం, అనుభవం కల వారికి ప్రాధాన్యత)
Ph:9440032006

రాజన్న సిరిసిల్ల | సోమవారం | 13.07.2026 | సంపుటి : 01 | సంచిక : 190 | పేజీలు : 12 | వెల : 2/-
RAJANNA SIRICILLA | MONDAY | 13.07.2026 | Volume : 01 | Issue : 190 | Pages : 12 | Cost : 2/-

## క్షిపణుల తయారీలో ప్రైవేట్ సంస్థలు

● కేంద్రంలోని మోడీ సర్కారు పన్నాగాలు ● తొలి దశలో అస్త్ర మార్క్-2 క్షిపణులు ! ● ఉత్పత్తి లక్ష్యాల భారం పేరిట బీడీఎల్ నిర్వీర్యం ● రక్షణ ఉత్పత్తుల డిమాండ్ పెరగడంతో కొత్త వ్యూహమంటూ అడ్డదారి ● బరిలో ఐకామ్, అదానీ, ఫోర్జ్, టాటా, మహీంద్రా ● ముమ్మాటికీ దేశభద్రతకు ముప్పే : రక్షణశాఖ మాజీ సైన్యాధిపతులు




# కొత్త ఓటర్లకు మరో పరీక్ష

- తల్లిదండ్రుల సర్ వివరాలు కోరుతున్న ఈసీ ఆన్‌లైన్ పోర్టల్

నిబంధనలు మార్చకుండానే ఫారం -6లో కొత్త షరతులు

కేంద్ర అధికారిక నోటిఫికేషన్ లేకుండానే మార్పులు

రాష్ట్రాలను బట్టి ఫారాల్లో మార్పులు చేస్తున్నారని సందేహాలు

పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్న మాజీ ఎన్నికల అధికారులు






## కన్నీటి వీడ్కోలు

మైసూరులో అధికారిక లాంఛనాలతో

జానకమ్మ అంత్యక్రియలు పూర్తి

అంతిమయాత్రలో భారీగా పాల్గొన్న అభిమానులు

**మైసూరు, జూలై 12:** గానకోకిల ఎస్. జానకి అంత్యక్రియలు ఆదివారం సాయంత్రం ముగిశాయి. కర్నా టక ప్రభుత్వం జానకమ్మ అంత్యక్రియలను మైసూరులో అధికారిక లాంఛనాలతో జరిపించింది. ఆమె అంతిమయాత్రలో పెద్ద సంఖ్యలో ప్రజలు, అభిమానులు పాల్గొన్నారు. జానకమ్మ కోరిక మేరకు కణియనహుండి ఫామ్‌హౌస్‌లో కుటుంబ సభ్యులు దహన సంస్కారాలు జరిపించారు. అభిమాని ఫామ్ హౌస్ లో అంత్యక్రియలు హెచ్.డి. కోటే తాలూకాలోని కనియనహుండి గ్రామంలో ఉన్న ఒక వ్యవసాయ క్షేత్రంలో సాయంత్రం జానకి అంత్యక్రియలు జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వ మిగతా2లో...

## బీఆర్ఎస్ దెబ్బతో సర్కార్ గోదారి బాట..

● కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పరుగులు పెట్టిస్తున్న కేటీఆర్

● నేడు దేవాదులకు డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి ఉత్తమ్

● నీటి విడుదలపై ప్రశ్నిస్తుండటంతో సర్కార్ ఉక్కిరిబిక్కిరి



**వరంగల్, జూలై 12:** బీఆర్ఎస్ దెబ్బతో కాంగ్రెస్ ప్ర భుత్వం దిగొచ్చింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ నెల 5న కన్నెపల్లిలో పర్యటించడం, గోదావరిలో నీళు ్లన్నప్పటికీ రేవంత్‌రెడ్డి సర్కార్ ఉద్దేశపూర్వకంగానే దిగువకు విడిచిపెడుతున్నదనే విషయాన్ని కుండ బద్దలు కొట్టినట్టు వెల్లడించడంతో ప్రభుత్వ పెద్దలు ఎట్టకేలకు గోదారి బాట పట్టారు. కానీ, కన్నెపల్లికి వెళ్లి గోదావరిని పరిశీలిస్తే తమ సర్కార్ నవ్వుల పాలవుతుందన్న భయంతో సోమవారం దేవాదుల ప్రాజెక్టు ప్రాంతాన్ని సందర్శించనున్నారు. ఐదు నెలల క్రితం బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత హరీశ్‌రావు దేవాదుల ప్రాజెక్టులో భాగమైన దేవన్నపేట పంప్‌హౌస్‌ను పరిశీలించినప్పుడు కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇదేవిధం గా వ్యవహరించింది. వరిరైతులను ఆదుకునేందుకు వెంటనే దేవాదుల పంపులను ఆన్ చేయాలని ఆ పర్యటన సందర్భంగా హరీశ్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడంతో మరుసటి రోజు తెల్లారే మిగతా2లో...

## కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధణలో ప్రభుత్వం విఫలం: బిజెపి చీఫ్

**హైదరాబాద్, జూలై 12:** కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ధ్వజమెత్తారు. ఈ మేరకు ఆయన ఆదివారం ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. ప్రభుత్వ చేతగానితనం వల్లే ఉత్తర తెలంగాణకు సాగు, తాగు నీరు అందడం మిగతా2లో...





## ఆర్ అండ్ బీ దేశంలోనే నెంబర్ వన్

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత : రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

హ్యామ్ (హెచ్‌ఏఎం) పథకం బీటీ రోడ్ల నిర్మాణం, నార్కట్‌పల్లి -మునుగోడు రైల్వే ఓవర్‌బ్రిడ్జి పనులకు శంకుస్థాపన

**యాదగిరిగుట్ట, జూలై 12:** రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖను అన్ని రంగాల్లో నెంబర్‌వన్ స్థానంలో నిలబెట్టేందుకు కృషి చేస్తానని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఆదివారం యాద్రాది భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం వంగపల్లి వద్ద సుమారు రూ.358 కోట్లతో హ్యామ్ (హెచ్ ఏఎం) పథకం కింద చేపట్టనున్న పలు బీటీ రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అంతకుముందు రాయగిరి నుంచి వంగపల్లి గ్రామం వరకు దాదాపు వెయ్యి కార్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. అలాగే, నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లిలో

మిగతా2లో...

## పట్టిసీమకు నీళ్లు వదిలేందుకే మేడిగడ్డపై కుట్ర

● గురువు చంద్రబాబుకు రేవంత్ రెడ్డి గురుదక్షిణ ● ఇగో పక్కన పెట్టి తెలంగాణ రైతులను ఆదుకోండి ● ఎన్టీపీసీతో పాటు హైదరాబాద్‌కు తాగునీటి కష్టాలు తప్పవు : మాజీ మంత్రి హరీశ్‌రావు హెచ్చరిక



**హైదరాబాద్, జూలై 12:** పట్టిసీమకు నీళ్లు వదిలేందుకే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గత రెండేండ్లుగా మేడిగడ్డకు మరమ్మత్తు చేయకుండా తాత్సారం చేస్తున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోటార్లు బంద్ పెట్టి, నీళ్లను కిందకు వదిలేస్తూ ఆంధ్రా ఆయకట్టుకు మేలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు. ఎల్‌నినో కరువు పరిస్థితుల్లో ప్రతి నీటి చుక్కా ముఖ్యమని నిపుణులు చెబుతున్న మాటలను సీఎం ఖాతరు చేయడం లేదన్నారు. ప్రస్తుతం గోదావరిలో పారుతున్న 50 వేల క్యూసెక్కుల వరదను కన్నెపల్లి, దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల ద్వారా ఎత్తిపోయాలని డిమాండ్ చేశారు. దేవాదులలో 10 మోటార్లు ఉంటే 4 మాత్రమే నడుపుతూ.. 2,500 క్యూసెక్కులు ఎత్తాల్సిన చోట కేవలం 1,200 క్యూసెక్కులు మాత్రమే ఎత్తుతున్నారని ఆరోపించారు. ఫలితంగా వరంగల్, ధర్మసాగర్, పాలకుర్తిల్లో 75 శాతం చెరువులు ఎండిపోయాయని ఆందోళన

మిగతా2లో...

## విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్
- జగిత్యాలలో కేంద్రీయ విద్యాలయానికి భూమిపూజ




## పవన్‌కల్యాణ్‌కు శస్త్ర చికిత్స.. పరామర్శించిన చంద్రబాబు

**అమరావతి, జూలై 12:** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను సీఎం చంద్రబాబు నాయుడు ముంబాయిలో పరామర్శించారు. భుజం నొప్పితో బాధపడుతున్న పవన్‌కల్యాణ్ శనివారం ముంబాయిలోని కోకిలాబెన్ ధీరూభాయ్

మిగతా2లో...



## విజయవాడలో ఏడు ప్రయివేట్ ట్రావెల్స్ బస్సులు అగ్నికి ఆహుతి

**హైదరాబాద్ , జూలై 12:** నగరంలోని ఆటోనగర్‌లో ఆదివారం మధ్యాహ్నం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో ఏడు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. మరమ్మతుల కోసం మిగతా2లో...



# కొత్త ఓటర్లకు మరో పరీక్ష

**న్యూఢిల్లీ,జూలై 12:** కొత్తగా ఓటరుగా నమోదు చేసుకునే వారి కోసం ఉపయోగించే ఫారం-6లో ఎన్నికల సంఘం (ఈసీ) కొర్రీ పెట్టింది. ఎలాంటి చట్టపరమైన సవరణలు లేకుండా, నిబంధనలను మార్చకుండా కొత్త డిక్లరేషన్‌ను చేర్చింది. ఆ ఫారంలో దరఖాస్తుదారుడితో పాటు వారి తల్లిదండ్రుల పేర్లు, 2002 ఓటర్ల జాబితాలో వారి పేర్లు ఉన్నాయా లేదా అనే వివరాలు భర్తీ చేయాలని కోరుతున్నది. అయితే ఈ మార్పునకు అవసరమైన చట్టబద్ధ ప్రక్రియను కేంద్ర ఎన్నికల సంఘం అనుసరించలేదనే ఆరోపణలు వినిపిస్తున్నా యి. దీనిపై ఓ ఆంగ్ల దినపత్రిక ప్రధాన కథనాన్ని ప్రచురించింది. ఫారం -6 ను 18 ఏండ్లు పూర్తి చేసుకున్న వారు, భారత పౌరసత్వం పొందిన వారు, గతంలో ఓటరు జాబితా నుంచి పేరు తొలగించబడిన వారు మళ్లీ నమోదు చేసుకోవడానికి ఉపయోగిస్తారు. అయితే కొత్త ఓటర్లను ఆదిలోనే కట్టడి చేసే ప్రక్రియలో భాగంగా కేంద్రం ఆ దరఖాస్తులో కొత్త సమాచారాన్ని కోరుతోంది. కేంద్ర ఎన్నికల సంఘం తన 'ఈసీఐనెట్' ఆన్‌లైన్ పోర్టల్‌లో పారం-6 నింపే సమయంలో 'జె', 'కె' విభాగాల మధ్య కొత్త డిక్లరేషన్ భాగాన్ని చేర్చారు. ఇందులో దరఖాస్తుదారుడు.. 1.నా పేరు గత సర్ ఓటర్ల జాబితాలో ఉంది, 2. నా తండ్రి, తల్లి, తాత, అమ్మమ్మ పేరు గత సర్ జాబితాలో ఉంది. 3. నా పేరు గానీ, నా తల్లిదండ్రుల పేరు గాన్ గత సర్‌లో లేదు అంటూ ఈ మూడు ఎంపికల్లో ఒకదానిని తప్పనిసరిగా ఎంచుకోవాల్సి వస్తోంది. మొదటి రెండు ఎంపికల్లో ఏదైనా ఎంచుకుంటే.. సంబంధిత అసెంబ్లీ నియోజ కవర్గం, పోలింగ్ బూత్ నంబర్, సీరియల్ నంబర్ వంటి వివరాలను కూడా నమోదు చేయాలని పోర్టల్ కోరుతోంది. అయితే, ఈ వివరాలు లేకపోతే మూడో ఎంపికను మాత్రమే ఎంచుకునే అవకాశం ఉంది. కానీ అలా ఎంపిక చేస్తే తర్వాత ఏమవుతుందనే విషయంపై పోర్టల్ ఎలాంటి వివరణ లేదు.ఆన్‌లైన్ ఫారం-6లో ఈ కొత్త డిక్లరేషన్ కనిపిస్తున్నప్పటికీ... అదే పోర్టల్‌లో డౌన్‌లోడ్ చేసుకునే ప్రింటెడ్ ఫారం-6లో మాత్రం ఈ కొత్త భాగం లేకపోవడం గమనార్హం. ఈ కొత్త నిబంధన బీహార్, అసోం మినహా సర్ పూర్తయిన, ప్రస్తుతం కొనసాగుతున్న ఇతర రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలన్నింటిలో కనిపిస్తున్నది. ఈ మార్పులు సర్ ప్రక్రియతో అనుసంధానమై ఉన్నాయి. గతేడాది నుంచి దేశవ్యాప్తంగా 10 రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో (యూటీలు) జరిగిన సర్‌లో 5.58 కోట్ల మంది పేర్లు ఓటర్ల జాబితా నుంచి తొలగించబడిన విషయం తెలిసిందే. ఇందులో ఒక్క పశ్చిమ బెంగాల్‌లో 27 లక్షలకుపైగా ఓటర్ల పేర్లు తొలగించబడ్డాయి. దీంతో వారి పిల్లల ఓటరు నమోదుపై కూడా ఆ ప్రభావం కనిపిస్తుంది. ప్రజా ప్రాతినిధ్య చట్టం-1950లోని సెక్షన్-28 ప్రకారం ఓటరు నమోదు నిబంధనల్లో మార్పులు చేయడానికి కేంద్ర ప్రభుత్వమే అధికారిక గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయాలి. ఈసీతో సంప్రదించిన తర్వాత కేంద్ర న్యాయశాఖ ఈ మార్పులను ప్రకటించాల్సి ఉంటుంది. ఫారం-6 కూడా ఎన్నికల నమోదు నిబంధనలు, 1960 (రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎలక్టర్స్ రూల్స్) కింద ఉన్న చట్టబద్ధ ఫారం.అందువల్ల అందులో మార్పులు చేయాలంటే కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేయాల్సిందేనని ఎన్నికల సంఘం మాజీ అధికారులు చెబుతున్నారు. "చట్టంలో, నిబంధనల్లో సవరణ లేకుండా ఎన్నికల సంఘం స్వయంగా ఫారం-6లో మార్పులు చేయడానికి అధికారం లేదు. ఫారంలో ఎక్కడైనా ఒక కామా (,) కూడా ఈసీ తనంతట తాను జోడించలేదు" అని ఇద్దరు మాజీ సీనియర్ ఎన్నికల సంఘం అధికారులు తెలిపారు. దీనికి ఉదాహరణగా 2021లో ఆధార్ సంఖ్యను ఓటరు నమోదులో చేర్చేందుకు పార్లమెంట్ చట్ట సవరణ చేసిన తర్వాత, 2022 జూన్‌లో కేంద్ర న్యాయశాఖ అధికారిక నోటిఫికేషన్ ద్వారా ఫారం-6లో మార్పులు చేసిన విషయాన్ని ప్రస్తావిస్తున్నారు.అయితే ప్రస్తుత మార్పులపై ఎన్నికల సంఘం నుంచి స్పందన రావాల్సి ఉంది. దీనిపై స్పందించేందుకు కేంద్ర న్యాయశాఖ కార్యదర్శి అందుబాటులోకి రాలేదు. ఈ పరిణామం నేపథ్యంలో చట్టబద్ధ సవరణలు లేకుండానే ఆన్‌లైన్ ఫారం-6లో కొత్త వివరాలు కోరడం రాజ్యాంగం, పరిపాలనా పరంగా సమంజసమేనా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

# బీఆర్ఎస్ దెబ్బతో సర్కార్ గోదారి బాట..

(మొదటి పేజీ తరువాయి)

(ఫిబ్రవరి 22న) సీఎం రేవంత్‌రెడ్డి ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని దేవాదులలో పర్యటించారు. నిలదీస్తే కానీ కదలరా?రైతుల కష్టాలను దూరం చేయాలని బీఆర్ఎస్ అడిగితే తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం కదిలే పరిస్థితి లేదని జరుగుతున్న పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. గోదావరి నీటి వినియోగ అంశమే ఇందుకు ఇందుకు తాజా నిదర్శనం. ఎల్ నినో ప్రభావంతో ఈ ఏడాది తీవ్ర ప్రతికూల పరిస్థితులు ఏర్పడటంతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ నెల 5న జయశంకర్-భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం ప్రాజెక్టులో ప్రధాన భాగమైన కన్నెపల్లి పంప్‌హస్ వద్ద గోదావరి నీటి లభ్యతను పరిశీలించారు. రేవంత్‌రెడ్డి సర్కార్ రైతు వ్యతిరేక వైఖరిని కేటీఆర్ తూర్పారబట్టారు. దీంతో ఉక్కిరి బిక్కిరైన రేవంత్‌రెడ్డి.. స్వయంగా మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి, గోదావరిలో నీళ్లు ఉన్నాయని అనివార్యంగా ఒప్పుకోవాల్సి వచ్చింది. కానీ, మేడిగడ్డ బరాజ్ కుంగుబాటును సాకుగా చూపుతూ నీళ్లు ఎత్తిపోయబోమని తేల్చిచెప్పారు. దీంతో కన్నెపల్లి నుంచి నీటిని ఎత్తిపోయాలని కాళేశ్వరం పరీవాహక ప్రాంతంలోని రైతులతోపాటు రిటైర్డు ఇంజినీర్లు, తెలంగాణ మేధోసమాజం నుంచి ప్రభుత్వంపై ఒత్తిడి అధికమైంది. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వ పెద్దలు గోదావరిని పరిశీలించేందుకు దేవాదులకు పయనమవుతున్నారు.**నాడు హరీశ్.. నేడు కేటీఆర్** రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి బీఆర్ఎస్ అడుగడుగునా ముచ్చెమటలు పట్టిస్తున్నది. గోదావరిలో నీరున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే రైతులకు సాగునీటి కష్టాలు తెచ్చిపెడుతున్నదని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఫిబ్రవరి 21న దేవన్నపేట పంప్‌హౌస్‌ను పరిశీలించి దుయ్యబట్టడంతో ఆ మరుసటి రోజే సీఎం రేవంత్‌రెడ్డి గోదావరి తీరంలోని దేవాదుల ప్రాజెక్టు పనితీరుపై సమీక్ష నిర్వహించాల్సి వచ్చింది. ఇదేవిధంగా కన్నెపల్లి పంప్‌హౌస్ వద్ద దాదాపు 1 లక్ష క్యూసెక్కుల నీటి ప్రవాహం ఉన్నదని, అయినప్పటికీ సీఎం రేవంత్‌రెడ్డి తన గురువు కండ్లల్లో ఆనందం కోసమే గోదావరి నీటిని దిగువకు వదిలిపెడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ నెల 5న ధ్వజమెత్తారు. ఆ నీటిని ఎత్తిపోయకుంటే వేలాదిగా తరలివచ్చి కన్నెపల్లి పంపులను ఆన్ చేస్తామని అల్టిమేటం జారీచేయడంతో కాంగ్రెస్ సర్కార్ నష్టనివారణ చర్యలకు ఉపక్రమించింది. దీనిలో భాగంగానే సీఎం రేవంత్‌రెడ్డి మీడియా సమావేశం నిర్వహించి గోదావరి నీటిపారుదల, వరద ప్రవాహం, మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌లు, కన్నెపల్లి పంప్‌హౌస్ తదితర అంశాలపై నోరు విప్పారు. ఈ నేపథ్యంలో తక్షణ ఉపశమన చర్యగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, సీతక్క తదితరులు సోమవారం దేవాదుల వద్ద గోదావరి నీటి ప్రవాహాన్ని పరిశీలించనున్నారు.

# ఆర్ అండ్ బీ దేశంలోనే నెంబర్ వన్

(మొదటి పేజీ తరువాయి)

రూ.76 కోట్లతో నిర్మించనున్న నార్కట్‌పల్లి--మునుగోడు సేతుబంధు (సీఆర్ఐ) రైల్వే ఓవర్‌బ్రిడ్జి (ఆర్‌ఓబీ) నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఆయా కార్యక్రమాల్లో మంత్రి మాట్లాడుతూ.. మెరుగైన రహదారులు, వంతెనలు, మౌలిక సదుపాయాల కల్పన ద్వారా ప్రమాదాలను తగ్గించి ప్రజలకు సురక్షితమైన రవాణా వ్యవస్థను అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అదే క్రమంలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తూ మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్టు తెలిపారు. అభివృద్ధి పనులు పూర్తయ్యితే ఆలేరు నియోజకవర్గంతో పాటు పరిసర ప్రాంతాల్లో రహదారి సౌకర్యాలు మరింత మెరుగుపడ్తాయని అన్నారు. ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని, మరిన్ని అభివృద్ధి పనులు కూడా త్వరలో ప్రారంభమవుతాయని తెలిపారు. నల్లగొండ జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, రోడ్లు, సాగునీరు, వ్యవసాయం, తదితర రంగాల్లో భారీ పెట్టుబడులు పెట్టి జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. రైతులు ఎక్కువ స్థాయిలో ధాన్యం పండిస్తున్నారని, వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రంలోనే ధాన్యం అత్యధికంగా పండించిన జిల్లా నల్లగొండ జిల్లా అని అన్నారు. నార్కట్‌పల్లి--మునుగోడు రహదారి అభివృద్ధి పనుల్లో స్థానిక రైతుల భూములకు అన్యాయం జరగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను సైతం దశలవారీగా పూర్తి చేస్తామని చెప్పారు. రూ.600 కోట్లతో హ్యాం రోడ్లను, రూ.4000 కోట్లతో రాష్ట్రంలో అన్ని రోడ్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. 2028లో ఎస్ఎల్బీసీ సొరంగ మార్గం పూర్తి చేసి నార్కట్‌పల్లి మండల ప్రజలకు తాగు, సాగు నీరు అందిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ వేముల వీరేశం, బీర్ల అయిలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కడియం శ్రీహరి, యశస్విని రెడ్డి, కలెక్టర్ బి.చంద్రశేఖర్, సేతు బందు సీఆర్ఐఎఫ్ చీఫ్ వసంతనాయక్, స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, ఆర్ అండ్ బీ ఎస్ఈ శ్రీధర్ రెడ్డి, నల్లగొండ ఆర్డీవో అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

# పట్టిసీమకు నీళ్లు వదిలేందుకే మేడిగడ్డపై కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తం చేశారు.మొన్నటి వరకు గోదావరిలో నీళ్లే లేవని అబద్ధం చెప్పిన సీఎం... పారుతున్న గోదావరిని లైవ్ లో చూపించగానే మాటమార్చి కొత్త పల్లవి ఎత్తుకున్నారని ఎద్దేవా చేశారు. మేడిగడ్డ గేట్లు మూయకుండా కన్నెపల్లి మోటార్లు ఎలా నడుపుతారంటూ అవగాహన లేకుండా మాట్లాడుతున్నా రని దుయ్యబట్టారు.2028లో 28 లక్ష?లు, 2025లో 15లక్షల క్యూసెక్కుల వరద వచ్చినా భద్రాచలానికి ఎలాంటి ముప్ప జరగలేదని గుర్తు చేశారు. అన్నారం, సుందిళ్ల రెండు బ్యారేజీల్లో మొత్తం 8 టీఎంసీలంటే దాదాపు 80 వేల క్యూసెక్కుల నీరు మాత్రమే నిల్వ ఉంటుందని చెప్పారు. ఇదే విషయాన్ని తెలంగాణ రిటైర్డ్ ఇంజినీర్లు చెబితే సీఎం జీర్ణించుకోలేక పోతున్నారని విమర్శించారు. నిన్నటి దాకా నిపుణుల కమిటీ, రిటైర్డ్ ఇంజినీర్లు అని చెప్పిన సీఎం.. ఇప్పుడు నీళ్లు ఎత్తమని టెక్నికల్ సూచన చేయగానే వారిని జైల్లో పెడతామని బెదిరిస్తున్నారని హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏనాడూ రిటైర్డ్ ఇంజనీర్లు మేడిగడ్డ సాధ్యం కాదని చెప్పలేదని గుర్తు చేశారు. మిడ్ మానేరుకు నేరుగా నీళ్లు తీసుకెళ్లడం కష్టం కాబట్టి, వరస బ్యారేజీలు కట్టి ఎల్లంపల్లి ద్వారా తీసుకెళ్లమని జస్టిస్ ఘోష్ కమిషన్‌కు అఫిడవిట్ ఇచ్చారని పేర్కొన్నారు. ఇరిగేషన్ శాఖకు చెందిన అధికారులు రూ. 8.5 కోట్ల ఖర్చుతో కాపర్ డ్యాం కట్టడం ద్వారా నీళ్లు ఎల్లంపల్లికి తీసుకువెళ్లొచ్చంటూ ప్రభుత్వానికి లేఖ రాశారని తెలిపారు. దాన్ని వెంటనే బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.మేడిగడ్డపై రిపోర్ట్ ఇచ్చిన ఎన్డీఎస్ఏ చైర్మెన్ చంద్రశేఖర్ అయ్యర్, అతుల్ జైన్‌ల హయాంలోనే పోలవరం కాపర్ డ్యామ్, డయాఫ్రమ్ వాల్ ఆరు సార్లు కొట్టుకుపోవడం వల్ల రూ.7 వేల కోట్లకు పైగా నష్టం జరిగిందన్నారు. అలాంటి వారికి ప్రమోషన్లు ఇచ్చి ఇక్కడకు పంపితే మేడిగడ్డ 3 పిల్లర్ల కుంగుబాటుపై రిపోర్టులు ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. హిట్లర్ తనకు ఆదర్శం అన్న రేవంత్ రెడ్డి, అదే హిట్లర్ తరహాలో హంతక భాష మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇగోలకు, పంతాలకు పోయి రైతుల పంటలను ఎండబెట్టొద్దని విజ్ఞప్తి చేశారు. తక్షణమే కన్నెపల్లి, దేవాదుల మోటార్లను పూర్తిస్థాయిలో ఆన్ చేసి రాష్ట్రాన్ని కరువు బారి నుంచి కాపాడలని సూచించారు. లేదంటే ఎన్టీపీసీ, సింగరేణితో పాటు హైదరాబాద్‌కు తాగునీటికి కష్టాలు తప్పవన్నారు. అదే జరిగితే ఎండిన ప్రతి పంటకు, రాలిన ప్రతి రైతు కన్నీటి బొట్టుకు తెలంగాణ సమాజం సీఎంను దోషిగా నిలబెడుతుందని హెచ్చరించారు.

# పవన్‌కల్యాణ్‌కు శస్త్ర చికిత్స.. పరామర్శించిన చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

అంబానీ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేయించుకున్నారు.ఏపీ సీఎంతో పాటు మంత్రులు నారాయణ, నాదెండ్ల మనోహర్ తదితరులు పరామర్శించారు.అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ గత కొంతకాలంగా కుడి భుజం నొప్పితో బాధపడుతున్న పవన్‌కల్యాణ్ వైద్య నిపుణుల సూచనల మేరకు చేయించుకున్న ఆపరేషన్ విజయవంతమైందన్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. రెండువారాల విశ్రాంతి అనంతరం పవన్‌కల్యాణ్ విధుల్లో పాల్గొంటారని వివరించారు. ఎడమ భుజానికి కూడా ఆపరేషన్ అవసరమా? కాదా? అని వైద్యుల సూచన మేరకు జరుగుతుందన్నారు.

# విజయవాడలో ఏడు ప్రయివేట్ ట్రావెల్స్ బస్సులు అగ్నికి ఆహుతి

(మొదటి పేజీ తరువాయి)

మెకానిక్ షెడ్‌లో నిలిపి ఉంచిన బస్సులకు మంటలు అంటుకోవడంతో ఈ ప్రమాదం జరిగింది. వివరాల్లోకి వెళితే, ఆటోనగర్‌లోని ఓ మెకానిక్ షెడ్‌లో మరమ్మతుల కోసం ఒక బస్సును నిలిపారు. ఆ బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. చూస్తుండగానే పక్కన పార్క్ చేసి ఉన్న మిగతా ఆరు బస్సులకు కూడా మంటలు వేగంగా వ్యాపించాయి. పెద్ద ఎత్తున అగ్నికీలలు ఎగిసిపడటాన్ని గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు.సమాచారం అందుకున్న వెంటనే మూడు ఫైర్ ఇంజన్లు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం లేదా గాయాలు జరగకపోవడంతో అధికారులు, స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే, ఏడు బస్సులు పూర్తిగా దగ్ధమవడంతో భారీ ఆస్తి నష్టం వాటిల్లింది.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. అగ్నిప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగిందా లేక మరేదైనా కారణం ఉందా అనే కోణంలో విచారణ జరుపుతున్నారు.

# క్షిపణుల తయారీలో ప్రైవేట్ సంస్థలు

**న్యూఢిల్లీ, జూలై 12:** కేంద్రంలోని మోదీ సర్కార్ భారత రక్షణ ఉత్పత్తుల విధానంలో కీలక మార్పులు చేయబోతున్నది! క్షిపణుల తయారీ ప్రైవేట్ సంస్థలకు అప్పగించేందుకు కేంద్రం రంగం సిద్ధం చేసింది. డీఆర్‌డీవో అభివృద్ధి చేసిన 'అస్త్రా మార్క్-2' క్షిపణి తయారీ కోసం ప్రైవేట్ సంస్థల నుంచి బిడ్లను ఆహ్వానించే అవకాశముందని, దీనికి ఇండోనేషియా ఆసక్తి కనబర్చినట్టు జాతీయ మీడియాలో వార్తా కథనాలు వెలువడ్డాయి.ఐకామ్, అదానీ, భారత్ ఫోర్జ్, టాటా గ్రూప్, మహీంద్రా గ్రూప్ నుంచి బిడ్లు దాఖలయ్యే అవకాశముందని తెలిసింది. యుద్ధ విమానాలు, డ్రోన్లు, ఫిరంగి, నౌకాదళ ఫ్లాట్‌ఫామ్ వంటి రంగాల్లో భారత్ ఇప్పటికే ప్రైవేట్ భాగస్వామ్యాన్ని అనుమతించింది. క్షిపణుల రంగాన్ని కూడా ప్రైవేట్ కంపెనీలకు అప్పగించటం ద్వారా, అస్త్రా మార్క్-2 మొదటి ప్రైవేట్ తయారీ క్షిపణి అవుతుందని వార్తా కథనాలు వెలువడ్డాయి.

# కన్నీటి వీడ్కోలు

(మొదటి పేజీ తరువాయి)

ఆదేశాల మేరకు పూర్తి అధికారిక లాంఛనాలతో ఈ కార్యక్రమం నిర్వహించారు. జానకి కుమారుడు మురళీకృష్ణ ఈ ఏడాది జనవరిలోనే మరణించడంతో ఆమె మనవరాలు అప్సర దహన సంస్కార కార్యక్రమాలు నిర్వహించారు. కనియనహుండి గ్రామంలోని జానకి అభిమాని నవీన్‌కు చెందిన వ్యవసాయ క్షేత్రంలో ఈ అంత్యక్రియలు జరిగాయి.**భావోద్వేగానికి గురైన అభిమానులు** ఆదివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు మహారాజా కాలేజ్ మైదానంలో సినీ ప్రముఖులు, సంగీత దర్శకులు, కళాకారులు, వేలాది మంది అభిమానులు ఆమెకు కన్నీటి వీడ్కోలు పలుకుతూ నివాళులర్పించారు. అంతిమ సంస్కారాల కోసం ఆమె భౌతికకాయాన్ని హెచ్.డి. కోటె తాలూకాలోని కనియనహుండి తోటలోకి తరలించారు. అక్కడ కాసేపు అభిమానుల సందర్శనార్థం భౌతికకాయాన్ని ఉంచారు. మధ్యాహ్నం 3:05 గంటలకు అంతిమ యాత్ర ప్రారంభమైంది. ఆమె కుటుంబ సభ్యులు, పోలీసులు, అధికారులు వాహనాల్లో వెంట వెళ్లారు. తమ అభిమాన గాయనికి చివరిసారిగా అభిమానులు దారి పొడవునా నీరాజనం పట్టారు. పోలీసులు భారీగా భద్రతా ఏర్పాట్లు చేశారు.

# కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధణలో ప్రభుత్వం విఫలం: బిజెపి చీఫ్

(మొదటి పేజీ తరువాయి)

లేదని ఆయన మండిపడ్డారు. ఎన్‌డిఎస్‌ఏ నివేదికలను పట్టించుకోకుండా మూడు వర్కింగ్ సీజన్లను వృథా చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇప్పుడు కేంద్ర ప్రభుత్వంపై నెపం నెట్టి తన బాధ్యతల నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణ పనులు ఆలస్యం కావడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గోదావరి నుంచి 200 టిఎంసిల నీటిని వినియోగించుకునే అవకాశం కోల్పోయిందని ఆయన విమర్శించారు. ఎన్‌డిఎస్‌ఏ సమగ్ర పరిశీలన చేసి, సాంకేతికతను పరిశీలించి, పునరుద్ధరణకు తగు చర్యలు చేపట్టాల్సిందిగా చేసిన సూచనలను పెడచెవిన పెట్టారని ఆయన విమర్శించారు. ముందే పునరుద్ధరణ పనులు చేపట్టి ఉంటే ఉత్తర తెలంగాణలో సుమారు ఇరవై నుంచి ఇరవై ఐదు లక్షల ఎకరాలకు నీరు అందేదని, హైదరాబాద్‌కూ తాగు నీటి సమస్య ఉండేది కాదని ఆయన తెలిపారు.విజిలెన్స్ నివేదికను బహిర్గతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పినాకిని చంద్ర ఘోష్ కమిషన్ ముందు రాష్ట్ర ప్రభుత్వం తన వాదనను సక్రమంగా వినిపించడంలో విఫలమైందని ఆయన తూర్పారపట్టారు. పంప్ హౌస్‌లు, టన్నెల్లు, రిజర్వాయర్లతో సహా మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టుపై సిబిఐ విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. రూ. 1.30 లక్షల కోట్ల వ్యయంతో నిర్మించిన కాళేశ్వరంపై సమగ్ర విచారణ జరిపించేందుకు ఎందుకు వెనుకాడుతున్నారని రాంచందర్ రావు తన లేఖలో ప్రశ్నించారు.

# విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**జగిత్యాల, జూలై 12:**విద్యారంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రం సమీపంలోని చలగల్ వాలంతరీ వ్యవసాయ క్షేత్రంలో కేంద్రీయ విద్యాలయ భవన నిర్మాణానికి నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌తో కలిసి మంత్రి ఆదివారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో కేంద్రీయ విద్యాలయం కోసం వాలంతరీ వ్యవసాయ క్షేత్రంలోని ఐదు ఎకరాల విలువైన భూమిని కేటాయించినట్టు తెలిపారు. విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, జగిత్యాల అభివృద్ధికి అవసరమైన ప్రతి అంశంలో అండగా ఉంటామని అన్నారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ.. కేంద్రీయ విద్యాలయాలు నాణ్యమైన విద్యకు చిరునామాగా నిలుస్తున్నాయని చెప్పారు. జగిత్యాలకు కేంద్రీయ విద్యాలయం మంజూరు చేయడం జిల్లాకు గొప్ప అవకాశమని, త్వరలో తాత్కాలిక భవనంలో తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరో ఐదు ఎకరాల భూమిని కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ?ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. జిల్లాకు కేంద్రీయ విద్యాలయం రావడం గర్వకారణమని, విద్యాభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని అన్నారు.

## మాతమ్మ గుడి కుంభాభిషేకం వేడుకలు



**పెనుమూరు గంగాధర నెల్లూరు (ప్రజా వాణి ప్రతినిధి) జూలై 12** పెనుమూరు మండలం గంగు పల్లె పంచాయతీ పరిధిలో ఆది ఆంధ్ర వాద గ్రామాము లో వెలిచిన మాతమ్మా ఆలయ గుడి కుంభాబిషేకం వేడుకలు ఆదివారం గానంగా నిర్వహిం చరు ఆలయంలో ప్రత్యేక పూజలు కార్యక్రమాలు హోమాలు చెసారు ఈ కార్యకమనికి ముక్య అతిథి గా ఎ జూ మాజీ మంత్రి నారాయణ స్వామి విచేసి కుంభాబిషేకం కార్యక్రమమ్నికి విచేసి అమ్మ వారివి దర్సించు కున్నారు అనంతరం ఆ యానకు తీర్థ ప్రసాదాలులు అందజేసారు ఈకార్యకయములో చుట్టు పక్కల గ్రామస్థులు అలగే పెనుమూరు ె.జ్యూ. నాయకులు పాల్గొన్నలు

## ఎల్ బి నగర్ లో లగ్జరీ ప్రైవేట్ హోమ్ థియేటర్ ప్రారంభం

- ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా జులై 12 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఎల్.బి. నగర్‌లోని మధుర పద్మావతి హబ్, సాయి నగర్‌లో ఏర్పాటు చేసిన ది వెల్వెట్ రీల్ లగ్జరీ ప్రైవేట్ హోమ్ థియేటర్స్ ను నూతన షోరూమ్‌ను ఆదివారం నాడు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆధునిక సాంకేతికతతో కూడిన హోమ్ థియేటర్ వ్యవస్థలు వినియోగదారులకు అత్యుత్త మ సినీ అనుభూతిని అందిస్తాయని పేర్కొన్నారు. స్థానికంగా ఇలాంటి నాణ్యమైన వ్యాపార సంస్థలు ప్రారంభం కావడం ఉపాధి అవకాశాలతో పాటు వాణిజ్యాభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. సంస్థ యాజమాన్యానికి శు భాకాంక్షలు తెలియజేస్తూ, సంస్థ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం షోరూమ్‌లో ఏర్పాటు చేసిన అత్యాధునిక హోమ్ థియేటర్ సదుపాయాలను పరిశీలించిన ఎమ్మెల్యే, వాటి ప్రత్యేకతలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేత హరీష్, పార్టీ నాయకులు పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం పట్టివేత.. నలుగురిపై కేసులు



**ప్రజావాణి, జులై 12, సిర్పూర్ టి:** మండలంలోని టోంకిని రోడ్డుపై అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని అధికారులు పట్టుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఎన్ఫోర్స్‌మెంట్ డీటీ రాజ్‌కుమార్ తనిఖీలు నిర్వహించి, ఒక ఆటోతో పాటు మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. రేషన్ కార్డుదారుల నుంచి పీడీఎస్ బియ్యాన్ని సేకరించి అక్రమంగా తరలిస్తుండగా 15 బస్తాల్లో ఉన్న సుమారు 6.20 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా అక్రమ రవాణాకు ఉపయోగించిన ఒక ఆటో, మూడు ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. ఈ ఘటనలో చన్కపురే రమేష్, బోర్కుటే సుభాష్, ఎం.డి. ఇక్బాల్, కిర్మరే సుదర్శన్ లను సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని, ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఓటు హక్కు -ప్రజలందరి బాధ్యత

- SIR ఫారాల స్వీకరణ కార్యక్రమంలో సర్పంచ్ సామల్ల దేవరాజ్



**వీర్నపల్లి జూలై 12 ప్రజావాణి:** కంచర్ల గ్రామంలో ఆదివారం రోజు ఓటరు జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్ - 2026 కార్యక్రమంలో భాగంగా కంచర్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో SIR ఫారాల స్వీకరణ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ సామల్ల దేవరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజలకు ఓటు హక్కు యొక్క ప్రాముఖ్యత ను తెలియజేశారు. ఎన్నికల అధికారులు బూత్ లెవెల్ ఆఫీసర్లు పాల్గొని ప్రజల నుండి SIR ఫారాలను స్వీకరించారు. ఓటరు జాబితాలో పేరు నమోదు, తొలగింపు, సవరణలకు సంబంధించి ప్రజల సందేహాలను అధికారులు నివృత్తి చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సామల్ల దేవరాజ్ మాట్లాడుతూ, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని, ఎవరూ ఓటు హక్కు కోల్పోవద్దని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సభ్యులు, గ్రామ ప్రజలు,అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## వర్షాల కోసం కప్పతోలు ఆట



**రాయికల్, జూలై 12(ప్రజావాణి):** రాయికల్ పట్టణంలో శివాజీ రైతు గోనె రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మాస శివరాత్రి సందర్భంగా సకాలంలో వర్షాలు కురవాలని, మంచి పంటలు పండాలని, రైతులందరూ లాభపడాలని కోరుతూ ప్రాచీన సాంప్రదాయమైన కప్పతోలు ఆట నిర్వహించారు. ఈ సందర్భంగా కప్పను కట్టపై ఉంచి దానిపై నీరు పోస్తూ వర్షాలు పడాలని కోరుకున్నారు. కప్పలను వర్షానికి సంకేతంగా భావిస్తారు. కప్పల అరుపులు వినిపిస్తే వర్షాలు వస్తాయని ప్రజల్లో నమ్మకం ఉంది. అందుకే ఈ సంప్రదాయాన్ని కొనసాగించారు. తదనంతరం రాయికల్ లోని చెన్నకేశవనాథ ఆలయం, శివాలయం, గంగమ్మ గుడి, హనుమాన్ గుడి, భీమన్న గుడిలోని శివలింగాలకు జలాభిషేకం చేశారు. వర్షాలు పడాలని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కుంబాల శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి జిల్లాల పెద్ద మల్లారెడ్డి, కోశాధికారి కడపటి రాజేందర్ రెడ్డి, జిల్లాల రాజారెడ్డి, జిల్లాల గంగారెడ్డి, దమ్మ గంగారెడ్డి, సంఘ సభ్యులు మరియు మహిళలు పాల్గొన్నారు.

## ఓటు హక్కే మన గౌరవానికి ఆధారం

- ఒక్క ఓటు కూడా మిస్ కాకూడదు
- పుట్ట మధూకర్





**మంథని నియోజకవర్గ ప్రతినిధి, జూలై 12, ప్రజావాణి:** మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఓటు హక్కు వల్లే బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు సమాజంలో గౌరవం పొందుతున్నారని అన్నారు. ఆదివారం మంథని మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ నగర్‌లో నిర్వహించిన ఓటరు నమోదు (సర్) అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజలను చైతన్యపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటు హక్కు లేకపోతే ఇప్పటికీ అణగారిన వర్గాలను మనుషులుగా కూడా గుర్తించరని అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కృషి వల్లే దేశంలో ప్రతి పౌరుడికి ఓటు హక్కు లభించిందని పేర్కొన్నారు. ఓటు హక్కు ఉండటంతోనే ప్రజాప్రతినిధులు దళితవాడలకు వచ్చి సమస్యలు తెలుసుకుంటున్నారని చెప్పారు. ప్రస్తుతం ఓటరు నమోదు (సర్) ప్రక్రియ నియోజకవర్గంలో ఆశించిన స్థాయిలో సాగడం లేదని, కేవలం 25--30 శాతం వరకు మాత్రమే దరఖాస్తులు నమోదైనట్లు సమాచారం ఉందన్నారు. బలహీన వర్గాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటును తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. బీఎల్ఓలు, బీఎల్ఏలు సమన్వయంతో పనిచేయాలని, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ప్రతి అర్హుడి ఓటు నమోదు అయ్యేలా కృషి చేసి ఒక్క ఓటు కూడా మిస్ కాకుండా చూడాలని పుట్ట మధూకర్ కోరారు.

## 19 కోట్ల తో రామంతాపూర్ పెద్దచెరువు పునరుద్ధరణకు మహర్దశ

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి కృషి ఫలితం







**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా జులై 12 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ఆదివారం నాడు హబ్సిగూడ డివిజన్ రామంతాపూర్ ప్రజలకు ఎంతో కీలకమైన రామంతాపూర్ పెద్దచెరువు పునరుద్ధరణ పనులకు శ్రీకారం చుట్టిన సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. సుమారు రూ.19 కోట్ల వ్యయంతో చేపడుతున్న ఈ ప్రతిష్ఠాత్మక అభివృద్ధి కార్యక్రమం ద్వారా రామంతాపూర్ పెద్దచెరువుకు సరికొత్త రూపు రానుండటంతో పాటు, పరిసర ప్రాంతాల పర్యావరణ పరిరక్షణకు, భూగర్భ జలాల పెరుగుదలకు, ప్రజలకు మెరుగైన జీవన వాతావరణం కల్పించేందుకు ఎంతో దోహదపడనుంది ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా చెరువుల పరిరక్షణకు తాను ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ రామంతాపూర్ పెద్దచెరువు పునరుద్ధరణ పూర్తయితే వర్షపు నీటి నిల్వ సామర్థ్యం పెరగడంతో పాటు భూగర్భ జలమట్టాలు మెరుగుపడి, పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. చెరువు చుట్టూ అందమైన అభివృద్ధి పనులు, పచ్చదనం, ప్రజలు సేదతీరేందుకు అనువైన సౌకర్యాలు ఏర్పాటు చేయడం ద్వారా ఇది నగర ప్రజలకు ఒక ఆహ్లాదకరమైన విహార కేంద్రంగా మారుతుందని పేర్కొన్నారు. గతంలో నిర్లక్ష్యానికి గురైన చెరువులను సంరక్షించి భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్యే అన్నారు. నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధి, తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, విద్య, వైద్యం వంటి అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. రూ.19 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ ప్రతిష్ఠాత్మక పునరుద్ధరణ పనులు పూర్తయిన అనంతరం రామంతాపూర్ పెద్దచెరువు నగరంలోనే ఆదర్శవంతమైన చెరువుగా రూపుదిద్దుకుని, పర్యాటకులను ఆకర్షించే ప్రదేశంగా నిలవడంతో పాటు స్థానిక ప్రజలకు ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించనుందని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పార్టీ నాయకులు కార్యకర్తలు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

## జవహర్ నగర్ డంపింగ్ యార్డును శాశ్వతంగా తొలగించాలి

- 131వ జ్ఞానమాల సమర్పించిన కీసర మండల అంబేద్కర్ సంఘం





**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా జులై 12 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా జవహర్ నగర్ లోని డంపింగ్ యార్డు ఇక్కడి నుండి తరలించకుంటే ఉద్యమం ఉధృతం చేస్తామని కీసర మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కర్రె గణేష్ హెచ్చరించారు మేడ్చల్ నియోజకవర్గ ప్రజలకు జవహర్ నగర్ డంపింగ్ యార్డు గుదిబండగా తయారైందని కీసర మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కర్రె గణేష్ పేర్కొన్నారు. ఆదివారం నాడు ఉమ్మడి కీసర మండల పరిధిలో జాయింట్ యాక్షన్ కమిటీలో భాగంగా జరుగుతున్న ధర్నాలను, నిరసనలను నియంత్రించాలనే దురుద్దేశంతో రాష్ట్ర సర్కార్ నేతలను ముందస్తు అరెస్టులు చేయడం కీసర మండల అంబేద్కర్ సంఘం తీవ్రంగా ఖండించింది. ఆదివారం 131వ వారం జ్ఞానమాల కార్యక్రమం మండల అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహేబ్ అంబేద్కర్ కి జ్ఞానమాల సమర్పించారు. రాంకి సంస్థను ఎత్తివేయాలని డిమాండ్. జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఇక్కడ ఏర్పాటు చేసి రెండు దశాబ్దాల దాటినా, రాష్ట్ర సర్కార్లు మారిన రాంకి సంస్థను ఇక్కడినుండి తరలించలేక పోవడం పాలకుల చేతకానితనంకు నిదర్శనం. మా బ్రతుకులు ఛిద్రం అవుతున్నాయి, మా ఆరోగ్యాలు పాడవుతున్నాయి, మా వనరులు కుప్పములిపోతున్నాయి మాకు న్యాయం కావాలి ఇక్కడి నుండి రాంకి సంస్థను తరలించాలని పోరాటంకు స్థానికులుగా పోరాటం చేస్తుంటే పోలీసులు ముందస్తు అరెస్టులేంటని కీసర మండల అంబేద్కర్ సంఘం ప్రశ్నిస్తుంది. జవహర్ నగర్ డంపింగ్ చాలదనట్లు రాంపల్లిలో మరో డంపింగ్ ఏర్పాటు రాంకి సంస్థ చేస్తున్న ఉదార్కం జవహర్ నగర్ డంపింగ్ యార్డుకు చాలదనట్లు ఉమ్మడి కీసర మండలంలో ప్రశాంత వాతావరణంలో ఉన్న రాంపల్లి గ్రామంలో మరో డంపింగ్ యార్డు ఏర్పాటు రాష్ట్ర సర్కారు చేస్తున్నాం అంటుండటం సిగ్గుచేటు. ప్రజల నుండి వచ్చే పాలన వ్యతిరేక ఉద్యమంను ఆపడం ఎవరితరం కాదనే విషయం పాలకులు గమనించాలని జవహర్ నగర్ డంపింగ్ డంపింగ్ యార్డును, రాంకి సంస్థను మేడ్చల్ నియోజకవర్గము నుండి తరలించే వరకు ఈ ఉద్యమం ఆగదనే విషయం పాలకులు గమనించాలని కీసర మండల అంబేద్కర్ సంఘం హెచ్చరిస్తుంది. పాల్గొన్న బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు గుర్రం శ్రీధర్ రెడ్డి, బీఆర్ ఎస్ కీసర గ్రామశాఖ అధ్యక్షుడు చినింగని బాల్ రాజ్, కీసర మండల అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షుడు గోరంటి ప్రవీణ్, కోశాధికారి రొండ్ల మహేష్, సంయుక్త కార్యదర్శి మంచాల మహేష్, బిజెపి సీనియర్ నాయకులు మొరుగు మహేష్ పలువురు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల హామీలను తక్షణమే అమలు చేయాలి

- వికలాంగులకు ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్ కల్పించిన తర్వాతే గ్రేటర్ ఎన్నికలు నిర్వహించాలి
- భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ డిమాండ్
- హామీల సాధన కోసం జరిగే గాంధీభవన్ ముట్టడికి చిలుకూరు నుంచి భారీగా తరలిరావాలని పిలుపు





**చిలుకూరు జూలై 12(ప్రజావాణి):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల సమయంలో వికలాంగులకు ఇచ్చిన అన్ని హామీలను తక్షణమే అమలు చేసి, వికలాంగులకు ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్ కల్పించిన తర్వాతే గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలు నిర్వహించాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ డిమాండ్ చేశారు. ఆదివారం సూర్యాపేట జిల్లా చిలుకూరు మండల కేంద్రంలో నిర్వహించిన సంఘం చిలుకూరు గ్రామ ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో వికలాంగులకు ఇచ్చిన హామీలను ఆలస్యం చేయకుండా అమలు చేయాలని, ముఖ్యంగా ఎన్నికల సమయంలో చెప్పినట్లుగా వికలాంగుల సామాజిక భద్రతా పెన్షన్‌ను రూ.6,000లకు పెంచాలని,బస్సుల్లో వికలాంగులకు 100 శాతం రాయితీతో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాల భర్తీకి వెంటనే ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలని,మహిళా శిశు సంక్షేమ శాఖలో విలీనమై ఉన్న వికలాంగుల సంక్షేమ శాఖను వేరుచేసి ప్రత్యేక శాఖగా ఏర్పాటు చేయడంతో పాటు కేంద్ర ప్రభుత్వం 2016లో వికలాంగుల రక్షణకై తీసుకు వచ్చిన వికలాంగుల అట్రాసిటీ చట్టం--2016ను సమర్థవంతంగా అమలు చేసి, చట్టం నిబంధనల మేరకు అన్ని రంగాల్లో వికలాంగులకు జనాభా దామాషా ప్రకారం అవకాశాలు కల్పించడంతోపాటు రాష్ట్రంలో ఉన్న అన్ని గ్రామ పంచాయతీల్లో ఒక మహిళ వికలాంగురాలికి, ఒక పురుష వికలాంగుడికి గ్రామపంచాయతీ కోఆప్షన్ సభ్యులుగా అవకాశం కల్పించాలని, తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్‌లోను వికలాంగులకు అవకాశం కల్పించి వికలాంగుల సంక్షేమ శాఖకు వికలాంగునే మంత్రిగా నియమించాలని, రాష్ట్రంలో నూతన పింఛన్లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, త్వరలో లక్షలాదిమంది వికలాంగులతో చేపట్టే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం గాంధీ భవన్ ముట్టడికి చిలుకూరు గ్రామం నుంచి వికలాంగులు ఎక్కువ సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంఘం మండల విద్యార్థి భాగం నాయకులు యరగాని బజార్, సంఘం చిలుకూరు గ్రామ శాఖ నాయకులు కస్తూరి వీరబాబు, గజ్జి సైదులు, కిట్టమ్మ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆబాది జమ్మికుంట పరిధిలోని పలువురు మరణించడంతో కీడు సోకిందని ఊరంతా ఖాళీ

- గ్రామీణ ప్రాంతాల్లో నేటికీ మూఢ నమ్మకాలు కొనసా గుతున్నాయి
- ఉదయం 6 గంటలకు నుండి సాయంత్రం 6 గంటల వరకు ఊరి బయటే వంటలు గ్రామ పెద్దల తీర్మానం







**జమ్మికుంట జూలై 12 (ప్రజావాణి)** కరీంనగర్. జిల్లా జమ్మికుంటలోవిచిత్రంరోజు రోజుకూ టెక్నాలజీ పెరిగి పోతోంది. వైద్య రంగంలోనూ అనేక మార్పులు వచ్చాయి అయినా గ్రామీణ ప్రాంతాల్లో నేటికీ మూఢ నమ్మకాలు కొనసా గుతున్నాయి కీడు సోకిందని ఊరంతా ఖాళీ చేసిన ఘటన తెలంగాణ రాష్ట్రంలోని కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో గల 13 14వ వార్డు పరిధి అజాద్ జమ్మికుంట గ్రామంలో చోటు చేసుకుందికొంత కాలంగా గ్రామంలో పలువురు మరణించ దంతో ఊరికి కీడు సోకిందని గ్రామ పెద్దలు భావించారు. దీంతో పెద్ద మనుషులం దరూ సమావేశమై ఓ నిర్ణయం తీసుకున్నారుఆ నిర్ణయం ప్రకారంఇవాళ ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు గ్రామ ప్రజలందరూ ఊరు వదిలిపెట్టి గ్రామ శివారులోకి వెళ్లి వంటలు చేసుకోవాలని తీర్మానించారు మరో వైపు గ్రామీణ ప్రాంతాల్లో ఊరికి అపశకునం కీడు సోకిందని భావిం చినప్పుడు ఇలా ఊరి బయట వంటలు చేసుకుని ప్రత్యేక పూజలు చేయడం పారశాలపు ఆచా రమని గ్రామస్తులు చెబుతున్నారు ఊరు శుద్ధి కోసం ఇలా చేయడం వల్ల కీడు తొలగిపోతుందని గతంలోనూ ఇలానే చేశామని గ్రామస్తులు తెలిపారు

# ఎస్ఐఆర్ విజయవంతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

- బిజెపి నేత, తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ సంక్షేమ వేదిక రాష్ట్ర అధ్యక్షులు , బీసీ సాధికారత సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుస్సాపూర్



**ఆర్మూర్ టౌన్, జులై 12(మన సమగ్ర ప్రజావాణి):**ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి సామాజిక కార్యకర్త కృషి చేయాలని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నేత, తెలంగాణ వెనుకబడిన తరగతులు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, మైనార్టీల సంక్షేమ వేదిక రాష్ట్ర అధ్యక్షులు, వెనుకబడిన తరగతుల సాధికారత సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుస్సాపూర్ శంకర్ పిలుపునిచ్చారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గంలోని పెర్కిట్ గ్రామంలో ఆదివారం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఓటరు తమ వివరాలను పరిశీలించుకుని అవసరమైన పత్రాలు సమర్పించి ఓటరు జాబితాలో నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు.ఎస్ఐఆర్ కార్యక్రమంపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగిస్తూ సామాజిక కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించాలని కోరారు. ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల సాధికారత సంఘం జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు చంద్రకాంత్ గౌడ్, తెలంగాణ వెనుకబడిన తరగతులు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, మైనార్టీల సంక్షేమ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు నవీన్, రామకృష్ణ, కిషోర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# నవనాథపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సుంకరి గంగామోహన్‌ను ఘనంగా సన్మానించిన

- బీజేపీ నేత, తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ వేదిక రాష్ట్ర అధ్యక్షులు, బీసీ సాధికారత సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుస్సాపూర్ శంకర్



**ఆర్మూర్ టౌన్, జులై 12(మన సమగ్ర ప్రజావాణి):**ఆర్మూర్ నవనాథపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నికైన సీనియర్ జర్నలిస్ట్ సుంకరి గంగామోహన్, కోశాధికారి తొగర్ల రాజేందర్‌లను బీజేపీ నేత, తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ వేదిక రాష్ట్ర అధ్యక్షులు, బీసీ సాధికారత సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుస్సాపూర్ శంకర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బుస్సాపూర్ శంకర్ మాట్లాడుతూ జర్నలిజం రంగంలో సుంకరి గంగామోహన్, రాజేందర్‌లు ఎన్నో సంవత్సరాలుగా ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ విశేష సేవలు అందిస్తున్నారని కొనియాడారు. నూతన బాధ్యతల్లో వారు విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.మీడియా ప్రజలకు, సమాజానికి వారధిగా నిలిచి ప్రజాస్వామ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సాధికారత సంఘం జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు చంద్రకాంత్ గౌడ్, తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు నవీన్, రామకృష్ణ, వినోద్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండియాన్ తైక్వాండో ఓపెన్ లో గిరిజన బిడ్డ భూక్య సక్కుబాయి..!

- పుణే, మహారాష్ట్రలో జరిగిన 5వ ఇండియా
- తైక్వాండో ఓపెన్ పారా జాతీయ ఛాంపియన్‌షిప్
- పారా పూంసే (P72 స్పోర్ట్స్ క్లాస్) విభాగంలో
- కాంస్య పతకం సాధించిన భూక్య సక్కుబాయి...!







**వీర్నపల్లి జూలై 12 ప్రజావాణి:**రాజన్న సిరిసిల్ల జిల్లా, వీర్నపల్లి మండలం జవహర్ లాల్ నాయక్ తండా గ్రామంలోని బంగిరెడ్డి తండాకు చెందిన భూక్య సక్కుబాయి తండ్రి దవుడా మహారాష్ట్ర రాష్ట్రంలోని పుణే నగరంలోని శ్రీ శివ ఛత్రపతి స్పోర్ట్స్ కాంప్లెక్స్, మహాలుంగే లో 2026 జూలై 10, 11 తేదీలలో నిర్వహించిన 5వ ఇండియా తైక్వాండో ఓపెన్ పారా జాతీయ ఛాంపియన్‌షిప్ 2026--27 లో తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించి పారా పూంసే P72 స్పోర్ట్స్ క్లాస్ విభాగంలో కాంస్య పతకం సాధించి రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు.తెలంగాణ పారా తైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ గణేష్ యాదవ్ నాయకత్వంలో ఎస్ ఏ ఎం తైక్వాండో అకాడమీ ప్రధాన కోచ్ గౌతమ్ యాదవ్ శిక్షణలో పోటీల్లో పాల్గొన్న సక్కుబాయి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో మూడవ స్థానాన్ని కైవసం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్ ఎం ఏ తైక్వాండో అకాడమి ప్రధాన కోచ్ గౌతమ్ యాదవ్ సక్కుబాయి విజయాన్ని అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో రాణించి తెలంగాణతో పాటు భారతదేశానికి మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.

# సింగరేణికి భరోసా కార్మికులకు భవిష్యత్‌కు భద్రత :

- బిజెపి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్



**నేలకొండపల్లి ప్రతినిధి మన ప్రజావాణి జూలై 12: ఆదివారం** కిషన్ రెడ్డి పర్యటన విజయవంతం చెయ్యాలని బీజేపీ నేలకొండపల్లి మండల పార్టీ శ్రేణులకు బీజేపీ నేలకొండపల్లి మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ పిలుపునిచ్చారు. ఈ సందర్బంగా మండల కమిటీ సమావేశం లో పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ కేంద్ర బొగ్గు ఢ గనుల శాఖ గౌరవ కేంద మంత్రి జి. కిషన్ రెడ్డి నాయకత్వంలో, తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు సమక్షంలో నిర్వహిస్తున్న "సింగరేణి భరోసా యాత్ర" విజయవంతం కావాలని సింగరేణి కార్మికుల సంక్షేమం, ఉద్యోగ భద్రత, పారదర్శక పరిపాలన, బొగ్గు పరిశ్రమ అభివృద్ధి, తెలంగాణ ప్రజల ఆకాంక్షల సాధనే ఈ యాత్ర లక్ష్యం అని ప్రతి సింగరేణి కార్మికుడికి అండగా నిలుస్తూ, వారి సమస్యల పరిష్కారానికి బీజేపీ కట్టుబడి ఉందనే సందేశాన్ని ఈ భరోసా యాత్ర ప్రజల్లోకి తీసుకెళ్తుందని సింగరేణి బలోపేతమే తెలంగాణ అభివృద్ధికి పునాది,సింగరేణి కార్మికుడే దేశ ప్రగతికి వెన్నెముకని అన్నారు.

# ధర్మారంలో అక్రమ మట్టి తవ్వకాలు జోరు

- నిబంధనలకు విరుద్ధంగా ధర్మారం గ్రామంలో అక్రమ మట్టి తవ్వకాలు
- అగ్రికల్చర్ పర్మిషన్‌తో ప్లాట్లకు మట్టి అమ్మకాలు
- రాత్రిపూట రవాణా స్థానిక నాయకుల అండతో మట్టి మాఫియా
- అధికారుల కళ్లు కప్పేందుకు రాత్రి వేళల్లో ట్రాక్టర్లు లారీల తో రవాణా.



**జమ్మికుంట జులై 12 ( ప్రజావాణి)**జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ధర్మారం గ్రామంలో అక్రమ మట్టి తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. నిబంధనలను పక్కన పెట్టి మట్టి మాఫియా యథేచ్ఛగా దోపిడీకి పాల్పడుతోందనే ఆరోపణలు వస్తున్నాయి. అగ్రికల్చర్ పేరుతో మోసం వ్యవసాయం కోసం అంటూ రెవెన్యూ అధికారుల నుంచి పర్మిషన్ తీసుకుని ఆ మట్టిని వ్యవసాయానికి ఉపయోగించకుండా ప్లాట్లకు రవాణా చేస్తూ అధిక ధరలకు అమ్ముతున్నారని స్థానికులు ఆరోపణలు చేస్తున్నారు..రాత్రిపూట అక్రమ రవాణా అధికారుల కళ్లు కప్పేందుకు రాత్రి వేళల్లో ట్రాక్టర్లు లారీల ద్వారా మట్టిని తరలిస్తున్నారు. శబ్దం దుమ్ముతో గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారుఈ మొత్తం దందా స్థానిక నాయకుల అండదండలతో జరుగుతోందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు ఎవరూ ప్రశ్నించే ధైర్యం చేయడం లేదని వాపోతున్నారు.ఈ అక్రమ తవ్వకాలపై రెవెన్యూ, పోలీస్,మైనింగ్ శాఖ అధికారులు సంయుక్తంగా దాడులు చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అక్రమంగా తరలిస్తున్న వాహనాలను సీజ్ చేయాలని ధర్మారం గ్రామస్తులు కోరుతున్నారు.

# రామచంద్రపురంలో హీరోయిన్ రాశిఖన్నా చేతుల మీదుగా మాంగల్య షాపింగ్ మాల్ ప్రారంభం

- గోదావరి అంజిరెడ్డి, పుష్ప నగేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు
- సరసమైన ధరల్లో నాణ్యమైన వస్త్రాలే మా లక్ష్యం: యాజమాన్యం








**రామచంద్రపురం,జూలై 12 (ప్రజావాణి):** రామచంద్రపురం లో మాంగల్య షాపింగ్ మాల్ నూతన షోరూమ్‌ను ప్రముఖ సినీ నటి రాశిఖన్నా ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి గోదావరి అంజిరెడ్డి, పుష్ప నగేష్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభోత్సవాన్ని నిర్వహించారు.రాశిఖన్నా రాకతో షోరూమ్ ప్రాంగణం అభిమానులతో కిక్కిరిసిపోయింది. ఆమెను చూసేందుకు పెద్ద సంఖ్యలో అభిమానులు, స్థానిక ప్రజలు తరలివచ్చి సందడి చేశారు.ఈ సందర్భంగా మాంగల్య షాపింగ్ మాల్ యాజమాన్యం మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా తమ సంస్థకు ఇది 30వ బ్రాంచ్ అని తెలిపారు. వినియోగదారులకు అత్యుత్తమ నాణ్యత కలిగిన వస్త్రాలను సరసమైన ధరల్లో అందించడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. మహిళలు, పురుషులు, పిల్లలకు సంబంధించిన విభిన్న రకాల వస్త్రాలు, ఫ్యాషన్ ఉత్పత్తులను ఒకేచోట అందుబాటులో ఉంచినట్లు వివరించారు.కార్యక్రమంలో అతిథులను యాజమాన్యం శాలువాలతో ఘనంగా సత్కరించింది. ప్రారంభోత్సవానికి హాజరైన ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, ప్రముఖులు, అభిమానులు, స్థానికులకు కృతజ్ఞతలు తెలిపింది. రామచంద్రపురం పరిసర ప్రాంత ప్రజలకు మరింత మెరుగైన షాపింగ్ సౌకర్యాలు అందించేందుకు ఈ నూతన షోరూమ్ ఉపయోగపడుతుందని యాజమాన్యం ఆశాభావం వ్యక్తం చేసింది.

# రామంతాపూర్ భగాయత్ అభివృద్ధి కి 14 కోట్ల నిధుల వరద

- ఉప్పల్ ఇంచార్జీ మందుముల పరమేశ్వర్ రెడ్డి
- ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జులై 12 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ కు నిధుల వరద రామంతాపూర్ భగాయత్ అభివృద్ధి పనులకు రూ.14 కోట్ల నిధులు మంజూరు కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులకు నిధుల మంజూరు పత్రాలను అందచేసిన పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ సర్కిల్ పరిధిలోని వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ కు ఏకకాలంలో రూ.14 కోట్ల నిధులను ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి మంజూరు చేయించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి కృషి ఫలితంగా ఈ నిధులు మంజూరు అయ్యాయి. ఆదివారం నిధుల మంజూరు పత్రాలను ఆయా కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులకు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి అందచేశారు.రామంతాపూర్ భగాయత్ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం భారీగా నిధులను మంజూరు చేయిస్తూ పనులను చేపడుతున్నట్టుగా తెలిపారు త్వరలోనే మిగతా అన్ని రకాల సమస్యలను పరిష్కరించనున్నట్టుగా తెలిపారు. ఇంటి నెంబర్లను కూడా కేటాయించేలా కృషి చేస్తున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ అధ్యక్షుడు నామ్ రాజ్ రెడ్డి మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జలీల్ పాషా శ్రీనివాస్ చారి ,జిల్లు (బురన్)బాలకృష్ణ నగర్ ఫేస్ 1 బాలకృష్ణ నగర్ ఫేస్ 2 బాలకృష్ణ నగర్ ఫేస్ 3 సాబేర కాలనీ సత్య నగర్ రవీందర్ రెడ్డి కాలనీ లక్ష్మీ శ్రీకాంత్ నగర్ అధ్యక్షులు మరియు కాలనీవాసులు పాల్గొన్నారు

## వజ్రేష్ యాదవ్, పరమేశ్వర్ రెడ్డిలను కలిసిన జిల్లా వైద్యాధికారి డా.ఆనంద్



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జులై 12 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఆనంద్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ ని,ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. డాక్టర్ ఆనంద్ ఇటీవలనే జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఆనంద్ బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో డాక్టర్ ఆనంద్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ ని , ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డిలను మర్యాద పూర్వకంగా కలిశారు.

## అవినీతి అంటే కాంగ్రెస్ .. కాంగ్రెస్ అంటే అవినీతి అని తీవ్రంగా ఖండించిన...బిజెపి రాష్ట్ర నాయకులు బొలిశెట్టి కృష్ణయ్య



**చిలుకూరు జూలై 12(ప్రజావాణి):**ప్రజా సమస్యలు - బిజెపి పరిష్కారాలు కార్యక్రమంలో భాగంగా చిలుకూరు మండలం జానకినగర్ గ్రామంలో ప్రజా సమస్యల పరిష్కరించే దిశగా బిజెపి చిలుకూరు మండల పార్టీ పర్యటనలో భాగంగా మండల పార్టీ అధ్యక్షులు పారెల్లి మహేష్ సభా అధ్యక్షత వహించగా కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా విచ్చేసిన బొలిశెట్టి కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు రాష్ట్రంలో దరఖాస్తుల పాలన నడుస్తుందని ఏ ప్రభుత్వ పథకాలు ప్రజల వద్దకు వెళ్లట్లేదని ఏ చిన్న పనికైనా పైరవీలపై ప్రజలు ఆధారపడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే అవినీతి అని అవినీతికి మారుపేరు కాంగ్రెస్ అని అన్నారు.ఈ సమావేశంలో జానకి నగర్ గ్రామంలో ఉన్న ప్రధానమైన డొంకదారి సమస్య కూడా తమ దృష్టికి వచ్చిందని త్వరలోనే ఆ ప్రజా సమస్యపై ఉద్యమిస్తామని హెచ్చరించారు ఈ సమస్యను బట్టు చంద్రకళా ఠాకూర్ కృష్ణయ్య కి వివరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నూనె సులోచన, ఓరుగంటి కిట్టు,జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు భూక్య సీత, మండల ఉపాధ్యక్షులు తిప్పిరిశెట్టి బసవయ్య, ప్రధాన కార్యదర్శి కొండా శీను, దళిత మోర్చా నాయకులు మీసాల మట్టయ్య, జానకి నగర్ గ్రామ నాయకులు మోతిలాల్, వంశి, శ్రీకాంత్, తులసి, గణేష్, కోటేష్, కార్తీక్, రమేష్, ఉమేష్, సుబ్బు, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి గుడి నూతన కమిటీ ఎన్నిక

- గుడి చైర్మన్ కంబాల శ్రీనివాస్.
- వైస్ చైర్మన్ బొజ్జ శ్రీధర్.



**ఎల్కతుర్తి, ప్రజావాణి న్యూస్:-** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని పెద్దమ్మ తల్లి గుడి నూతన కమిటీ ని ముదిరాజ్ సంఘం కుల పెద్దమనుషుల సమక్షంలో కంబాల రమేష్, కాటంరాజు రవీందర్, కంబాల శ్రీనివాస్ గుడి చైర్మన్,వైస్ చైర్మన్,బొజ్జ శ్రీధర్,క్యాషియర్,బొజ్జ నవీన్,డైరెక్టర్,పోలు కిరణ్,బొజ్జ తిరుపతి,బొజ్జ స్వామి, బొజ్జ సతీష్ (మేస్త్రి),పోలు పవన్ కుమార్,బొజ్జ ఓం తేజ,బొజ్జ చందు లను గౌరవ అధ్యక్షులు బొజ్జ గోపాల్ సమీక్షంలో ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా గుడి చైర్మన్ కంబాల శ్రీనివాస్ మాట్లాడుతూ.నన్ను గుడి చైర్మన్ గా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ,వ్యక్తిగతంగా పగలు ప్రతికారాలు అన్ని ప్రక్కన పెట్టి పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణంలో అందరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం పెద్ద మనుషులు,సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు భవిష్యత్తు నిర్మాణం లో ఉపాధ్యాయుల పాత్ర అమూల్యమైనది

- ఎమ్ ఎల్ ఏ బండారి లక్ష్మా రెడ్డి





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జులై 12 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** కేంద్ర విద్యాలయ నెం.1 ఉప్పల్‌లో ఆర్థిక శాస్త్రం పీజీటీగా 31 ఏళ్లపాటు విశిష్ట సేవలందించి పదవీ విరమణ పొందిన సల్గుటి చంద్రశేఖర్ రెడ్డి ఆత్మీయ సమ్మేళనం మరియు పదవీ విరమణ సన్మాన సభలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అమూల్యమైందని, మూడు దశాబ్దాలకు పైగా విద్యారంగానికి విశిష్ట సేవలు అందించిన సల్గుటి చంద్రశేఖర్ రెడ్డి సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. పదవీ విరమణ అనంతరం కూడా సమాజానికి, విద్యారంగానికి తన అనుభవాన్ని అందిస్తూ మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు.అనంతరం సల్గుటి చంద్రశేఖర్ రెడ్డి ని ఘనంగా సన్మానించి, శాలువాతో సత్కరించి, వారి ఆరోగ్యం, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేకల మేఘమాల విద్యావేత్తలు, ఉపాధ్యాయులు, అభిమానులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## చిలుకూరులో పూర్వ విద్యార్థుల సమ్మేళనం




**చిలుకూరు జూలై 12 (ప్రజావాణి):**సూర్యాపేట జిల్లా చిలుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998-2001 బ్యాచ్ కు చెందిన పదో తరగతి విద్యార్థులు 25 ఏళ్ల తర్వాత ఆదివారం ఒకేచోట చేరారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని యోగక్షేమాలు తెలుసుకున్నారు. అనంతరం తాము చదువుకున్న నాటి గురువులను ఘనంగా సన్మానించి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ వేడుకలో లక్ష్మీనారాయణ, నరేష్, నవీన్, ఉమా, ఎల్లయ్య, హమీద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్, బీఆర్ఎస్ డిజిటల్ సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలి: మాజీ మంత్రి టి. హరీశ్ రావు

**పటాన్‌చెరు, జూలై 12 (ప్రజావాణి):** పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో ఆదివారం నిర్వహించిన ఎస్ఐఆర్ అవగాహన సమావేశం, బీఆర్ఎస్ డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మాజీ మంత్రి టి. హరీశ్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అధ్యక్షత వహించగా, నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియను ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త, ఓటరు బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. జూలై 24లోపు ప్రతి అర్హత కలిగిన ఓటరు ఎన్యుమరేషన్ ఫారాన్ని పూర్తి వివరాలతో నింపి సంబంధిత బీఎల్‌వోకు అందజేసి రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. 18 సంవత్సరాలు పూర్తైన కొత్త ఓటర్ల నమోదు, ఇతర ప్రాంతాల నుంచి వచ్చి నివసిస్తున్న అర్హులైన వారి ఓటరు నమోదుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. బూత్ లెవల్ ఏజెంట్లు ప్రతి ఇంటిని సందర్శించి ఓటరు నమోదు ప్రక్రియను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా బీఆర్ఎస్ డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గ్రామం, డివిజన్, బూత్ స్థాయిలో విస్తృతంగా నిర్వహించి పార్టీని మరింత బలోపేతం చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు.బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ ఎస్ఐఆర్‌పై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించి, ఫారాల నింపడంలో సహకరించాలని, కొత్త ఓటర్ల నమోదును ప్రోత్సహించాలని అన్నారు. డిజిటల్ సభ్యత్వ నమోదును విస్తృతంగా చేపట్టి పార్టీ సంస్థాగత బలోపేతానికి కృషి చేయాలని కోరారు.అనంతరం మాజీ మంత్రి హరీశ్ రావు రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేశారు.







ఎన్నికల హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. సిగాచి పరిశ్రమ ప్రమాద బాధితులకు ప్రకటించిన ఎక్స్‌గ్రేషియా పూర్తిస్థాయిలో అందలేదని పేర్కొంటూ, ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో ఏర్పాటు చేసిన సుల్తాన్‌పూర్ మెడికల్ డివైస్ పార్క్ కాలుష్యరహిత పారిశ్రామిక అభివృద్ధికి నిదర్శనమని అన్నారు. రియల్ ఎస్టేట్ రంగం సంక్షోభంపై కూడా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, బూత్ స్థాయి ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం మహోత్సవం

- పాల్గొన్నమున్సిపల్ చైర్మన్ ములుగు దిలీప్
- ఆర్యవైశ్యుల అభివృద్ధికి సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తాం
- పట్టణ అధ్యక్షుడు లెంకలపల్లి శరత్ కుమార్

**జమ్మికుంట జూలై 12 (ప్రజావాణి)**జమ్మికుంట పట్టణ ఆర్యవైశ్య మహాసభమహిళా యువజన సంఘాల నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం స్థానిక సువర్ణ ఫంక్షన్ హాల్ నందు అంగరంగ వైభవంగా జరిగింది జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు కన్నా కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలో నూతన బాధ్యులు ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు.జమ్మికుంట పట్టణ ఆర్యవైశ్య మహాసభ నూతన అధ్యక్షులుగా లెంకలపల్లి శరత్ కుమార్ చేత జిల్లా అధ్యక్షులు కన్నా కృష్ణ ప్రమాణ స్వీకారం చేయించారుఅదేవిధంగా పట్టణ ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలుగా దొడ్డ సునీత పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులుగా గౌరిశెట్టి వైష్ణవ్ లతో పాటు ఆయా విభాగాల నూతన కార్యవర్గ సభ్యులు కూడా ఈ సందర్భంగా ప్రమాణ స్వీకారం చేశారుఈ కార్యక్రమానికి జమ్మికుంట పురపాలక సంఘం చైర్మన్ ములుగు దిలీప్ ప్రశాంత్ కుమార్ హాజరై నూతన కమిటీలకు అభినందనలు తెలిపారుఆర్యవైశ్యుల సంక్షేమమే ధ్యేయం లెంకలపల్లి శరత్.కుమార్.ప్రమాణ స్వీకారం అనంతరం పట్టణ ఆర్యవైశ్య మహాసభ నూతన అధ్యక్షుడు లెంకలపల్లి శరత్ కుమార్ మాట్లాడుతూ ఆర్యవైశ్య కుటుంబాలకు ఏ ఆపద వచ్చినా తాము



ముందుండి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. నిరుపేద ఆర్యవైశ్యులకు ప్రభుత్వ పథకాలు అందేలా ప్రత్యేక కృషి చేస్తామని నిరుపేద యువతకు ఉపాధి కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు అలాగే సమాజంలోని నిరుపేద ఆర్యవైశ్యులు ఎవరైనా మరణిస్తే వారి దహన సంస్కారాల ఖర్చులను ఆర్యవైశ్య సంఘమే భరిస్తుందని ఈ సందర్భంగా ఆయన కీలక ప్రకటన చేశారుఈ మహోత్సవంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి తొడుపునూరి వెంకటేశం కోశాధికారి పడకంటి శ్రీనివాస్ జిల్లా బాధ్యులు అయితా సుధాకర్ ఆకినపల్లి శ్రీనివాస్ ఉమ్మడి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు బచ్చు భాస్కర్ ప్రముఖ పారిశ్రామికవేత్త బచ్చు వీర్లింగం ప్రముఖ వైద్యులు డాక్టర్ ముక్క రాజేశ్వరయ్య, ప్రముఖ వ్యాపారి ముక్క శివకుమార్ పాల్గొన్నారు.అలాగే ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శి చందా రాజుఆవోప జమ్మికుంట అధ్యక్షులు ఆకినపల్లి శ్రీనివాస్ వాసవి క్లబ్ జమ్మికుంట అధ్యక్షులు జి.వి. సతీష్ మండల ఆర్యవైశ్య





మహాసభ మాజీ అధ్యక్షులు కొండ్లె పాపయ్య ఐతా విజయకుమార్ ఎన్నికల కన్వీనర్ బాదం రమేష్ బాబు కో-కన్వీనర్ రాఘవేందర్ ప్రముఖ వ్యాపారులు అయిత యుగంధర్ జడల శ్రీనివాస్ చాంబర్ ఆఫ్ కామర్స్ పూర్వ అధ్యక్షులు లెంకలపల్లి శంకరయ్యలతో పాటు పెద్ద సంఖ్యలో ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు శ్రేయోభిలాషులు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ గ్రామశాఖ నూతన అధ్యక్షుల నియామకం

- కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని లింగాల శ్రీనివాస్ సూచన


**బెజ్జంకి,జూలై 12(ప్రజావాణి )**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ స్థాయి నూతన కమిటీల ఏర్పాటు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చీలాపూర్ గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడిగా అమరాజు నవీన్, చీలాపూర్ పల్లె గ్రామశాఖ అధ్యక్షుడిగా గంగాధర మల్లేశంను ఏకగ్రీవంగా నియమించినట్లు బెజ్జంకి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్ ప్రకటించారు.ఈ సందర్భంగా లింగాల శ్రీనివాస్ మాట్లాడుతూ, నూతనంగా బాధ్యతలు చేపట్టిన గ్రామశాఖ అధ్యక్షులు పార్టీ సిద్ధాంతాలను గ్రామస్థాయిలో బలోపేతం చేస్తూ,




ప్రజలకు చేరువై కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

అనంతరం నూతన గ్రామశాఖ అధ్యక్షులను శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గూడెల్లి శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ మానకొండూర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి శనగొండ శరత్, లక్ష్మీనరసింహస్వామి ఆలయ మాజీ చైర్మన్ జెల్ల ప్రభాకర్, మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య, ఒంటెల సంపత్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొంకటి రాములు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కర్రావుల సందీప్, పాపయ్య, శ్రీహరి, కోటి, గంగాధర రామచంద్రం, మహేందర్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిజీగిర్ షరీఫ్ దర్గా కమిటీ నూతన అధ్యక్షుడిగా మహమ్మద్ తౌఫీక్ హుస్సేన్ ఏకగ్రీవంగా ఎన్నిక





**జమ్మికుంట జూలై 12 (ప్రజావాణి)**కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోనిబిజీగిర్ షరీఫ్ గ్రామంలోని హజ్రత్ సయ్యద్ ఇంకేషాప్ అలీ రహమతుల్లాహ్ అల్లై దర్గా నూతన కమిటీ ఎన్నిక ఆదివారం రోజున స్థానిక గెస్ట్ హౌస్ లో దర్గా ముతవల్లి మహమ్మద్ అక్బర్ అలీ సమక్షంలో జరిగినది.ఈ ఎన్నికలలో మొహమ్మద్ అఫ్జలుద్దీన్,మొహమ్మద్ తౌఫిక్ హుస్సేన్ పాల్గొన్నారు. మొత్తం 48 కుటుంబాలకు చెందిన దర్గా ముజావర్ల 48ఓట్లను బ్యాలెట్ ద్వారా వేయగా ఇందులో 27 ఓట్లు మొహమ్మద్ తౌపిక్ హుస్సేన్ కు 21 ఓట్లు మొహమ్మద్ అఫ్జలోద్దీన్ కు పోలైనవి.6 ఓట్లతో మొహమ్మద్ తౌఫీక్ హుసేన్ గెలుపొందినారని ఎన్నికలు నిర్వహించిన మహమ్మద్ ఇక్బాల్ తెలిపారు.ఈ కమిటీ మూడు సంవత్సరాల పాటు ఉంటుందని దర్గాకు వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించాలని,దర్గాను అభివృద్ధి చేయాలని,దర్గాలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించాలని దర్గా ముత్తవల్లి మహమ్మద్ అక్బర్ అలీ కోరినారు.ఈ కార్యక్రమంలో దర్గా ముజావర్లు మొహమ్మద్ అబ్దుల్ కరీంషా హుసేన్ఇమ్రాన్ హుస్సేన్.నయీముద్దీన్ సర్వర్.గౌస్ తదితరులు పాల్గొన్నారు

## సర్ ప్రక్రియను సజావుగా కొనసాగించాలి

- ఆర్డిఓ ఏ.రవీంధర్ రెడ్డి.
- కోటగిరి,పోతంగల్ మండల కేంద్రాలలో సర్ ప్రక్రియ సమీక్షా.



**కోటగిరి/ప్రజావాణి:-**స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ ప్రక్రియను సజావుగా కొనసాగించాలని బాన్సువాడ ఆర్డిఓ ఏ.రవీంధర్ రెడ్డి అన్నారు.ఆదివారం కోటగిరి,పోతంగల్ మండల కేంద్రాలలో కొనసాగుతున్న సర్ ప్రక్రియను ఆయన సమీక్షించారు.ఈ సందర్భంగా బిఎల్వోలు తప్పనిసరిగా పాటించాల్సిన నిబంధనలను సూచించారు. అదేవిధంగా సర్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఆయన వెంట కోటగిరి,పోతంగల్ ఎమ్మార్వోలు గంగాధర్,సందీప్,కోటగిరి,పోతంగ ల్ ఎంపీడీవోలు విష్ణు,చందర్ నాయక్, కోటగిరి,పోతంగల్ గ్రామ సర్పంచులు బర్ల మధుకర్,కల్లూరి సంధ్య హన్మండ్లు, కోటగిరి,పోతంగల్ గ్రామపంచాయతీ కార్యదర్శులు సందీప్,ప్రతాప్, బీఎల్వోలు,ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు,తదితరులు ఉన్నారు.

# మల్కాపూర్ చెరువులో విషాదం.. సెల్ఫీలు సరదా ఇద్దరు విద్యార్థుల ప్రాణాలు తీసింది

**కొండాపూర్, జూలై 12(ప్రజావాణి):**సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం మల్కాపూర్ చెరువులో ఆదివారం సాయంత్రం విషాద ఘటన చోటుచేసుకుంది. తారా డిగ్రీ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు చెరువులో మునిగి మృతి చెందారు.పోలీసుల వివరాల ప్రకారం, జూలై 12 సాయంత్రం 4:45 గంటల సమయంలో డయల్-112కు మల్కాపూర్ చెరువులో ఇద్దరు యువకులు మునిగిపోయినట్లు సమాచారం అందింది. వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.తారా డిగ్రీ కళాశాలకు చెందిన ఐదుగురు స్నేహితులు ఆటోలో మల్కాపూర్ చెరువు వద్దకు విహారయాత్రకు వచ్చారు. వారిలో ఒకరు చెరువు బయట నిలబడి ఫోటోలు తీస్తుండగా, మిగిలిన నలుగురు చెరువులోకి వెళ్లి ఫోటోలు దిగుతున్నారు. ఈ క్రమంలో ఈత రాని సతీష్ (17), జోగిపేట మరియు ప్రశాంత్ (19), ఝరాసంగం చెరువులోని లోతైన ప్రాంతంలోకి వెళ్లడంతో నీటి ప్రవాహానికి కొట్టుకుపోయి మునిగిపోయారు.సమాచారం అందుకున్న వెంటనే గజ ఈతగాళ్లు సహాయక చర్యలు చేపట్టి ఇద్దరినీ చెరువు నుంచి బయటకు తీశారు. అనంతరం వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే వైద్యులు పరీక్షించి వారు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించినట్లు సమాచారం.

ఈ ఘటనతో రెండు కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొనగా,






మృతుల స్నేహితులు కన్నీరుమున్నీరయ్యారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ప్రజలకు సూచన: వర్షాకాలంలో చెరువులు, కుంటలు, జలాశయాల వద్ద సెల్ఫీలు, ఫోటోలు దిగేందుకు లేదా ఈత రాకపోయినా నీటిలోకి వెళ్లేందుకు ప్రయత్నించవద్దని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# శాయంపేట పరిధిలోనినూతన భారత్ పెట్రోల్ పంప్ ప్రారంభోత్సవం

- పాల్గొన్నప్రొఫెసర్ ఖాసీం ఆర్టీఐ కమిషనర్ భూపాల్
- మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్
- హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని మనోజ్ రావు
- శాయంపేట గ్రామ సర్పంచ్
- పెట్రోల్ పంపు ప్రొప్రేటర్. బోయిని సమ్మయ్య ఆధ్వర్యంలో

**జమ్మికుంట జులై 12 (ప్రజావాణి)**

జమ్మికుంట మండలం శాయంపేట గ్రామంలో బోయిని సమ్మయ్య ఆధ్వర్యంలో నూతన భారత్ పెట్రోల్ పంపు ఆదివారం ఘనంగా ప్రారంభించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రొఫెసర్ ఖాసీం ఆర్టీఐ కమిషనర్ భూపాల్ మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని మనోజ్ రావు హాజరై పెట్రోల్ పంప్‌ను ప్రారంభించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి సేవా కేంద్రాలు ఏర్పాటు కావడం వల్ల ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. బోయిని సమ్మయ్య మరిన్ని వ్యాపార రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ హైకోర్టు గవర్నమెంట్ పేండర్ గడ్డం వీరు హైకోర్టు అడ్వకేట్ బాల మురళి స్థానిక సర్పంచ్ మడికొండ సురేందర్ ఇల్లంతకుంట గ్రామ సర్పంచ్ దార సురేష్ గుంటి సామ్రాజ్యం రాష్ట్ర అధ్యక్షులు రామంచ భరత్ రాష్ట్ర అధ్యక్షులు నూతల శ్రీనివాస్ హుజురాబాద్ కారోబార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఎండి ముస్తఫా హుజురాబాద్ సీనియర్ అడ్వకేట్





మొలంగూరి సదయ్య అడ్వకేట్ పులుగు లింగారెడ్డి అడ్వకేట్ కనకం తిరుపతి అడ్వకేట్ జీడి సారయ్య వాన సాన జాతీయ అధ్యక్షులు శాయంపేట గ్రామ మాజీ సర్పంచులు గ్రామస్తులు రైతులు వ్యాపారస్తులు చిన్న కోటిపల్లి టేకుర్తి నాగంపేట బిజిగిరి షరీఫ్ చిన్నకంపల్లె వెంకటేశ్వర పల్లె కోరపల్లి ధర్మారం గ్రామాల నుండి గ్రామ సర్పంచ్ స్థానిక ప్రజాప్రతినిధులు గ్రామ పెద్దలు





అభిమానులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# రూ.30 లక్షలతో జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాల అభివృద్ధి పనులకు శ్రీకారం

- డార్మెటరీ, డైనింగ్ హాల్‌ను ప్రారంభించిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) - కెడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం శ్రీ రఘురామ్
- పి-4 స్ఫూర్తితో ప్రవాస భారతీయుడు చిరుమామిళ్ల రాంబాబు సేవలు ఆదర్శనీయం

**వత్సవాయి జులై 12 మన ప్రజావాణి** ఎన్‌టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట నియోజకవర్గం, వత్సవాయి గ్రామంలోని మహాత్మా జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాలలో ప్రవాస భారతీయుడు చిరుమామిళ్ల రాంబాబు తన సొంత నిధులతో సుమారు రూ.30 లక్షల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులు ఘనంగా ప్రారంభమయ్యాయి. బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి సవిత , జగ్గయ్యపేట శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) , కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం శ్రీ రఘురామ్ , స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు సంయుక్తంగా డార్మెటరీ, డైనింగ్ హాల్, పాఠశాల సుందరీకరణతో పాటు నూతనంగా ఏర్పాటు చేసిన మౌలిక సదుపాయాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు అతిథులకు ఘన స్వాగతం పలికారు. పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి సవిత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీ గురుకుల విద్యాసంస్థలను దేశంలోనే ఆదర్శ విద్యాసంస్థలుగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అత్యుత్తమ వసతి, భోజనం, పరిశుభ్రమైన వాతావరణం, ఆధునిక సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో పనిచేస్తోందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రవాస భారతీయులు,దాతలు తోడ్పాటు నందించడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు. చిరుమామిళ్ల రాంబాబు సేవలు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తాయని కొనియాడారు.ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)





మాట్లాడుతూ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పి-4 (పబ్లిక్ ప్రవేట్ పీపుల్ పార్ట్నర్ షిప్) కార్యక్రమానికి ఇది ఒక చక్కని నిదర్శనమని పేర్కొన్నారు. ప్రభుత్వం, ప్రజలు, ప్రవాస భారతీయులు, దాతలు కలిసి పనిచేస్తే ప్రభుత్వ విద్యాసంస్థలు మరింత అభివృద్ధి చెందుతాయని అన్నారు.తన స్వగ్రామ పాఠశాల అభివృద్ధికి ప్రవాస భారతీయుడు చిరుమామిళ్ల రాంబాబు రూ.30 లక్షల స్వంత నిధులను వెచ్చించి డార్మెటరీ, డైనింగ్ హాల్, ఆధునిక మరుగుదొడ్లు, జల్లు స్నానాల గదులు, పాఠశాల సుందరీకరణ వంటి అభివృద్ధి పనులు చేపట్టడం అభినందనీయమని ఎమ్మెల్యే కొనియాడారు. విద్యార్థులకు పరిశుభ్రమైన వసతి, నాణ్యమైన భోజన వసతి, మెరుగైన విద్యా వాతావరణం కల్పించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం గొప్ప సామాజిక సేవ అని అన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ విద్యాసంస్థలు బలోపేతం కావాలంటే సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా ముందుకు రావాలని, ముఖ్యంగా ప్రవాస భారతీయులు తమ స్వగ్రామాల్లోని పాఠశాలలను దత్తత తీసుకుని అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య పిలుపునిచ్చారు. ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, గురుకుల విద్యాసంస్థల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పించేందుకు నిరంతరం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం శ్రీ రఘురామ్ మాట్లాడుతూ విద్యారంగానికి అందిస్తున్న సేవలే సమాజానికి శాశ్వత సంపద అని అన్నారు. పాఠశాల అభివృద్ధికి ముందుకొచ్చిన చిరుమామిళ్ల రాంబాబు ని అభినందిస్తూ, మరెందరో దాతలు కూడా ఇలాంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు.ఈ సందర్భంగా పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను మంత్రి సవిత , ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) , నెట్టెం రఘురామ్ పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించి వారితో కలిసి భోజనం చేశారు. విద్యార్థులకు అందుతున్న విద్యా, వసతి, భోజన సౌకర్యాలపై ఆరా తీశారు. పాఠశాల మరింత అభివృద్ధి చెందేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, అధికారులు, బీసీ గురుకుల విద్యాసంస్థల సిబ్బంది, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు, యువత మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# గడువులోపు ఎన్యుమరేషన్ ఫారాలను తప్పనిసరిగా సమర్పించాలి

- గుగ్గిళ్ల సర్పంచ్ గుగ్గిళ్ల మల్లయ్య



**బెజ్జంకి,జూలై 12 (ప్రజావాణి)**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ల గ్రామంలో ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ గుగ్గిళ్ల మల్లయ్య పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గ్రామంలో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ గడువులోపు ఎన్యుమరేషన్ ఫారాలను సంబంధిత బీఎల్ఓలకు తప్పనిసరిగా సమర్పించాలని సూచించారు.ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించని పక్షంలో ఓటు హక్కు కోల్పోయే అవకాశం ఉందని హెచ్చరించారు. గ్రామ ప్రజలందరూ ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా ఫారాలను పూర్తి చేసి సమర్పించేలా బీఎల్ఓలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కొంపెల్లి వంశీధర్, బీఎల్ఓ కొంకటి అశోక్, క్షేత్ర సహాయకులు ర్యాకం రాజు, మైల బాలయ్య, చిట్టి రాజు తదితరులు పాల్గొన్నారు.

# సత్యసాయి ప్రేమతరు కార్యక్రమంలో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి దివ్య ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ప్రేమతరు మొక్కల నాటే కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లా నాగులవంచ గ్రామంలోని శ్రీ సత్యసాయి ప్రేమామృత విద్యానికేతన్ ప్రాంగణంలో యువజన విభాగం ఆధ్వర్యంలో ఆదివారం మొక్కలు నాటారు. ప్రేమతరు మొక్కల నాటే కార్యక్రమంలో మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు తొలి మొక్కను నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతీకగా నిర్వహించిన ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ శ్రీ సత్యసాయి సేవా సమితి, ఖమ్మం కన్వీనర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు దమ్మాలపాటి సుధాకరరావు, జిల్లా సత్యసాయి సేవా సంస్థల అధ్యక్షులు, పెద్దలు తేలుకుంట్ల శ్రీనివాసరావు, గునుగుంట్ల లక్ష్మారెడ్డి లతో పాటు, కార్యవర్గ సభ్యులు, సమితి బాధ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువజన సభ్యులు సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జై టీవీ 6 న్యూస్ కార్యాలయ ప్రారంభోత్సవానికి హాజరైన రాష్ట్ర సంచార విముక్తి జాతుల కన్వీనర్ తాళ్లూరి వెంకటేశ్వరరావు

**జగ్గయ్యపేట జూలై 12 మన ప్రజావాణి** జగ్గయ్యపేట జై టీవీ 6 న్యూస్ కార్యాలయ ప్రారంభోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంచార విముక్తి జాతుల రాష్ట్ర కన్వీనర్, చిల్లకల్లు గ్రామానికి చెందిన తాళ్లూరి వెంకటేశ్వరరావు మరియు.



జర్నలిస్ట్ యూనియన్ సభ్యులు. కాకరపర్తి రమేష్. మధు. జగ్గయ్యపేట తెలుగు వార్త స్టాఫ్ రిపోర్టర్ గుడేటి దాసు. జగ్గయ్యపేట మన ప్రజావాణి ప్రతినిధి బండ్ల సతీష్. తదితరులు.ముఖ్య అతిథిగా హాజరై నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో అనంతరం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ, ప్రజా సమస్యలను నిష్పాక్షికంగా వెలుగులోకి తీసుకువస్తూ ప్రజల గొంతుకగా మీడియా పనిచేయాలని ఆయన ఆకాంక్షించారు. సమాజ అభివృద్ధికి మీడియా కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టు నాయకులు, విలేకరులు, అభిమానులు, సామాజిక కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. జై టీవీ 6 న్యూస్ మరింత ప్రజలకు చేరువై ప్రజా సమస్యలపై ధైర్యంగా వార్తలు అందించాలని పలువురు ఆకాంక్షించారు

# న్యూ అంబేద్కర్ కాలనీ నూతన అధ్యక్షుడిగా దేశపాక నరసింహ ఎన్నిక

- కాంగ్రెస్ నాయకులను మర్యాదపూర్గం కలిసిన నూతన కమిటీ సభ్యులు
- నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన నేతలు





**మేడిపల్లి జూలై 12( మన ప్రజావాణి)** బోడుప్పల్ సర్కిల్,10 డివిజన్ బోడుప్పల్లోని న్యూ అంబేద్కర్ నగర్ కాలనీ అసోసియేషన్ నూతన కమిటీ ఏర్పడిన నేపథ్యంలో అధ్యక్షుడు దేశపాక నర్సింహ్మ,ప్రధాన కార్యదర్శి మాల్యాల సోమరాజు,మాజీ అధ్యక్షుడు దూడల విష్ణు గౌడ్,పర్వతాలు,కౌడె వెంకటేష్,నాగరాజు,వంగాల నర్సింహ్మ,చింతిగారి నాగరాజు,అంబాల గిరి గౌడ్, దేశపాక వినోద్ తదితరులు బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోమ్మక్ కళ్యాణ్ కుమార్,మాజీ అధ్యక్షుడు పోగుల నర్సింహ్మరెడ్డి, మేడ్చల్ జిల్లా బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,మాజీ కార్పొరేటర్ చీరాల నర్సింహ్మ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు యాదగిరి తదితరులను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు నూతన కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించి,కాలనీ అభివృద్ధి కోసం పార్టీలకతీతంగా అందర్నీ కలుపుకొని కృషి చేయాలని సూచిస్తూ నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు శ్రీకాంత్,యాదగిరి చారి,టీవి నాగరాజు,వంగాల నర్సింహ్మ,పి యాకయ్య, యాకయ్య,రాజు తదితరులు పాల్గొన్నారు.

# శక్తి మిల్క్ పార్లర్ అయ్యప్ప టి స్టాల్ ప్రారంభించిన

● మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్





**జమ్మికుంట జూలై 12 (ప్రజావాణి):** జమ్మికుంట పట్టణ పరిధిలో బస్టాండ్ సమీపాన ముదేద్దుల రాజు శక్తి మిల్క్ పార్లర్ అయ్యప్ప టి స్టాల్ ప్రారంభించి వారికి శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ అనంతరం వారు మున్సిపల్ చైర్మన్ ని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొలుగురి సురేష్,శానిటరీ ఇన్స్పెక్టర్ ఇల్లందుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను పర్యవేక్షించిన బోడుప్పల్ డిప్యూటీ కమిషనర్ శైలజ

● బోడుప్పల్లో పోలింగ్ బూత్ నెంబర్ 425లో ఉప్పరి విజయ్ ఆధ్వర్యంలో చురుకుగా ఎస్ఐఆర్ ప్రక్రియ



**మేడిపల్లి జూలై 12( మన ప్రజావాణి)** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలో ప్రత్యేక సంక్షిప్త సవరణ(ఎస్ఐఆర్) ప్రక్రియ చురుకుగా కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో బోడుప్పల్ పోలింగ్ బూత్ నెంబర్ 425లో బిఎల్ఎ ఉప్పరి విజయ్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శైలజ పర్యవేక్షించారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హత కలిగిన ప్రతి పౌరుడు ఓటరు ఎస్ ఐ ఆర్ ఫారం పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బిఎల్ఓ సుజాత,దానగళ్ళ లక్ష్మణ్, బొల్లం శశికుమార్, పలువురు బిఆర్ఎస్ నాయకులు,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మి చైత్రకు మెరుగైన వైద్యం అందించాలి: ఎమ్మెల్యే జారె

● హైదరాబాద్ నిలోఫర్ హాస్పిటల్ డాక్టర్లకు సూచించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ.



**ములకలపల్లి,ప్రజావాణి న్యూస్, జులై 12:** హైదరాబాద్ నిలోఫర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నఅశ్వారావుపేట నియోజకవర్గం, ములకలపల్లి మండలం, కొత్త గంగారం గ్రామానికి చెందిన సోడ్ లక్ష్మి చైత్రను అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ వ్యక్తిగతంగా పరామర్శించి, ధైర్యం చెప్పి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా లక్ష్మి చైత్ర ఆరోగ్య పరిస్థితి, అందుతున్న వైద్యం గురించి డాక్టర్లతో మాట్లాడి, ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఎమ్మెల్యే సూచించారు. అశ్వారావుపేట నియోజకవర్గం నుంచి వచ్చే ఇలాంటి అనారోగ్య బాధితులందరికీ మంచి చికిత్స అందేలా చూడాలన్నారు. అలాగే సర్జరీలు అవసరం ఉన్న వారందరికీ ప్రభుత్వం ద్వారా యల్ ఓ సి జారీ చేసి, ఉచితంగా ఆపరేషన్లు జరిపించనున్నట్లు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తెలిపారు.

# కాప్రా గాంధీ నగర్ లో అభివృద్ధి పనులు పర్యవేక్షణ

● మాజీ కార్పొరేటర్ స్వర్ణ రాజ్ శివమణి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జులై 12 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** కాప్రా గాంధీనగర్ లో సి సి రోడ్ల నిర్మాణ పనులను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ స్వర్ణ రాజ్ శివమణి మేడ్చల్ జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ , కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు శ్రీహరి ఈ సందర్భంగా గాంధీనగర్ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ మాజీ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి గారికి ధన్యవాదములు తెలుపుతూ, శాలువాతో ఘనంగా సన్మానించారు. అలాగే అభివృద్ధి పనులు చేపట్టడానికి నిధులు సమకూర్చుటకు సహకరించిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి కి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ నాయకులు-గాంధీనగర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు జి సత్యనారాయణ, సుధాకర్, నర్సింగ్, జి రాజు,జి గోపి, గణేష్, స్వామి యూత్ కాంగ్రెస్ నాయకులు మనోజ్ కుమార్, ఆకుల సంతోష్, మానస్, విజయ్, వేణు, పవన్, గౌతమ్, ప్రణవ్ సాయి, షఫీ, అభివర్మ తదితరులు, గాంధీనగర్ వాసులు మణెమ్మ, పోచమ్మ, దుర్గమ్మ, సీమ, జి సత్తయ్య, జి కృష్ణ(దుర్గయ్య), మైసయ్య పాల్గొన్నారు.

# దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం** చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో చేగుంట మండల పార్టీ అధ్యక్షులు కోమాండ్ల నారాయణరెడ్డి గారి సతీమణి మంజుల గారి దశదినకర్మ కార్యక్రమంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గారు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య,చేగుంట మండల సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షుడు,బి.కొండాపూర్ సర్పంచ్ రంగయ్యగారి రామకృష్ణారెడ్డి (రాజిరెడ్డి), రణం శ్రీనివాస్ గౌడ్,చేగుంట మాజీ సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్,నాయిని రాజగోపాల్,రాజగోపాల్,,రాంరెడ్డి, మోహన్ రాథోడ్ గారితో కలిసి పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నారాయణరెడ్డి గారితో పాటు కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి, మంజుల గారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ విషాదాన్ని ధైర్యంగా ఎదుర్కోవాలని కుటుంబ సభ్యులకు ఆయన ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొని మంజుల గారికి ఘనంగా నివాళులర్పించారు.

# యూరియా బుకింగ్ ఫర్టిలైజర్ యాప్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి

- తెలంగాణ రైతు సంఘం డిమాండ్లు
- యూరియా కోసం మీ సేవలో బుకింగ్ చేయించి మరో రూ.10 వసూలు చేయడం సిగ్గుచేటు
- రైతులపై అదనపు ఆర్థిక భారం మోపడం తక్షణమే నిలిపివేయాలి
- తెలంగాణ రైతు సంఘం కరీంనగర్ జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము



**జమ్మికుంట జులై 12 (ప్రజావాణి)** వ్యవసాయ సీజన్లో రైతులకు అవసరమైన యూరియాను సకాలంలో సులభంగా అందించాల్సిన ప్రభుత్వం ఫర్టిలైజర్ యాప్ ద్వారా యూరియా బుకింగ్ను తప్పనిసరి చేసి, మీ సేవ కేంద్రాల్లో బుకింగ్ కోసం రైతుల నుంచి అదనంగా రూ.10 వసూలు చేయించడం అత్యంత దుర్మార్గమైన రైతు వ్యతిరేక చర్య అని తెలంగాణ రైతు సంఘం కరీంనగర్ జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాముతీవ్రంగావిమర్శించారు ఆదివారం రోజున ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ఎరువులు విత్తనాలు కూలీల ఖర్చులతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులపై ఇప్పుడు యూరియా బుకింగ్ పేరుతో మరో ఆర్థిక భారం మోపడం సిగ్గుచేటన్నారు. యూరియా కొనుగోలు చేయడానికి కూడా రైతులు మీ సేవ కేంద్రాలకు వెళ్లి బుకింగ్ చేయించుకోవాల్సిన పరిస్థితి తీసుకురావడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారుగ్రామీణ ప్రాంతాల్లో మీ సేవ కేంద్రాలకు వెళ్లేందుకు రైతులు సమయం ప్రయాణ ఖర్చు భరించాల్సి వస్తోందని, అదనంగా బుకింగ్ కోసం రూ.10 చెల్లించాల్సి రావడం రైతులపై అనవసరమైన భారం అని పేర్కొన్నారుసర్వర్ సమస్యలు, సాంకేతిక లోపాలు పొడవైన క్యూలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళనవ్యక్తంచేశారుసాంకేతికత పేరుతో రైతులను కార్యాలయాల చుట్టూ తిప్పడం కాకుండా సహకార సంఘాలు పీఏసీఎస్లు గుర్తింపు పొందిన ఎరువుల విక్రయ కేంద్రాల ద్వారా నేరుగా యూరియాను అందించాలని డిమాండ్ చేశారుతెలంగాణ రైతు సంఘం డిమాండ్లుఫర్టిలైజర్ యాప్ ద్వారా యూరియా బుకింగ్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలిమీ సేవ కేంద్రాల్లో బుకింగ్ను తప్పనిసరి చేయడం, దానికి రైతుల నుంచి రుసుము వసూలు చేయడం నిలిపివేయాలిరైతులకు సహకార సంఘాలు పీఏసీఎస్లు గుర్తింపు పొందిన ఎరువుల విక్రయ కేంద్రాల ద్వారా నేరుగా యూరియా అందించాలిఅన్ని ఎరువుల కేంద్రాల్లో తగినంత యూరియా నిల్వలు ఉంచి కొరత లేకుండా చూడాలిరైతులపై అనవసరమైన ఆన్లైన్ నిబంధనలుఅదనపు ఆర్థిక భారాలను వెంటనే తొలగించాలిప్రభుత్వం ఈ రైతు వ్యతిరేక విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోకపోతే తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని చెల్పూరి రాము ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# నేటి విద్యార్థులకు టైక్వాండో వంటి క్రీడలు చాలా అవసరం

- షీల్డ్ టైక్వాండో అకాడమీలో బెల్ట్ టెస్ట్ కార్యక్రమంలో పాల్గొన్న కొత్త కిషోర్ గౌడ్
- విద్యార్థులకు సర్టిఫికెట్లు, బెల్టుల పంపిణీ





**మేడిపల్లి జూలై 12( మన ప్రజావాణి)** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని ఎన్ ఐ ఎన్ కాలనీలో టైక్వాండో మాస్టర్ సంతోష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న షీల్డ్ థైక్వాండో అకాడమీలో విద్యార్థులకు బెల్ట్ టెస్ట్ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ పాల్గొని పిల్లలకు బెల్టులను, సర్టిఫికెట్లను అందించారు. మనకు విద్యతోపాటు, టైక్వాండో,కరాటే వంటి క్రీడల్లో నైపుణ్యం సాధించినట్లయితే ఆపద సమయంలో మనల్ని మనం రక్షించుకోవడానికి,ఇతరులను రక్షించుటకు ఉపయోగపడుతుందని,ముఖ్యంగా ఆడపిల్లలకు ఇలాంటి క్రీడలలో తప్పకుండా శిక్షణ ఇప్పించాలని అది వారిలో ఆరోగ్యంతో పాటు, ఆత్మస్థైర్యాన్ని నింపుతుందని,ఎంతోమంది విద్యార్థులకు టైక్వాండలో అత్యుత్తమ శిక్షణ ఇస్తున్న సంతోష్ ను అభినందిస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నంత స్థానానికి ఎదగాలని కొత్త కిషోర్ గౌడ్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రశాంత్,యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రమోద్,విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బెజ్జంకి మండలం గర్వించదగ్గ ఇద్దరు న్యాయ ప్రముఖులు

- గుగ్గిళ్ల గ్రామానికి జస్టిస్ శ్రావణ్ కుమార్..
- రేగులపల్లికి హైకోర్టు న్యాయవాది దిలీప్ మాతంగి
- ఒకరు న్యాయాసనంపై.. మరొకరు వాదనా శాసనంపై సేవలు




**బెజ్జంకి,జూలై 12 (ప్రజావాణి)** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం న్యాయరంగంలో తన ప్రత్యేకతను చాటుకుంటోంది. ఒకే మండలానికి చెందిన ఇద్దరు ప్రముఖులు తెలంగాణ హైకోర్టులో విశిష్ట స్థానాల్లో సేవలందిస్తూ మండల ప్రజలకు గర్వకారణంగా నిలుస్తున్నారు.సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ల గ్రామానికి చెందిన జస్టిస్ శ్రావణ్ కుమార్ తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిగా న్యాయాసనంపై బాధ్యతలు నిర్వహిస్తూ న్యాయ వ్యవస్థకు విశిష్ట సేవలందిస్తున్నారు.అదే మండలంలోని రేగులపల్లి గ్రామానికి చెందిన దిలీప్ మాతంగి హైకోర్టు న్యాయవాదిగా తన ప్రతిభ, వాదనా నైపుణ్యంతో మంచి గుర్తింపు పొందుతున్నారు.ఒకే మండలానికి చెందిన ఇద్దరు వ్యక్తులు రాష్ట్ర అత్యున్నత న్యాయ స్థానంలో కీలక బాధ్యతలు నిర్వర్తించడం బెజ్జంకి మండలానికి విశేష గౌరవాన్ని తీసుకువచ్చింది. ఒకరు న్యాయాసనంపై న్యాయం అందిస్తుండగా, మరొకరు వాదనా శాసనంపై ప్రజల తరఫున సమర్థంగా వాదిస్తూ న్యాయ సేవలు అందిస్తున్నారు.వీరి విజయాలు బెజ్జంకి మండల యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయని, విద్య, కృషి, అంకితభావంతో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# బోయకొండలో పోటెత్తిన భక్తజనం.. ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం

● ఆదివారం అమ్మవారి దర్శనానికి వేలాదిగా తరలివచ్చిన భక్తులు





**మన ప్రజావాణి చౌడేపల్లి జూలై 12** అన్నమయ్య జిల్లా, చౌడేపల్లి మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం, శక్తి పీఠమైన బోయకొండ శ్రీ గంగమ్మ అమ్మవారి ఆలయం ఆదివారం భక్తులతో కిక్కిరిసిపోయింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. సెలవు దినం కావడంతో పాటు ప్రత్యేక దర్శనాల కోసం భక్తులు తెల్లవారుజామున నుంచే ఆలయానికి చేరుకోవడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో నిండిపోయింది.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, వేద పండితులు అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించి సర్వాంగ సుందరంగా అలంకరించారు. ప్రత్యేక అలంకరణలో అమ్మవారిని దర్శించుకున్న భక్తులు మొక్కులు చెల్లించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆలయంలోని అన్ని క్యూ లైన్లు భక్తులతో నిండిపోయాయి. పెద్ద భోగం, చిన్న భోగం, ప్రధాన దర్శన మార్గాలతో పాటు ఆలయ పరిసర ప్రాంతాల్లో భక్తుల రద్దీ కనిపించింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఈవో, ఉప కమిషనర్ ఏకాంబరం స్వయంగా ఏర్పాట్లను పర్యవేక్షించారు. క్యూ లైన్లలో భక్తులను పలకరించి తాగునీరు, దర్శన సౌకర్యాలు తదితర అంశాలపై ఆరా తీశారు. ఆలయ అర్చకులు, అధికారులు, సిబ్బంది భక్తులకు అవసరమైన సేవలను అందిస్తూ దర్శనాలు సాఫీగా జరిగేలా చర్యలు చేపట్టారు.భద్రతా పరంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా స్థానిక ఎస్సై చిన్నారెడ్డప్ప ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆలయ ప్రాంగణం, క్యూ లైన్లు, పార్కింగ్ ప్రాంతాల్లో పోలీసు సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేపట్టి భక్తులకు సహాయ సహకారాలు అందించారు.అయితే భక్తుల రద్దీకి అనుగుణంగా వాహనాల సంఖ్య భారీగా పెరగడంతో కొండ కింద నుంచి పై వరకు రహదారిపై వాహనాలు ఎక్కడపడితే అక్కడ నిలిపివేయడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కొంతసేపు వాహనాలు నెమ్మదిగా కదలడంతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రాబోయే రోజుల్లో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేసి, వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించేలా ఆలయ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

# బోమ్మక్ కళ్యాణ్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్టులు



**మేడిపల్లి జూలై 12 ( మన ప్రజావాణి)** మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా,మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్--10,బోడుప్పల్ డివిజన్--11 కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమితులైన బొమ్మక్ కళ్యాణ్ కుమార్ ని స్థానిక జర్నలిస్ట్ లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆయనకు నూతన బాధ్యతల స్వీకరణ పట్ల అభినందనలు తెలియజేస్తూ,ప్రజా సేవలో మరింత ముందుకు సాగి పార్టీ బలోపేతానికి విశిష్ట సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ సూర్యనారాయణ రెడ్డి,మరాటి మల్లేష్, వెంకన్న,బుచ్చి రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సోమవారం ,
జూలై 13, 2026
మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ



# నిందితుని కఠినంగా శిక్షించాలి

- బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, మాజీ జడ్పీటిసి పట్నం అవినాష్ రెడ్డి
- బాధిత కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందజేసిన జెడ్పీటిసి పట్నం అవినాష్ రెడ్డి

**షాబాద్// జూలై 12( ప్రజావాణి)**షాబాద్ మండల కేంద్రంలో శనివారం జరిగిన ఆరుగురి హత్యకు గురైన బాధిత కుటుంబాన్ని మాజీ మంత్రి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి పరామర్శించారు. ఆదివారం మాజీ జడ్పీటిసి పట్నం అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి తో కలిసి బాధిత కుటుంబాన్ని సబితా రెడ్డి పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం రూ.1 కోటి డిపాజిట్ చేయాలని,వికలాంగురాలు అయిన బాధిత బాలిక సోదరి మేఘనను ప్రభుత్వ ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పోక్సో కేసులో నిర్లక్ష్యం వహించిన పోలీసులపై తగు చర్యలు



తీసుకోవాలని తెలిపారు. అనంతరం మాజీ జడ్పీటిసి పట్నం అవినాష్ రెడ్డి బాధిత కుటుంబానికి తన వంతుగా రూ. 5లక్షలు ఆర్థిక సహాయం చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాజేందర్ గౌడ్,నరసింహారెడ్డి,వెంకట్ యాదవ్ తదితరులున్నారు.





# మండలంలోని రెండు గ్రామదేవత ఆలయాలకు పెద్దిరెడ్డి విరాళం





**మన ప్రజావాణి చౌడేపల్లి: జూలై 12**మండలంలోని రెండు గ్రామాల్లోని గంగమ్మ ఆలయాలకు మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తన వంతు సహాయంగా విరాళాలు అందించారు. కొత్తకోట పంచాయతీ పరిధిలోని అంకుతోటపల్లి గ్రామంలోని గంగమ్మ ఆలయానికి, పెద్దయ్యలకుంట్ల పంచాయతీ పరిధిలోని చెడుగుట్లపల్లి గ్రామంలోని గంగమ్మ ఆలయానికి రూ.20 వేల చొప్పున మొత్తం రూ.40 వేల నగదు విరాళాన్ని అందజేశారు. ఈ విరాళాన్ని మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు జంగాలపల్లి వెంకటరమణ, సర్పంచుల సంఘ మాజీ అధ్యక్షుడు నారాయణరెడ్డి, షంషీర్‌తో పాటు ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఆలయ కమిటీ ప్రతినిధులకు అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గ్రామ దేవత ఆలయాల అభివృద్ధికి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎప్పటికప్పుడు సహకారం అందిస్తున్నారని పేర్కొన్నారు. ఆలయాల్లో జరుగుతున్న ఉత్సవాలు, ధార్మిక కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించేందుకు ఈ విరాళం ఉపయోగపడుతుందని తెలిపారు. పెద్దిరెడ్డి అందించిన సహాయానికి గ్రామస్థులు, ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం

- బాధితులను పరామర్శించిన శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి

**షాబాద్//జూలై 12 (ప్రజావాణి)**షాబాద్ మండలంలో కలకలం రేపిన రాజ్ కుమార్ 6 హత్యల బాధితులను ప్రభుత్వ చీఫ్ వీఫ్ పట్నం మహేందర్ రెడ్డి పరామర్శించారు. వారి ఇంటి వద్ద మృతుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉన్మాది రాజ్ కుమార్ కిరాతక చర్య పై దిగ్భ్రాంతి వ్యక్తం చేసి,తీవ్రంగా ఖండించారు. సైకో గా అభం శుభం తెలియని పిల్లలు,వృద్ధులను కిరాతకంగా హతమార్చడం దుర్మార్గమైన,హేయమైన చర్యగా పేర్కొన్నారు.మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ధైర్యం చెప్పారు.బాధిత కుటుంబంలోని మేఘనకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు. రూ.5 లక్షల పరిహారం,ఇందిరమ్మ ఇల్లు మంజూరు అంశంపై కలెక్టర్ నారాయణ రెడ్డి ప్రకటించారని అన్నారు.బాధిత కుటుంబంలోని



దివ్యాంగురాలు మేఘన చూసి చలించి పోయారు.మేఘన కు వైద్యం,పునరావాసం కోసం జిల్లా కలెక్టర్ ను ప్రభుత్వం ఆదేశించిందన్నారు.షాబాద్ సీఐ,ఎస్ఐ లను సస్పెండ్ చేశారని వివరించారు.నిందితులపై కఠిన చర్యలు ఉంటాయని చెప్పారు.



ఈ సందర్భంలో కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జి పామెన భీం భరత్, రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరీ సతీష్, నాయకులు జడల రాజేందర్ గౌడ్,తమ్మలి రవిందర్,ఉప సర్పంచ్ దండు రాహుల్,రామస్వామి,మాణిక్ రెడ్డి, అస్మత్ పాషా ఆయనతో ఉన్నారు.

# రక్తదానం మహాదానం -- రక్తదాతలకు అభినందనలు

- డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి





**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా,జూలై 12:**తలసేమియా అండ్ సిక్లే సెల్ సొసైటీ వారు చింతల్‌లోని శోభన దయాగ్నస్టిక్ సెంటర్‌లో ఆర్థోపెటిక్ డాక్టర్ సాయిచంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర మెడికల్ సెల్ కన్వీనర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన దాతలను అభినందిస్తూ,వారి సేవాభావాన్ని కొనియాడారు. సమాజానికి రక్తదాతలు అందిస్తున్న అమూల్యమైన సేవ ఎంతో గొప్పదని పేర్కొంటూ,ప్రతి ఆరోగ్యవంతుడు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం రక్తదాతలకు ప్రశంసాపత్రాలు (సర్టిఫికెట్లు) అందజేశారు.

# అలరించిన 15 గంటల 'సుదీర్ఘ గానలహరి'

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ఖమ్మం నగరంలోని భక్త రామదాసు కళాక్షేత్రం వేదికగా నేడు ఆదివారం ఉదయం 6:00 గంటలకు ప్రారంభమైన 'సుదీర్ఘ గానలహరి' కార్యక్రమం, ఏమాత్రం అలసట లేకుండా ఉత్సాహంగా రాత్రి 10:00 గంటల వరకు నిర్విరామంగా కొనసాగింది . స్వరమధురిమ కల్చరల్స్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ అద్భుత సంగీత విన్యాసం, సంగీత ప్రపంచంలో సరికొత్త చరిత్రను లిఖిస్తోంది . ఈ కార్యక్రమ విశేషాలను స్వరమధురిమ కల్చరల్స్ అధ్యక్షులు ఇసనపల్లి నగేష్ తెలియజేస్తూ, "తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రతిష్టాత్మకమైన 9 అంతర్జాతీయ రికార్డులను తన ఖాతాలో వేసుకోబోతున్న ప్రముఖ గాయకులు వి వి రెడ్డి 15 గంటల పాటు ఏకధాటిగా తన గాత్రంతో శ్రోతలను మంత్రముగ్ధులను చేశారు . ఆయనతో పాటు మరో 20 మంది గాయనీమణులు తమ మధుర స్వరాలతో మొత్తం 150 అత్యుత్తమ సినీ గీతాలను ఆలపిస్తూ, ప్రేక్షకులకు ఒక మరపురాని అనుభూతిని అందించారు . ప్రస్తుతం ఈ కార్యక్రమం ఎంతో ఉత్సాహంగా సాయంత్రపు వేళ కూడా అదే జోరుతో కొనసాగిందని పేర్కొన్నారు ఈ చారిత్రాత్మక సంగీత




యజ్ఞాన్ని తిలకించేందుకు సంగీతాభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి , కళాకారులను ప్రోత్సహిస్తున్నారు . ఈ సందర్భంగా వివిధ కళా సంస్థల ప్రతినిధులు మరియు ప్రముఖులు హాజరై తమ మద్దతును తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖు లు మార్కపూడి నాగభూషణం (గౌరవ సలహాదారు ), నందిగామ రాజ్ కుమార్ జానీ (చైర్మన్, ఎన్ 7 స్టూడియోస్ ), దేవపంగు ఫణి




, భిక్షం , శ్రీకాంత్ కన్నా , అద్దంకి నరసింహారావు , గద్దల కుటుంబరావు , ఆలవాల కృపానందం , కీబోర్డ్ విద్వాంసులు పీజే వినయ్ కుమార్ , గాయకుడు జిల్లపల్లి రమేష్ , ఫ్లూట్ పాషా మరియు ఇతర సంగీత కళాకారులు పాల్గొన్నారు . సంగీత ప్రియులందరూ రాత్రి 10:00 గంటల వరకు కొనసాగి ఈ 'సుదీర్ఘ గానలహరి'ని ప్రత్యక్షంగా వీక్షించి, విజయవంతం చేశారు

# ఇందిరమ్మ నూతన గృహాన్ని ప్రారంభించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు



**ముదిగొండ జులై 12 ప్రజావాణి ప్రతినిధి :**ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆశీస్సులతో చెరుకూరి నాగేశ్వరరావు ఉ ఉమా దంపతుల ఇందిరమ్మ నూతన గృహన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు మాజీ సర్పంచ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు మహమ్మద్ అజ్గర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో న్యూ లక్ష్మీపురం గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పల్లెపొంగు రమేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పోతురాజు పురుషోత్తం యాదవ్, కోరట్ల పద్మ, మాజీ వార్డ్ మెంబర్ మారుతి వీరయ్య, మేస్త్రి పెరుమాళ్ళ పురుషోత్తం, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సయ్యద్ నాగుల మీరా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ఎదుట నేడు టీడబ్ల్యూజేఎఫ్ నిరసన...!

- అర్హులైన జర్నలిస్టులకు సరిపడా అక్రిడిటేషన్ లు ఇవ్వాలి
- ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, సమస్యలన్నీ పరిష్కరించాలి
- జర్నలిస్టులు భారీగా తరలిరండి
- జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఖదీర్, శ్రీనివాసరెడ్డి

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి**వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (హెచ్ – 2843) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట సోమవారం చేపట్టే నిరసనను విజయవంతం చేయాల్సిందిగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. అర్హులైన జర్నలిస్టులకు సరిపడా అక్రిడిటేషన్ లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొద్దిమందికి మాత్రమే అక్రిడిటేషన్ ల జారీ సరికాదని తెలిపారు. జర్నలిస్టులకు ఆర్టీసీ బస్సు పాసులతో పాటు కొత్త మెట్రో పాసులను ఉచితంగా జారీచేయాలని కోరారు. ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, ఇతర సమస్యలన్నీ పరిష్కారించాలని డిమాండ్ చేశారు. ఈనెల 4న రాష్ట్ర కార్యవర్గ సమావేశం చేసిన తీర్మానాలకు అనుగుణంగా జూలై 13న సోమవారం ఉదయం 11 గంటల నుంచి కలెక్టరేట్ వద్ద నిరసన తెలపాలని పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంతో పాటు మండలాల నుంచి కూడా పెద్ద ఎత్తున జర్నలిస్టులు తరలాల్సిందిగా కోరారు.

# వనపర్తి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలైన పెద్దమారు ధనలక్ష్మి కీ సన్మానం

- వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్ సాగర్

**మన సమగ్ర ప్రజావాణి వనపర్తి :**వనపర్తి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలుగా ఘనవిజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు వనపర్తి 21 వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి పెద్దమారు ధనలక్ష్మి శేఖర్ అఖండ విజయం సాధించిన సందర్భంగా మొత్తం ఓట్లు మిల్లర్స్ ఓనర్స్186 పోలైన ఓట్లు 127 ధనలక్ష్మి గారికి 81 ఓట్లు రాగా ప్రత్యర్థికి కేవలం 46 ఓట్లు మాత్రమే 35 ఓట్లతో అఖండ మెజార్టీ సాధించిన శ్రీమతి పెద్దమారు ధనలక్ష్మి శేఖర్ కి శాలువాతో పూల బొకేతో ఘన సన్మానం చేసి అనంతరం స్వీట్లు తినిపించి హృదయపూర్వక శు భాకాంక్షలు తెలియజేసిన వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్ సాగర్



# ఆత్మరక్షణ విద్యలతో శారీరక, మానసిక దృఢత్వం

**మన ప్రజావాణి మందమర్రి:- జులై 12:**ప్రతి విద్యార్థి చిన్నతనం నుండే కుంగ్ ఫూ వంటి ఆత్మరక్షణ విద్యలను నేర్చుకోవడం వల్ల శారీరక, మానసిక దృఢత్వాన్ని సొంతం చేసుకోవచ్చునని పట్టణ ఏఎస్ఐ మిలన్ కుమార్ తెలిపారు. పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో ఆదివారం కుంగ్ ఫూ మాస్టర్ జెట్టి కృష్ణ పర్యవేక్షణలో కుంగ్ ఫూ విద్యార్థులకు బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణ ఏఎస్ఐ మిలన్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై, పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఎల్లో, గ్రీన్, మెరూన్ బెల్టులతో పాటు సర్టిఫికెట్లను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా పట్టణ ఏఎస్ఐ మిలన్ కుమార్, గ్రాండ్ మాస్టర్ కంటేశ్వర్, అసిస్టెంట్ మాస్టర్ హరికృష్ణ లు మాట్లాడుతూ, క్రీడల ప్రాముఖ్యతను వివరించారు. అనుకోని ఆపదలు ఎదురైనప్పుడు తమను తాము రక్షించుకోవడానికి ఈ విద్య ఎంతో తోడ్పడుతుందని తెలిపారు. చదువులో నాలుగు గంటలు పడే శ్రమను, క్రీడల్లో చురుగ్గా ఉండే విద్యార్థులు కేవలం ఒక గంటలోనే అర్థం చేసుకోగలరన్నారు. క్రీడలు విద్యార్థుల మేధస్సుకు ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్లు రాజేష్, శ్రీనివాస్, టి రవి, చందు, శ్రీనివాస్, శ్రీధర్, ప్రభాకర్, ఎంఎల్ రవి లు పాల్గొన్నారు..



# ఇందిరమ్మ ఇళ్లతో పేదలకు ఆత్మగౌరవం



**చెన్నారావుపేట జూలై 12 ప్రజావాణి** పేద ప్రజలు ఆత్మగౌరవంతో బతకాలనేదే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఖాదర్‌పేట సర్పంచ్ గూడ సంధ్య అన్నారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలో లబ్ధిదారు కూసా రమాదేవి-శ్రీనివాస్ దంపతుల ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి ఆమె భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ఇళ్ల పేరుతో పేదలను మోసం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందిస్తోందని తెలిపారు. లబ్ధిదారులు ఇళ్లను త్వరగా నిర్మించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చాపల మధుకర్, వార్డు సభ్యులు పెండ్లి ఐలయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ పేంతల్ రాజు, శైలేంద్ర, యాదగిరి, రాజేందర్, కౌసల్య, మాజీ సర్పంచ్ చిన్న నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# వనపర్తి జిల్లా కుమ్మరి సంఘం నూతన అధ్యక్షులు ఎన్నిక

● అధ్యక్షులుగా సూగూరు రాములు, ప్రధాన కార్యదర్శిగా, సూర్యవంశం పరుశురాముడు




**మన సమగ్ర ప్రజావాణి వనపర్తి జిల్లా :** తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం అధ్యక్షులు నడికుడి జయంతి రావు పిలుపు మేరకు వనపర్తి జిల్లా కుమ్మరి సంఘం స్టీరింగ్ కమిటీ నాయకులు బుద్దారం నరసింహ, బొడ్డుపల్లి వెంకటస్వామి, నరసింహ, వనపర్తి టౌన్ అధ్యక్షులు బొడ్డుపల్లి వెంకటయ్య అధ్యక్షతన ఆదివారం రోజు జిల్లా కేంద్రం ప్రవేట్ హాల్ సముదయ ములో జిల్లా అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈసమావేశంలో 14మండలాల,అధ్యక్షులు,గౌరవ అధ్యక్షులు కోశాధికారు లు,ప్రధాన కార్యదర్శి లు,కుమ్మరి సంఘం నాయకుల అభిప్రాయంతో జిల్లా అధ్యక్షులుగా, సూగురి రాములుని ఏకగ్రీవంగా ఏనుకొన్నారు.అధ్యక్షులుగా సుగురు వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శిలుగా,ఇద్దరు బరిలో ఉండగా,సుగురి పరుశురాంను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు...

# రవి దంపతుల దశదిన కర్మ: బాల్య మిత్రుల రూ.35,500 ఆర్థిక సాయం



**చెన్నారావుపేట జూలై 12 ప్రజావాణి** రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామానికి చెందిన బుడిగే రవికుమార్-శిరీష దంపతుల దశదిన కర్మ ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా రవికుమార్ చిన్ననాటి మిత్రులంతా కలిసి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత దంపతుల కుమారులు సుశాంత్, విద్వాంష్‌లకు మిత్రులంతా కలిసి పోగుచేసిన రూ. 35,500 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ ముందుండే మంచి మిత్రుడిని కోల్పోవడం బాధాకరమని, రవి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని స్నేహితులు కన్నీటిపర్యంతమయ్యారు. ఈ కార్యక్రమంలో లింగాల దేవేందర్, ఉప్పరి రాజు, పూజారి చిన్ని, మొగిలి సునీల్ రెడ్డి, సూర లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువుల పంపిణీ



**మన ప్రజావాణి మందమర్రి:- జులై 12** పట్టణంలోని నిరుపేద కుటుంబానికి చెందిన ఎండి పాషా కుటుంబానికి ఆయన నివాసంలో ఆదివారం ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ అజీమొద్దీన్ మాట్లాడుతూ, పట్టణానికి చెందిన ఎండి పాషా వృత్తిరీత్యా చికెన్ సెంటర్ లో పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు కాలు విరగడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడని, ఆర్థిక పరిస్థితి బలహీనంగా ఉండటంతో అవసరమైన మందులు సైతం కొనలేని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. సొసైటీ సభ్యులు పోగుల ఆండ్రూ, అమ్మన్ ఇసాక్ ల సహకారంతో ఎండి పాషా కుటుంబానికి నిత్యావసర వస్తువులను అందజేయడం జరిగిందన్నారు. పాషా కుటుంబానికి సొసైటీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఎవరైనా ఆపదలో ఉన్నా, సహాయం అవసరమైనా తమకు తెలియజేస్తే, తమ వంతు సహాయాన్ని అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని తెలిపారు. నేటి కార్యక్రమానికి సహకరించిన పోగుల ఆండ్రూ, అమ్మన్ ఇసాక్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ జిల్లా అధ్యక్షుడు నందిపాట రాజ్ కుమార్, సభ్యులు ఎండి జావిద్ ఖాన్, ఎండి జావిద్ పాషా, శ్రీనివాస్ ,మామిడి అజయ్ పృధ్వి లు పాల్గొన్నారు.

# 'ఎస్ఐఆర్' ప్రక్రియను పరిశీలించిన ఆర్డీవో రవీందర్ రెడ్డి



**ప్రజావాణి ప్రతినిధి :** బాన్సువాడ ఆర్డీవో రవీందర్ రెడ్డి బీర్కూరు మండలంలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ (SIR) ప్రక్రియను ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలోని కిష్టాపూర్, అన్నారం, బీర్కుర్ తదితర గ్రామాల్లో పర్యటించి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం అమలును పరిశీలించారు. ఓటరు జాబితా నమోదు ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని బీఎల్ఓలకు ఆదేశించారు. అర్హులైన ప్రతి ఓటరు వివరాలను సక్రమంగా నమోదు చేయడంతో పాటు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సవాయ్ సింగ్, ఎంపీడీఓ మెహబూబ్, వివిధ గ్రామాల సర్పంచులు, మండల అధికారులు పాల్గొన్నారు.


# 14 ఏళ్ల మదర్సా విద్యార్థి అదృశ్యం.




**కోటగిరి/ప్రజావాణి:-** కోటగిరి గ్రామానికి చెందిన 14 ఏళ్ల మదర్సా విద్యార్థి అబ్దుల్ కవి కనిపించడం లేదని వారి తండ్రి షేక్ అహ్మద్ కోటగిరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కోటగిరి ఎస్ఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం. కోటగిరి గ్రామానికి చెందిన అబ్దుల్ కవి కోటగిరిలోని మదర్సాలో జులై 11 న ఉదయం సుమారు 07:40 గంటలకు అరబిక్ చదవడానికి వెళ్ళడం జరిగిందని. మదర్సాకు వెళ్లిన విద్యార్థి తిరిగి ఇంటికి రాకపోవడం తో విద్యార్థి తండ్రి పోలీసులను ఆశ్రయించారనీ. బాలుడి జాడకోసం పోలీసులు ఒక ప్రత్యేక బృందంగా ఏర్పడి విచారించడం మొదలెట్టారనీ. బాలుడు చదివే మదర్సా దాని పరిసర ప్రాంతాలలోని సిసిటివి కెమెరా ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారని. ఎవరికైనా ఈ బాలుడి జాడ తెలిసినా లేదా అతని గురించి ఎలాంటి సమాచారం ఉన్నా వెంటనే రుద్రూర్ సి.ఐ 8712659875 కోటగిరి ఎస్ఐ 8712659878 నంబర్లుకు సంప్రదించాల్సిం దిగా ఎస్.ఐ శ్రీనివాస్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# కార్పొరేట్ "విద్యా" దేవుడు ఎరుగు..!

- ప్రభుత్వ స్కాలర్షిప్ మం జూరైన దర్జాగా ఫీజు వసూల్...?
- ఖమ్మం జిల్లా కేంద్రంలో ఓ కాలేజీ నిర్వాహకుల నిర్లక్ష్యం..?
- అకౌంటు విద్యార్థినీదే... మరి ఐఎఫ్సి కోడ్ మాత్రం మహబూబ్ నగర్...?
- రెండేళ్లుగా మంజూరైన స్కాలర్షిప్ లో యాజమాన్యం అధికారుల నిర్లక్ష్యం...?
- ముఖం చాటేస్తున్న యా జమాన్యం తీరుపై తల్లిదండ్రుల అసహనం
- ఇట్లైతే... ఎట్లా అధ్యక్షా...?
- మన ప్రజావాణి ప్రత్యేక కథనం...1






**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ప్రభుత్వం విద్యా ప్రమాణాలు మెరుగుపరిచి మెరుగైన విద్యా కుసుమాలు వికసించాలని ప్రభుత్వం సంకల్పించి కోట్లాది రూపాయల బడ్జెట్ కేటాయించి యంగ్ ఇండియా స్కూల్స్ ప్రభుత్వ పాఠశాలలో గురుకులాలలో అనేక సంస్కరణలు మార్పులు చేసి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తూ ప్రైవేటు యాజమాన్యాలకు నిర్దిష్టంగా నిబంధనలు విధించి ముందుకు సాగుతున్న నేపథ్యంలో వ్యాపారమే పరమావధిగా భావించిన కొన్ని ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలను పక్కనపెట్టి బి సి ఎస్ సి ఎస్టీ వర్గాల విద్యార్థిని విద్యార్థులకు స్కాలర్షిప్ రూపంలో ప్రతి ఏడాది ఆర్థిక సాయం అందిస్తున్న నేపథ్యం. కానీ ప్రభుత్వనిబంధనలను ఉల్లంఘించి కార్పొరేట్ విద్య అంటూ ఇంటర్మీడియట్ అడ్మిషన్ల.సమయంలో ఊదర కొట్టి విద్యార్థినీ విద్యార్థులను చేరే విధంగా తల్లిదండ్రులను ప్రసన్నం చేసుకోని అడ్మిషన్లు పొందిన తర్వాత పలురూపాలలో ఫీజులు వసూలు చేసి దండుకుంటున్న విమర్శలు ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రతి ఏడాది వినిపిస్తున్న నేపథ్యం. ఇటీవల ప్రభుత్వం ప్రవేట్ విద్యాసంస్థలు నిర్దిష్టమైన నిబంధనలు పాటించాలని పదేపదే ఆదేశాలు ఇస్తున్నప్పటికీ కొన్ని యాజమాన్యాలు దొడ్డదారిన అక్రమాలకు పాల్పడుతున్నట్లు పలువురు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. మన ప్రజావాణి ఖమ్మం బ్యూరో ప్రతినిధి వీరభద్రం సేకరించిన సమాచారం మేరకు ఖమ్మం జిల్లా కేంద్రంలోని స్థానిక బస్ డిపో రోడ్లో ఉన్న ఓ ఇంటర్మీడియట్ కాలేజ్ యాజమాన్యం సిబ్బంది నిర్లక్ష్యం మూలంగా ఓ విద్యార్థినికి 2023 24 విద్యాసంవత్సరానికి బీసీ స్కాలర్షిప్ మంజూరై ఆ తర్వాత 2024 2025 లో కూడా మంజూరైనప్పటికీ నేటి వరకు విద్యార్థిని అకౌంట్లో డబ్బులు జమ కాకపోవడంతో ఇటీవల ఆ విద్యార్థిని తల్లిదండ్రులు ప్రశ్నించినట్లు తెలిసింది. కాగా సదరు కళాశాల ప్రిన్సిపాల్ మమ్మల్ని అడగలేదు అప్పుడు ప్రభుత్వం డబ్బులు చెల్లించలేదు అని అన్నట్లు సమాచారం. అకౌంట్ లో డబ్బులు పడలేదని ఆ విద్యార్థిని తల్లిదండ్రుల నుండి బీసీ స్కాలర్షిప్ పేరుతో రెండు సంవత్సరాల పెండింగ్ డబ్బులు పదివేల రూపాయలు వసూలు చేసినట్లు తెలిసింది. నేపాన్ని ప్రభుత్వంపై నెట్టి విద్యార్థుల తల్లిదండ్రుల నుండి నిండుగా ఫీజులు వసూలు చేయడం పట్ల విద్యార్థి సంఘాల నేతలు విద్యార్థులు తల్లిదండ్రులు అసహనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పైగా ఆ కళాశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థికి నిధులు జమ అయిన విషయం కాని విషయం యాజమాన్యం కూడా పట్టించుకోకపోవడం పట్ల పలు విమర్శలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. విద్యా కుసుమాలు వికసించడం దేవుడు ఎరుగు ప్రతి ఏడాది ఎన్ని అడ్మిషన్లు వచ్చాయనే లెక్కల్లో ఆ యాజమాన్యం వ్యవహరించడం విశేషమని పలువురు జిల్లా ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు. కాగా విద్యార్థిని




స్కాలర్షిప్ల అప్లికేషన్ లో టెక్నికల్ సమస్యలు తప్పులు దొర్లినట్లు సమాచారం. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జిల్లా ఇంటర్మీడియట్ అధికారి స్పందించి ఖమ్మం జిల్లాలో ప్రధానంగా ఖమ్మం టౌన్ లో ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యను అభ్యసించిన విద్యార్థులకు చెందిన ఉపకార వేతనాలు పూర్తిస్థాయిలో ఖాతాలలో చేరాయో లేవోనని సమగ్ర విచారణ చేసి విద్యార్థిని విద్యార్థులకు న్యాయం చేయాలని పలువురు జిల్లా ప్రజలు విద్యార్థి సంఘాల నేతలు కోరుతున్నారు.. మరికొన్ని సమగ్ర వివరాలుతో అధికారుల వివరణతో.. రేపటి కథనం..2లో వేచి చూడండి...!

# అందోల్ కస్తూర్బా హాస్టల్‌లో విద్యార్థినుల ఆందోళన -- మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్

● ఇద్దరు ప్రిన్సిపాళ్ల మధ్య ఆధిపత్య పోరు.. ఇబ్బందులు పడుతున్న విద్యార్థినులు




**మన సమగ్ర ప్రజావాణి జూలై 12 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** అందోల్ కస్తూర్బా బాలికల పాఠశాల, హాస్టల్‌లో మౌలిక వసతుల కొరత తీవ్రంగా ఉందని ఆరోపిస్తూ విద్యార్థినులు ఆదివారం రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. తమకు న్యాయం చేయాలని, వెంటనే సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వారు నిరసన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం, వట్పల్లి కస్తూర్బా పాఠశాలకు చెందిన సుమారు 200 మంది విద్యార్థినులను అందోల్ కస్తూర్బా హాస్టల్‌కు తరలించగా, ఇప్పటికే అక్కడ సుమారు 300 మంది విద్యార్థినులు ఉండటంతో రెండు హాస్టల్లో కలిపి విద్యార్థినులు మొత్తం 500 మంది కాగా హాస్టల్‌పై తీవ్ర ఒత్తిడి ఏర్పడిందని ఆరోపించారు. విద్యార్థినులకు పడుకోవడానికి సరిపడా పడకలు లేకపోవడంతో ఒకే మంచంపై ముగ్గురు, నలుగురు కలిసి నిద్రించాల్సి వస్తోందని వారు తెలిపారు. తాగునీటి సమస్యతో పాటు హాస్టల్ గదులు పరిశుభ్రంగా లేవని కూడా ఆరోపించారు. అలాగే వట్పల్లి విద్యార్థినులకు అందోల్ హాస్టల్ విద్యార్థినులు భోజనం చేసిన తర్వాతే భోజనం అందిస్తున్నారని, దీనివల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. "గురుకులంలో సీట్లు లేకపోతే ఇంతమంది విద్యార్థినులను ఎందుకు చేర్చుకున్నారు వారి వసతి, భోజన ఏర్పాట్లు చేయకుండా ఇలా ఇబ్బందులకు గురి చేయడం సరైనదేనా?" అని తల్లిదండ్రులు ప్రశ్నించారు. వెంటనే అదనపు వసతి, పడకలు, తాగునీటి సౌకర్యం, పరిశుభ్రత కల్పించి ప్రిన్సిపల్ పరమేశ్వరుని వెంటనే సస్పెండ్ చేయాలని విద్యార్థినులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని పిల్లల తల్లిదండ్రులు పై అధికారులను డిమాండ్ చేశారు.

# రెచ్చిపోతున్న ఇసుక మాఫియా...!

- మాకు న్యాయం చేయండి... షాద్ నగర్ ఇసుక అసోసియేషన్ వ్యక్తులు
- ఆంధ్రాలో ఉచితం.. షాద్ నగర్ లో అమ్మకం..!
- రెండు రాష్ట్రాల చెక్ పోస్ట్ దాటిన పట్టించుకోని అధికారులు
- అధిక లోడుతో వస్తున్న లారీలు నిద్రమత్తులో అధికార యంత్రాంగం
- జరిమానా తో కాకుండా.. లారీని సీజ్ చేయండి



**షాద్ నగర్ ప్రజావాణి జూలై 12 :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ తెలంగాణలో ఇసుక కావాలి అంటే డిడి కట్టి మరీ తేవాలి. అలాంటిది ఆంధ్రలో ఇసుక ఉచితంగా దొరుకుతుంది అని ఇక్కడి నుండి వెళ్లి అక్కడ ఉచితంగా ఇసుక నింపుకొని, ఇసుక మాఫియా కేటుగాళ్లు రెండు తెలుగు రాష్ట్రాల చెక్ పోస్ట్ దాటించి తెస్తున్నారు అంటే అధికార యంత్రంగా నిద్రమత్తులో ఉందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. ఈరోజు ఉదయం ఇలా ఎలాంటి పేపర్లు లేకుండా వచ్చిన ఒక లారీని లారీ అసోసియేషన్ వ్యక్తులు షాద్ నగర్ ఇసుక డంపింగ్ దగ్గర పట్టుకొని మీడియాని ఆశ్రయించారు. ఇసుక అసోసియేషన్ వారు మాట్లాడుతూ,, మేము ఎంత కష్టపడి డిడి కట్టుకొని ఇసుక చేస్తుంటే, కేటుగాళ్లు మాత్రం ఆంధ్రుల ఇసుక ఉచితంగా దొరుకుతుందని ఎక్కడికి వెళ్లి తీసుకొస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు కొన్ని నెలలుగా ఆంధ్రా నుండి తెలంగాణకు ఇసుక రవాణా చేయడం జరుగుతుంది. ఇసుక తీసుకొచ్చే లారీలకు ఏలాంటి పత్రాలు లేవు, ఆర్టీవో,మైనింగ్ అధికారులు లేదా ఎమ్మార్వో నిద్రమత్తులో ఉన్నారా. ఇసుక ఆంధ్ర నుంచి తెచ్చి ఒక్క టన్ను ఇక్కడ 1800 రూపాయలు అమ్ముతూ ఉంటే ఉచితంగా వచ్చిన ఇసుకను కేటుగాళ్లు ఇక్కడ 1300 రూపాయలకు అమ్ముతున్నారు. మాకు జరుగుతున్న ఈ అన్యాయానికి న్యాయం చేయండి. న్యాయం జరగనియెడల షాద్ నగర్ ముఖ్య కూడలో ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. పట్టుకున్న లారీని పోలీసు వారు వచ్చి తీసుకెళ్లారు. ఇసుక అసోసియేషన్ వారు స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరుగుతుంది ఫిర్యాదు అనంతరం లారీని జరిమానాతో కాకుండా సీజ్ చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎల్.బాబు, కేతవత్ రమేష్,ఎల్. జయరాం,సుప్ప శేఖర్, పి.శివ, పి.వీరేష్,పి.హరి, రమేష్, సీతారాం మరియు షాద్ నగర్ ఇసుక అసోసియేషన్ వ్యక్తులు పాల్గొన్నారు.

# మంథని 9వ వార్డులో నూతన నీటి బోరు ప్రారంభం




**మంథని నియోజక వర్గం, జూలై 12 ప్రజావాణి:** మంథని మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన తాగునీటి బోరును మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక కౌన్సిలర్ మారుపాక నిహారిక ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు 9వ వార్డులో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ఈ బోరును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మౌలిక వసతుల కల్పనకు మున్సిపాలిటీ నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, వార్డు నాయకులు, స్థానిక ప్రజలు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ మీట్లో కోటగిరి కానిస్టేబుల్ బంగారు పథకం కైవసం.

- కోటగిరి పోలీస్ స్టేషన్‌కు ఎనలేని గౌరవాన్ని తెచ్చిపెట్టిన కానిస్టేబుల్ అరుణ్ కుమార్.
- బంగారు పథకం సాధించడం కోటగిరి పోలీస్ స్టేషన్‌కు ఎంతో గర్వకారణం.
- అరుణ్ కుమార్కు ఘనంగా సన్మానించి అభినందించిన ఎస్ఐ జీ.శ్రీనివాస్.



**కోటగిరి/ప్రజావాణి:-** ప్రతిష్టాత్మకమైన తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో జరిగిన కరాటే పోటీల్లో కోటగిరి కానిస్టేబుల్ అరుణ్ కుమార్ బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారు. మల్కాజ్‌గిరి కమిషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ హై-ప్రొఫైల్ క్రీడాకూటంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పోలీస్ సిబ్బంది నుండి తీవ్రమైన పోటీ ఎదురైంది. ఈ పోటీలలో కానిస్టేబుల్ అరుణ్ కుమార్ అసాధారణమైన మార్షల్ ఆర్ట్స్ నైపుణ్యత, క్రమశిక్షణ, పట్టుదలను ప్రదర్శించి అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ అరుణ్ కుమార్ కు కోటగిరి పోలీస్ స్టేషన్ సిబ్బంది ఎస్సై జీ.శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించిన అభినందనలు తెలియజేశారు. ఈసందర్భంగా ఎస్సై జి.శ్రీనివాస్ మాట్లాడుతూ. కానిస్టేబుల్ అరుణ్ కుమార్ సాధించిన ఈ అద్భుతమైన విజయం కోటగిరి పోలీస్ స్టేషన్‌తో పాటు నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ మొత్తానికి ఎంతో కీర్తి ప్రతిష్టలను తీసుకువచ్చిందనీ కొనియాడారు. కోటగిరి పోలీస్ స్టేషన్‌కు చెందిన అరుణ్ కుమార్ రాష్ట్ర స్థాయి బంగారు పతకాన్ని సాధించడం అనేది మన ప్రాంతానికి దక్కిన గౌరవం అని కీర్తించారు. అరుణ్ కుమార్ తన పోలీస్ విధులను నిర్వహిస్తూనే, కరాటే క్రీడలో కఠినమైన శిక్షణను ఎంతో చక్కగా పట్టుదలతో సమతుల్యం చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు.

# “షాద్ నగర్ తెలంగాణ ఉద్యమకారులు”

- నిజమైన ఉద్యమకారులను గుర్తించి ప్రభుత్వం ఆదుకోవాలి..
- ఈ ప్రభుత్వం ఉద్యమకారులను విస్మరించకూడదు
- షాద్ నగర్ “టీయూ జేఏసీ” నూతన అధ్యక్షులుగా టీజీ శ్రీనివాస్
- గౌరవ అధ్యక్షుడిగా పినపాక ప్రభాకర్
- ప్రధాన కార్యదర్శిగా శ్రీధర్ రెడ్డి
- ఉపాధ్యక్షులుగా నందిగామ సురేష్, దిలీప్ కుమార్, రామారావు, సిరాజుద్దీన్, తదితరులు..



**షాద్ నగర్ ప్రజావాణి జూలై 12 :** గత పదేళ్ళు ఉద్యమకారులను బిఆర్ఎస్ ప్రభుత్వం విస్మరించిందని, ప్రస్తుతం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా మేనిఫెస్టోలో ఎన్నో విషయాలను చెప్పి రెండున్నర ఏళ్ళు గడుస్తున్నప్పటికీ ఉద్యమకారులకు అతిగతి లేకుండా పోయిందని సాధ్యమైనంత తొందరగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను ప్రభుత్వపరంగా గుర్తించి ఆదుకోవాలని షాద్ నగర్ ప్రాంత తెలంగాణ ఉద్యమకారులు పలువురు స్వచ్ఛందంగా తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు. ఆదివారం పట్టణంలోని సాయిరాజా ఫంక్షన్ హాల్లో తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి మలిదశ ఉద్యమకారులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఆయా రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలు జర్నలిస్టులు పలువురు ఈ కార్యక్రమానికి హాజరై సభలో తమ అభిప్రాయాలను వినిపించారు. ఈ సందర్భంగా “తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక” (టీయూ జేఏసీ)నీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక (టీయూ జేఏసీ)

టీయూ జేఏసీ గౌరవ అధ్యక్షులుగా పినపాక ప్రభాకర్, అధ్యక్షులుగా టీజీ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా శ్రీధర్ రెడ్డి, అదేవిధంగా టీయూ జేఏసీ సలహా దారులుగా పంది వెంకట్రాంరెడ్డి, వంగూరి గంగిరెడ్డి, ఎండి ఖాజాపాషా (కేపీ), యాదవాచారి, జామి, శ్రీనివాస రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకోగా టీయూ జేఏసీ ఉపాధ్యక్షులుగా ఎండీ సిరాజుద్దీన్, కౌన్సిలర్ దిలీప్ కుమార్, రామారావు, నందిగామ సురేష్, రమాదేవి,
సహాయ కార్యదర్శులుగా జాంగారి రవి, ఏ.నరసింలు, జంగయ్య,, అనురాధ కోశాధికారి: వంశీ కృష్ణ,
కార్యనిర్వాహక సభ్యులుగా వెంకటేష్ గుప్తా, రతన్ నాయక్, గోవర్ధన్ రెడ్డి, నరసింలు, కొర్ర బాలు నాయక్, అదేట్ల రాజు, మేకల వెంకటేష్ ముదిరాజ్, ఆర్ల యాదయ్య యాదవ్ , ఎం రామచంద్రయ్యలను ఎన్నుకున్నారు.

ఈ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తిస్తుంది – పి వెంకట్రాం రెడ్డి

గత ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను విస్మరించిందని ఈ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇళ్లస్థలాలు గుర్తింపు కార్డులు పింఛన్లు మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా చర్యలు చేపడుతుందని తప్పకుండా ఉద్యమకారులకు న్యాయం జరుగుతుందన్న అభిప్రాయాన్ని వెంకట రామ్ రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. కలిసికట్టుగా ఉద్యమకారులందరూ ఐక్యతగా తమ సమస్యలను సాధించుకోవాలని సూచించారు.

ఉద్యమకారులు ఎవరు..?

షాద్ నగర్‌లో అనేక వియ్య ప్రయాసలకు గూర్చి ఎన్నో కష్టానష్టాలు ఎదుర్కొని ఇబ్బందులకు గురైన నిజమైన ఉద్యమకారులు ఎవరు..? కేవలం పేరు కోసం పాకులాడుతూ రాజకీయ ప్రాబల్యం కోసం వెంపర్లాడుతున్న “ఉద్దెరకారులు” ఎవరనీ
టియు జేఏసీ గౌరవాధ్యక్షుడు పినపాక ప్రభాకర్ అన్నారు. నిజమైన ఉద్యమకారులను ఎలా గుర్తించాలి వాటి సంబంధించిన వనరులను గుర్తించాలని అన్ని విధాల వాస్తవ పరిస్థితులకు దగ్గరగా ఉన్నవారిని గుర్తించి ప్రభుత్వ సంక్షేమం వారికి అందించేలా చూడాల్సిన బాధ్యత తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదికపై ఉందని అన్నారు.

ఉద్యమంలో ఉద్యోగాన్ని కోల్పోయా – టీజీ శ్రీనివాస్

తెలంగాణ ఉద్యమంలో ఎన్నో ఇబ్బందులకు గురై రాజకీయ నేతల చేతిలో సమిదగా మారి చివరకు తాను తన ఉద్యోగాన్ని కూడా కోల్పోవాల్సి వచ్చిందని ఆనాటి పరిస్థితులను కళ్లకు కట్టినట్టుగా టీయూజేఏసీ అధ్యక్షుడు టిజి శ్రీనివాస్ వివరించారు. ఇకపై ఈ ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించినట్టుగా నిజమైన ఉద్యమకారులను గుర్తించి వారి జాబితాను సిద్ధం చేసి ఉద్యమకారుల సంక్షేమానికి పనిచేస్తానని హామీ ఇచ్చారు.

ఉద్యమకారులు ఏమన్నారంటే..

తెలంగాణ ఉద్యమకారులు అబ్దుల్ రబ్బామీ మాట్లాడుతూ
నాటి ఉద్యమంలో మైనార్టీల పాత్ర ఎంతో కీలకంగా ఉందని 5000 మందితో అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. ఇప్పుడు ప్రభుత్వం అందరిని సమానంగా గుర్తించాలని అన్నారు. జర్నలిస్ట్ కేపీ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో మీడియా పాత్ర, అదేవిధంగా భవిష్యత్తులో ఉద్యమకారులకు అండదండగా మీడియా ఉంటుందని వివరించారు. ఉపాధ్యాయులు నరసింహులు మాట్లాడుతూ.. ఉద్యమకారుల విషయంలో ప్రభుత్వాలు హామీలు ఇస్తూనే వస్తున్నాయని అవి నెరవేరడం లేదని నెరవేరేల అందరు ఏకతాటిపైకి వచ్చి సమస్య సాధన కోసం కృషి చేయాలని సూచించారు. జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. తన జీవితం మొత్తం తెలంగాణ ఉద్యమం కోసమే త్యాగం చేశామని ఇప్పటికైనా అందరికీ న్యాయం జరిగేలా చొరవ చూపాలని అన్నారు. నందిగామ సురేష్ కుమార్ మాట్లాడుతూ.. గతంలో కెసిఆర్ ఉద్యమకారులను గుర్తించలేదు, ఇప్పుడు ముఖ్యమంత్రి గుర్తిస్తారా? లేక కమిటీల పేరిట కాలయాపన చేస్తారా? లేక ఉద్యమకారులను మభ్యపెడతారా? వీటిపై చర్చించి ఉద్యమకారులు తగు నిర్ణయం తీసుకోవాలని సూచించారు. రామారావు మాట్లాడుతూ.. ఉద్యమకారులకు గుర్తింపు కార్డులను వెంటనే జారీ చేయాలని అన్నారు. అద్వకేట్ రామస్వామి మాట్లాడుతూ.. ఉద్యమంలో నిజాయితీగా పనిచేసిన వారికి గుర్తింపు లేకుండా పోయిందని తనలా ఎంతోమంది ఎన్నో కష్టాలు పడ్డారని ఇప్పటికైనా నిజాయితీగా ఉన్న ఉద్యమకారులను గుర్తించి వారికి న్యాయం చేయాలని ఆయన అన్నారు. కృష్ణయ్య మాట్లాడుతూ నిజమైన ఉద్యమకారుల జాబితాను రూపొందించాలని అన్నారు. అన్ని వర్గాలు ప్రజాసంఘాలు కార్మికులు ఉద్యోగస్తులు జర్నలిస్టులు అనేక వర్గాలలో పనిచేసిన వారిని గుర్తించి జాబితా సిద్ధం చేయాలన్నారు. కౌన్సిలర్ దిలీప్ కుమార్ మాట్లాడుతూ.. ఆనాడు ఉద్యమంలో ఏమీ ఆశించకుండా నిస్వార్థంగా పనిచేశారని ఈరోజు ప్రభుత్వం ఉద్యమకారులకు సంక్షేమం చేకూర్చుతోందన్న ప్రకటనతో ఎవరెవరు ఉద్యమకారులు అంటూ వస్తున్నారని నిజాయితీగా పనిచేసిన వారిని గుర్తించి వారికి ప్రభుత్వం ద్వారా సంక్షేమం అందేలా చూడటం తమ బాధ్యత అని అన్నారు. బిజెపి నాయకులు వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యమకారులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ నేత ముద్దుల జంగయ్య మాట్లాడుతూ రాజకీయ తెలంగాణ వచ్చింది తప్ప సామాజిక తెలంగాణ రాలేదని అందరికీ ప్రతి ఫలాలు అందిన నాడే నిజమైన తెలంగాణ వస్తుందని అన్నారు. మనోహర్ మాట్లాడుతూ ఉద్యమకారులను గౌరవించాలని అన్నారు. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యమంలో ఎన్నో అవమానాలు ఇబ్బందులు ఎదుర్కొన్నామని నిజమైన ఉద్యమకాలను గుర్తించి న్యాయం చేయాలని అన్నారు.

పి నర్సింలు మాట్లాడుతూ సబ్బండ వర్గాలకు న్యాయం జరగాలన్నారు. మొగలిగిద్ద సిరాజుద్దీన్ మాట్లాడుతూ ఉద్యమకారులకు ఇండ్ల స్థలాలు గుర్తింపు కార్డులు అదేవిధంగా వారి కుటుంబ సభ్యులకు కూడా గౌరవం దక్కేల ప్రభుత్వ బస్సుల్లో ఉచిత ప్రయాణం వారి పిల్లలకు ఉండేలా చూడాలని కోరారు. శ్రీనివాసరాజు మాట్లాడుతూ.. విద్యార్థులను కూడా గుర్తించాలని అదేవిధంగా గుర్తింపు కార్డులు ఇళ్ల స్థలాలతో పాటు వారికి సముచిత స్థానం లభించేలా చూడాలన్నారు. జంగారి రవి మాట్లాడుతూ.. కేకే కమిటీకి నిజమైన ఉద్యమకారుల జాబితాను అందజేసి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు..

# ‘భూభారతి’ రిజిస్ట్రేషన్లు పున ప్రారంభించాలి..

- రైతుల ఆర్థిక ఇబ్బందులపై సిపిఎం ఆగ్రహం,
- సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.వెంకయ్య,



**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా పరిగి,జూలై 12:** గత 16 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ‘భూభారతి’ భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిలిచిపోవడం వల్ల రైతాంగం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయిందని, ప్రభుత్వం తక్షణమే స్పందించి రిజిస్ట్రేషన్లను పునఃప్రారంభించాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఎం. వెంకటయ్య డిమాండ్ చేశారు. ఆదివారం పరిగి పట్టణంలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ అలసత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎం. వెంకటయ్య మాట్లాడుతూ ముఖ్యమైన అంశాలను లేవనెత్తారు. నియోజకవర్గ వ్యాప్తంగా నిలిచిన లావాదేవీలు. పరిగి నియోజకవర్గంలోని పరిగి, దోమ, కులకచర్ల, పూడూర్ మండలాల తో పాటు జిల్లా మరియు రాష్ట్ర వ్యాప్తంగా గత 16 రోజులుగా భూభారతి రిజిస్ట్రేషన్లు పూర్తిగా నిలిచిపోయాయి. దీనివల్ల సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు వెలవెలబోతున్నాయి. తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో రైతులు, వర్షాకాలం పెట్టుబడులు, కుటుంబ అవసరాలు, అత్యవసర వైద్య ఖర్చులు మరియు పిల్లల పెళ్లిళ్ల కోసం కొంతమంది రైతులు తమ భూములను అమ్ముకోవడానికి ప్రయత్నిస్తున్నారు. కానీ రిజిస్ట్రేషన్లు కాకపోవడంతో కొనుగోలుదారులు డబ్బులు ఇవ్వడం లేదు. దీనివల్ల చేతిలో పైసా లేక, అప్పులు దొరకక రైతులు మానసిక క్షోభకు గురవుతున్నారు., పెళ్లిళ్లు, శుభకార్యాలు ఆగిపోయే ప్రమాదం: ఆషాఢ మాసం ముగిసి శ్రావణ మాసంలో పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలు పెట్టుకున్న రైతులు భూమి అమ్ముడుపోక, అడ్వాన్స్ డబ్బులు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం సృష్టించిన ఈ సాంకేతిక లేదా పరిపాలనాపరమైన సమస్య వల్ల సామాన్య ప్రజల జీవితాలు రోడ్డున పడుతున్నాయి. ప్రభుత్వం ఈ 16 రోజుల జాప్యానికి తగిన సమాధానం చెప్పాలి. పరిగి, దోమ, కులకచర్ల, పూడూర్ మండలాల రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, రాష్ట్రవ్యాప్తంగా ‘భూభారతి’ రిజిస్ట్రేషన్ల ప్రక్రియను యుద్ధప్రాతిపదికన వెంటనే ప్రారంభించాలి. లేనిపక్షంలో, బాధిత రైతులను, ప్రజలను సమీకరించి నియోజకవర్గ వ్యాప్తంగా మరియు జిల్లా వ్యాప్తంగా సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు, ధర్నాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాము. ఈ ప్రెస్ మీట్‌లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బుగ్గప్ప, నాయకులు ఎండీ హబీబ్, సత్యయ్య, లాలయ్య, చంద్రయ్య, మహబూబ్, చీమ్న తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్ఎంజీఈ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన రాయికల్ యువతి



**రాయికల్, జూలై 11(ప్రజావాణి):** రాయికల్ పట్టణానికి చెందిన బత్తిని జలపతి గౌడ్, భారతి దంపతుల కుమార్తె బత్తిని అమూల్య గౌడ్ అమెరికాలోని విశ్వవిద్యాలయంలో వైద్య విద్యను పూర్తి చేశారు. నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ (NBEMS) నిర్వహించే ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేట్ ఎగ్జామినేషన్ (FMGE) ను తొలి ప్రయత్నంలోనే అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించి, భారతదేశంలో వైద్య వృత్తిని నిర్వహించేందుకు అర్హత పొందారు. తన మాతృదేశమైన భారతదేశంలోనే ప్రజలకు వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో FMGE పరీక్షకు హాజరై విజయం సాధించారు. ఈ సందర్భంగా ప్రముఖ రచయిత వేముల ప్రభాకర్ గౌడ్, తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చెరుకు మహేశ్వర శర్మ అమూల్య గౌడ్ కు అభినందనలు తెలిపారు.

# అఫాసియా సమస్య అంటే ఏమిటి.. ఇది ఎందుకు వస్తుంది.. తగ్గాలంటే ఏం చేయాలి..?



మెదడుకు సంబంధించిన భాషా సామర్థ్యాలను ప్రభావితం చేసే నాడీ సంబంధిత రుగ్మతల్లో అఫాసియా ఒకటి. ఈ సమస్య ఉన్నవారికి మాట్లాడటం, ఇతరులు చెప్పేది అర్థం చేసుకోవడం, చదవడం లేదా రాయడం కష్టంగా మారుతుంది. అయితే ఇది వ్యక్తి తెలివితేటలను ప్రభావితం చేయదని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా పక్షవాతం (స్ట్రోక్) వచ్చిన తర్వాత ఈ సమస్య ఎక్కువగా కనిపించినప్పటికీ, మెదడు గాయాలు, బ్రెయిన్ ట్యూమర్లు, ఇన్‌ఫెక్షన్లు లేదా కొన్ని నాడీ క్షీణత వ్యాధుల వల్ల కూడా అఫాసియా వచ్చే అవకాశం ఉంది. అఫాసియా ప్రారంభ దశలో చాలామంది గమనించని ముఖ్యమైన లక్షణం సరైన పదాలు గుర్తుకు రాకపోవడం. మాట్లాడేటప్పుడు వస్తువుల పేర్లు చెప్పలేకపోవడం, ఒక పదానికి బదులుగా మరో తప్పు పదాన్ని ఉపయోగించడం లేదా పదేపదే ఆగుతూ మాట్లాడడం వంటి మార్పులు కనిపిస్తాయి. వీటిని సాధారణ మతిమరుపుగా భావించి నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించడం అవసరం. లక్షణాలు ఇవే..ఈ సమస్య ఉన్నవారికి ఇతరులు చెప్పేది అర్థం చేసుకోవడంలో కూడా ఇబ్బందులు ఎదురవుతాయి. సంభాషణ సమయంలో అయోమయానికి గురికావడం, ఒకే విషయాన్ని మళ్లీ మళ్లీ చెప్పమని అడగడం లేదా సాధారణ సూచనలను కూడా సరిగా అర్థం చేసుకోలేకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అఫాసియా ప్రభావం చదవడం, రాయడంపైనా ఉంటుంది. వార్తాపత్రికలోని కథనాలు, మొబైల్ సందేశాలు లేదా రోడ్డు సూచిక బోర్డులపై ఉన్న సమాచారాన్ని అర్థం చేసుకోవడం కష్టంగా అనిపిస్తుంది. అలాగే ఇంతకుముందు సులభంగా రాయగలిగిన వ్యక్తి అకస్మాత్తుగా సరైన వాక్యాలు రాయలేకపోవడం, తెలిసిన పదాల స్పెల్లింగ్ మర్చిపోవడం లేదా సందేశాలు రాయడంలో ఇబ్బంది పడడం వంటి సమస్యలు తలెత్తుతాయి. ఏం చేయాలి..అఫాసియాలో మరో ముఖ్యమైన లక్షణం అసంపూర్ణంగా లేదా అర్థం కాని విధంగా మాట్లాడటం. వాక్యాలు సరిగా నిర్మించలేకపోవడం, మాటల్లో పొందిక లేకపోవడం లేదా భావాన్ని స్పష్టంగా వ్యక్తం చేయలేకపోవడం జరుగుతుంది. ముఖ్యంగా ఈ లక్షణాలు ఒక్కసారిగా ప్రారంభమైతే, ముఖ్యంగా స్ట్రోక్ కారణంగా వచ్చిన అఫాసియాలో, దాన్ని వైద్య అత్యవసర పరిస్థితిగా పరిగణించాలి. వెంటనే చికిత్స ప్రారంభిస్తే కోలుకునే అవకాశాలు మెరుగ్గా ఉంటాయి. మాట్లాడటంలో లేదా భాషను అర్థం చేసుకోవడంలో ఇబ్బందులు వృద్ధాప్యంలో సహజంగా వచ్చే మార్పులు కావని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రారంభ దశలోనే సమస్యను గుర్తించి న్యూరాలజికల్ పరీక్షలు చేయించుకోవడం, అవసరమైన స్పీచ్ అండ్ లాంగ్వేజ్ థెరపీ తీసుకోవడం ద్వారా చాలా మంది తమ కమ్యూనికేషన్ సామర్థ్యాన్ని గణనీయంగా మెరుగుపరుచుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.

# బాదంపప్పును రోజూ తినవచ్చా.. దీన్ని ఎవరు తినాలి, ఎవరు తినవద్దు, ఎంత మోతాదులో తినాలి..



బాదంపప్పు భారతీయ ఇళ్లలో తరతరాలుగా ఉపయోగిస్తున్న ఆరోగ్యకరమైన ఆహారాల్లో ఒకటి. పరీక్షల సమయంలో పిల్లలకు బాదం పెట్టడం, గాజర్ హల్వా వంటి స్వీట్లలో కలపడం, టిఫిన్ బాక్స్‌లో ఇవ్వడం వంటి అలవాట్లు చాలా కాలంగా ఉన్నాయి. ప్రస్తుతం అవిసెగింజలు, గుమ్మడి విత్తనాలు, వాల్‌నట్స్, మకాడామియా నట్స్ వంటి ఇతర నట్స్, సీడ్స్ ప్రాచుర్యం పొందుతున్నప్పటికీ, బాదం ఇప్పటికీ అత్యంత పోషకవిలువలు కలిగిన ఆహారాల్లో ఒకటిగా నిపుణులు చెబుతున్నారు. అయితే బాదాన్ని ఎంత మోతాదులో తినాలి? ఎవరికి ప్రయోజనం? ఎవరెవరు జాగ్రత్తగా ఉండాలి? వంటి సందేహాలకు పోషకాహార నిపుణులు సమాధానాలు ఇచ్చారు. బాదంలో ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్, ప్రోటీన్, విటమిన్ ఇ, మెగ్నీషియం, పాలీఫెనాల్స్ వంటి అనేక కీలక పోషకాలు ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి, రక్తంలో చక్కెర నియంత్రణకు, ఆకలిని నియంత్రించడానికి, మొత్తం ఆహార నాణ్యతను మెరుగుపరచడానికి ఉపయోగపడతాయి. ఎంత తినాలి..రోజుకు ఎంత బాదం తినాలనే విషయం వయసు, శారీరక శ్రమ, శరీరానికి అవసరమైన శక్తి, ఆరోగ్య పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది. అయితే సాధారణంగా రోజుకు 28 నుంచి 42 గ్రాముల వరకు, అంటే సుమారు 23 నుంచి 35 బాదంపప్పులు తీసుకోవడం ఆరోగ్యానికి ప్రయోజనకరమని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఈ మోతాదు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతోపాటు రక్తంలో చక్కెర నియంత్రణకు కూడా సహాయపడుతుంది. బాదం తింటే జ్ఞాపకశక్తి పెరుగుతుందని పెద్దలు చెప్పే మాటకు కూడా శాస్త్రీయ ఆధారాలు ఉన్నాయని నిపుణులు పేర్కొంటున్నారు. బాదంలో ఉండే విటమిన్ ఇ, ఆరోగ్యకరమైన అసంతృప్త కొవ్వులు, ప్రోటీన్, మెగ్నీషియం, పాలీఫెనాల్స్ మెదడు కణాలను ఆక్సిడేటివ్ నష్టం నుంచి కాపాడటంలో, నాడీ వ్యవస్థ పనితీరును మెరుగుపరచడంలో సహాయపడతాయి. తాజాగా నిర్వహించిన ఒక అధ్యయనంలో ప్రీడయాబెటిస్ ఉన్నవారు క్రమం తప్పకుండా బాదం తీసుకున్నప్పుడు జ్ఞాపకశక్తి, కొన్ని మేధో సామర్థ్యాల్లో మెరుగుదల కనిపించినట్లు వెల్లడైంది. వీరు దూరంగా ఉంటే మంచిది..అయితే ప్రతి ఒక్కరూ బాదం అధికంగా తీసుకోవడం మంచిది కాదు. మూత్రపిండాల తీవ్రమైన వ్యాధులతో బాధపడుతూ పొటాషియం లేదా ఫాస్ఫరస్ పరిమితం చేయాలని సూచించినవారు వైద్యుల సలహాతోనే బాదం తీసుకోవాలి. అలాగే బరువు తగ్గేందుకు తక్కువ కేలరీల ఆహారం తీసుకునేవారు కూడా మోతాదును నియంత్రించాలి. చెట్టు గింజలకు అలెర్జీ ఉన్నవారు బాదాన్ని పూర్తిగా దూరంగా ఉంచాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. బాదం ఆరోగ్యకరమైనదే అయినప్పటికీ అధికంగా తీసుకుంటే సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. రోజువారీ మొత్తం కేలరీలను తగ్గించకుండా ఎక్కువ మోతాదులో బాదం తింటే బరువు పెరిగే ప్రమాదం ఉంటుంది. అలాగే ఒక్కసారిగా ఎక్కువ బాదం తినడం ప్రారంభిస్తే ఫైబర్ అధికంగా ఉండటం వల్ల కడుపు ఉబ్బరం, జీర్ణకోశ అసౌకర్యం, గ్యాస్ వంటి సమస్యలు వస్తాయి. అందువల్ల బాదం మోతాదును క్రమంగా పెంచడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. సమయం ఏది..?బాదంను తినడానికి ప్రత్యేకంగా ఒక సమయం లేదని నిపుణులు చెబుతున్నారు. ఉదయం అల్పాహారంతో, మధ్యాహ్నానికి ముందు లేదా సాయంత్రం చిరుతిండిగా, భోజనానికి ముందు కూడా తీసుకోవచ్చు. ముఖ్యంగా భోజనానికి ముందు లేదా చిరుతిండిగా బాదం తింటే ఆకలి తగ్గి, ఎక్కువగా తినకుండా ఉండటానికి సహాయపడుతుంది. అలాగే రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉండేందుకు కూడా దోహదపడుతుంది. బిస్కెట్లు, స్వీట్లు, నమకీన్ వంటి అనారోగ్యకరమైన చిరుతిండ్లకు బదులుగా బాదాన్ని తీసుకోవడం మరింత ఆరోగ్యకరమైన ఎంపిక అని నిపుణులు సూచిస్తున్నారు.

# రూ. 521 కోట్లతో కాజీపేట రైల్వే హబ్.. త్వరలోనే ఇంటర్‌సిటీ కోచ్‌ల కోసం ఐసీఎఫ్ టెండర్లు



**హైదరాబాద్ :** ముంబై, ఢిల్లీ, చెన్నై, బెంగళూరు వంటి దేశ ంలోని ప్రధాన నగరాల మధ్య నడిచే నెక్స్ట్ జనరే షన్ అత్యాధునిక ఇంటర్‌సిటీ ప్యాసింజర్ రైళ్లు త్వరలోనే తెలంగాణ రాష్ట్రం నుంచి పట్టాలెక్క బోతున్నాయి. ఇందుకు సంబ ంధించి చారిత్రాత్మక రైల్వే ఉత్పాదక కేంద్రంగా మారేందుకు కాజీపేట రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ సర్వసిద్ధమవుతోంది. కాజీపేట కర్మాగారంలో సరికొత్త ఇంటర్‌సిటీ కోచ్‌ల తయారీ కోసం చెన్నైకి చెందిన ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ త్వరలోనే అంతర్జాతీయ టెండర్లను పిలవనుం ది. దాదాపు రూ. 521 కోట్ల భారీ అంచనా వ్యయంతో అత్యాధునిక సాంకేతికతతో నిర్మితవ ంవుతున్న ఈ భారీ రైల్వే ఉత్పాదక కేంద్రం పనులు చివరి దశకు చేరుకున్నాయి. రానున్న కొద్ది నెలల్లోనే ఈ కర్మాగార నిర్మాణ పనులు పూర్తిగా పూర్తి కానున్నాయి. గరిష్ఠంగా గంటకు 130 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించేలా రూపొందించిన ఈ ఆధునిక రైళ్లను.. ప్రధానంగా 300 కిలోమీటర్ల లోపు ఉండే స్వల్ప, మధ్యస్థ దూర ప్రయాణాల కోసం ఉపయోగించనున్నారు. ఇవి పొరుగున ఉన్న పట్టణాలు, నగరాల మధ్య అత్యంత వేగవంత మైన, సౌకర్యవంతమైన కనెక్టివిటీని అందిస్తాం ుు. రాబోయే ఐదేళ్ల కాలంలో కాజీపేట కేంద్రం గా దాదాపు 200 ఇంటర్‌సిటీ రైల్‌సెట్లను తయారు చేయాలని భారతీయ రైల్వే శాఖ లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. ఇక్కడ వాణిజ్యప రమైన ఉత్పత్తి ప్రారంభమైన తర్వాత.. తదుపరి తరం ప్రయాణికుల రోలింగ్ స్టాక్ తయారీలో ఈ తెలంగాణ ఫ్యాక్టరీ దేశంలోనే అతిపెద్ద హబ్‌లలో ఒకటిగా అవతరించనుంది. కాజీపేట రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌లో ఇప్పటికే 95 శాతం నిర్మాణ పనులు విజయవంతంగా పూర్తయ్యాయని, ఈ ఏడాది చివరి నాటికి ఇక్కడ ఉత్పత్తి ప్రారంభమయ్యే అవకాశం ఉందని దక్షిణ మధ్య రైల్వే ఉన్నతాధికారులు తెలిపారు. అంతేకాకుండా.. ఈ కర్మాగారంలోనే వందే భారత్ కోచ్‌లతో పాటు అన్ని రకాల ఆధునిక ప్రయాణికుల రైళ్లను తయారు చేసేందుకు వీలుగా ఫ్లెక్సిబుల్ డిజైన్‌ను రూపొందించినట్లు ఆయన వివరించారు. రోజూ ప్రయాణించే ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారవేత్తల అవసరాలను తీర్చేలా, తక్కువ ఖర్చుతో కూడిన షటిల్ సర్వీసులుగా ఈ ట్రైన్లను రైల్వే శాఖ ప్రవేశపెట్టనుంది. ఈ రైళ్లలో ప్రయాణికుల కోసం అనేక రకాల అత్యాధునిక సదుపాయాలు కల్పించనున్నారు. ప్రతి రైలులో మొత్తం 20 కోచ్‌లు ఉంటాయి. వీటిలో ఆటోమేటిక్ ప్లగ్ డోర్లు, మెరుగైన వెంటిలేషన్ సిస్టమ్‌లు, ప్రమాదాల తీవ్రతను తట్టుకునేలా క్రాష్‌వర్తీ కోచ్ డిజైన్‌ను అమర్చనున్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం ప్రతి కోచ్‌కు ఇరువైపులా రెండేసి చొప్పున బయో–టాయిలెట్లను ఏర్పాటు చేయనున్నారు. ఈ కర్మాగారం ద్వారా స్థానికంగా దాదాపు 3 వేల మందికి పైగా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

## ఇంకా దొరకని షాబాద్ నిందితుడి ఆచూకీ.. గాలిస్తున్న 12 బృందాలు




**రంగారెడ్డి జిల్లా, జులై 12 :** రంగారెడ్డి జిల్లా షాబాద్‌లో ఆరుగురిని అత్యంత దారుణంగా హత్య చేసిన నిందితుడు రాజ్‌కుమార్ ఇంకా దొరకలేదు. అతని ఆచూకీ కోసం 12 బృందాలు ఏర్పాటు చేసి పోలీసులు గాలిస్తున్నా రు. ఇప్పటివరకు రాజ్‌కుమార్ జాడ చిక్కలేదు. చేగూరు వద్ద తన కారును వదిలేసి తిమ్మాపూర్ రైల్వే ట్రాక్ మీదకు రాజ్‌కుమార్ వెళ్లాడు. ఎదురుగా ఓ రైలు వస్తున్న సమయ ంలో అతను తిరిగి కిందకు దిగాడు. ఆత్మ హత్యకు ధైర్యం చాలక పోవడంతో నిందితుడు తిరిగి కిందకు దిగినట్లు పోలీసులు తెలిపారు. అక్కడ నుంచి ఎక్కడికి వెళ్లాడన్నది సస్పెన్స్‌గా మారిందని పోలీసులు చెబుతున్నారు. చేగురు వద్ద తన కారులో డీజిల్ అయిపోవడంతో అక్కడే వదిలేసి వెళ్లిపోయాడు. ఇప్పటికే తిమ్మాపూర్ రైల్వేస్టేషన్‌తో పాటు వివిధ రైల్వేస్టేషన్లలోని సీసీటీవీ ఫుటేజ్‌ను పోలీసులు పరిశీలించారు. బెంగళూరు హైవేతో పాటు శ్రీశైలం, ఇతర రాష్ట్రాల్లో కూడా అతని కోసం గాలింపు చర్యలు చేపట్టారు. నిందితుడి దగ్గర సుమారుగా డజనుకుపైగా సిమ్ కార్డులు, మూడు ఫోన్లు ఉన్నాయని పోలీసులు తెలిపారు. అవేమీ రాజ్‌కుమార్ వాడట్లేదని పోలీసుల విచారణలో వెల్లడైంది.

## హైదరాబాద్‌లో ఈగల్ ఫోర్స్ మెగా ఆపరేషన్

EAGLE FORCE
TELANGANA
ELITE ACTION GROUP
FOR DRUG LAW ENFORCEMENT

**హైదరాబాద్, జులై 12 :** హైదరాబాద్‌లో ఈగల్ ఫోర్స్ అధికారులు (ఆదివారం) మెగా ఆపరేషన్ నిర్వహించారు. ఓ బస్సులో గుట్టుగా గంజాయి స్మగ్లింగ్ చేస్తున్న ముఠా గుట్టురట్టు చేశారు. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సునే డ్రగ్స్ రవాణాకు స్మగ్లర్లు వినియోగించారు. డ్రైవర్, కండక్టర్, హెల్పర్ కుమ్మక్కై గంజాయి అక్రమ రవాణా చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఒడిశాలో గంజాయి లోడ్ చేసి హైదరాబాద్‌కు బస్సు సిబ్బంది తీసుకువచ్చారు. కమీషన్ కోసం డ్రగ్స్ రవాణాకు డ్రైవర్, కండక్టర్, హెల్పర్ ఒప్పుకున్నట్లు ఈగల్ అధికారుల దర్యాప్తులో తేలింది. ఒడిశా నుంచి హైదరాబాద్‌కు 41 కిలోల గంజాయి రవాణా చేసినట్లు ఈగల్ అధికారులు తెలిపారు. డెలివరీకి ముందే అధికారులు మెరుపు దాడి చేశారు. డ్రైవర్, కండక్టర్, హెల్పర్ కలిసి గంజాయి అక్రమ రవాణా చేస్తున్నట్లు అధికారుల విచారణలో వెల్లడైంది. నిందితుల నుంచి రూ. 20.5 లక్షల విలువైన గంజాయి స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ రవాణా చేసిన బాబా భోలానాథ్ ట్రావెల్స్ బస్సును సీజ్ చేశారు. పట్టుబడ్డ నిందితుల నుంచి నాలుగు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్ రిసీ వర్‌తో పాటు మరో నిందితుడు పరారీలో ఉన్నాడు. ప్రస్తుతం ముగ్గురు స్మగ్లర్లను అరెస్ట్ చేశారు. ప్రైవేట్ ట్రావెల్స్‌ను డ్రగ్స్ మాఫియా అడ్డాగా పలు ముఠాలు మారుస్తున్నట్లు ఈగల్ అధికారులు పేర్కొన్నారు.

# షాబాద్ ఆరు హత్యల కేసు.. ఉన్మాది రాజ్ కుమార్ ఆత్మహత్య చేసుకున్నాడా..?




**రంగారెడ్డి జిల్లా:** షాబాద్‌ను వణికించిన ఆరుగురి వరుస హత్యల కేసులో నిందితుడు రాజ్‌కుమార్ ఆచూకీపై సస్పెన్స్ ఇంకా వీడలేదు. ఘోర హత్యాకాండకు పాల్పడిన అనంతరం నిందితుడు పరారవగా, అతడిని పట్టుకునేందుకు పోలీసులు దాదాపు 10 ప్రత్యేక బృందాలను రంగంలోకి దించి గాలింపు చర్యలను ముమ్మరం చేశారు. హత్యలు చేసిన తర్వాత రాజ్‌కుమార్ తన తండ్రికి ఫోన్ చేసి తాను చనిపోతానని చెప్పినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. అయితే, నందిగామ సమీపంలో అతడి కారును స్వాధీనం చేసుకున్న పోలీసులు, మొబైల్ లొకేషన్ కూడా అక్కడే నిలిచిపోయినట్లు గుర్తించారు. కారును అక్కడే వదిలివేసిన రాజ్‌కుమార్ నందిగామ రైల్వే స్టేషన్ వైపు వెళ్లినట్లు సీసీటీవీ ఫుటేజ్ ద్వారా నిర్ధారణ అయింది. ప్రస్తుతం రైల్వే స్టేషన్‌లోని సీసీటీవీ దృశ్యాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్న పోలీసులు.. అతడు ఆత్మహత్య చేసుకోలేదని, తప్పించుకోవడానికి రైలు ఎక్కి పారిపోయాడనే స్పష్టతకు వచ్చారు. గతంలో బాలికను వేధించిన కేసులో పోక్సో చట్టం కింద అరెస్ట్ అయిన రాజ్‌కుమార్.. జైలు నుండి విడుదలయ్యాక కక్ష పెంచుకున్నాడు. శనివారం నేరుగా ఆ బాలిక ఇంటికి వెళ్లి ఆమెతో పాటు ఆమె తల్లి, నానమ్మలను అత్యంత దారుణంగా నరికి చంపాడు. అంతటితో ఆగకుండా.. భార్య, ఇద్దరు పిల్లలను సైతం దారుణంగా హతమార్చాడు. ఒకేసారి ఆరుగురిని పొట్టనబెట్టుకున్న ఈ దారుణ ఘటన తీవ్ర సంచలనం సృష్టించింది. కాగా, నిందితుడి నుంచి ప్రాణభయం ఉందని బాధితులు అనేకసార్లు మొరపెట్టుకున్నా స్థానిక పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే ఈ ఘోరం జరిగిందని మృతుల కుటుంబ సభ్యులు, స్థానికులు తీవ్ర ఆందోళనకు దిగారు. బాధితుల ఫిర్యాదులపై అలసత్వం వహించినందుకు గానూ షాబాద్ ఎస్సై రమేశ్‌ను ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి తక్షణమే సస్పెండ్ చేస్తూ శనివారం ఆదేశాలు జారీ చేశారు. నిందితుడు రాజ్‌కుమార్ గత ఏడాది కాలంగా సదరు మైనర్ బాలికను తీవ్రంగా వేధిస్తుండటంతో.. వారి కుటుంబం తమ రక్షణ కోసం ఇంటి ముందు సీసీ కెమెరాలను కూడా ఏర్పాటు చేసుకుంది. మే 16న బాలిక తల్లి ఫిర్యాదుతో పోక్సో కేసు నమోదు కాగా.. నిందితుడు అజ్ఞాతంలోకి వెళ్లాడు. జూన్ 12న ముందస్తు బెయిల్ వచ్చే వరకు పోలీసులు అతడిని పట్టించుకోలేదని ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల జైలు నుండి వచ్చాక 'మీ అంతు చూస్తా' అని రాజ్‌కుమార్ బెదిరించగా.. ఆ విషయాన్ని కేసు దర్యాప్తు అధికారి అయిన ఎస్సై రమేశ్ దృష్టికి తీసుకెళ్లినా.. అతడే భయపడుతున్నాడు.. మీరేం కంగారు పడొద్దు అని తేలిగ్గా తీసిపడేశారని బాధితులు కన్నీరు మున్నీరవుతున్నారు. పోలీసుల ఉద్దేశపూర్వక నిర్లక్ష్యం కారణంగానే ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురితో పాటు నిందితుడి కుటుంబం కూడా బలవ్వాల్సి వచ్చిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# సిరిసిల్లలో జానకమ్మ బాల్యం - మానేరు వాగులో ఆటలు, పాటలు





**రాజన్న సిరిసిల్ల జిల్లా :** వాసులు గర్వంగా చెప్పుకొనేలా ఎస్ జానకి బాల్యం సిరిసిల్లతో ముడి పడి ఉంది. ఆమె చిన్నతనంలో 6 ఏళ్ల పాటు పట్టణంలో ఉన్నారు. జానకి తండ్రి శ్రీరామ మూర్తి తెలుగు ఉపాధ్యాయుడిగా, ఆయుర్వేద వైద్యుడిగా సేవలందించారు. ఆ సమయంలో వారు వేంకటేశ్వర ఆలయం సమీపంలో తిమ్మయ్యగారి బంగ్లాలో అద్దెకు ఉండేవారు. అక్కడ ఉన్నన్ని రోజులు స్థానిక నేత కుటుంబాలతో సన్నిహితంగా మెలిగేవారు. చుట్టు పక్కల వారితో కలిసి మానేరు వాగులో పాటలు పాడుతూ, ఆటలు ఆడుకున్న సందర్భాలను జానకి పలుమార్లు, పలు వేదికలపై గుర్తు చేసుకున్నారు. అంతేకాదు వేములవాడకు ఎడ్ల బండిపై వెళ్లి సినిమాలు చూసివచ్చినట్లు చెప్పేవారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి సన్నిధిలోనూ పలు సందర్భాల్లో పాటలు పాడినట్లు తెలిపారు. సినీ రంగంలో విశేష గుర్తింపు పొందిన తర్వాత కూడా ఆమె వేములవాడను సందర్శించారు. స్వ స్థలం ఏపీ : ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లా రేపల్లె తాలూకా పల్లపట్లలో 1938 ఏప్రిల్ 23న జానకి జన్మించారు. ఆమె కుటుంబానికి సంగీత నేపథ్యం లేదు. కేవలం ఆసక్తితోనే తన చిన్నాన్న సూచనతో సంగీత పాఠాలు నేర్చుకున్నారు జానకి. 19 ఏళ్ల వయసులో తమిళ చిత్రం 'విధియిన్ విలయట్టు' చిత్రంలో టి. చలపతిరావు సంగీతంలో గాయనిగా రంగ ప్రవేశం చేశారు. 2017లో ఇకపై పాటలు పాడబోనని అధికారికంగా ప్రకటించే నాటికి మొత్తం 48 వేల గీతాలను పాడారు. భారతీయ భాషలే కాకుండా జపనీస్, జర్మన్, ఆంగ్ల, ఫ్రెంచ్, సింహళ భాషల్లోనూ పాటలు పాడిన ఘనత జానకికే సొంతం. అవార్డులు రావడానికి కారణం ఆయనే : జానకి పాటలంటే ఆమె భర్త వి. రామ్‌ప్రసాద్‌కు అంతులేని విశ్వాసం. 1956లో జానకితో వివాహానికి ముందే ఏవీఎం స్టూడియోకు వస్తూ వెళ్తుండే రామ్‌ప్రసాద్, జానకిపై తొలి చూపులోనే మనసు పారేసుకున్నారట. తన తండ్రితో చెప్పి జానకికి ఏవీఎం స్టూడియోలో మంచి అవకాశాలు దక్కేలా చేసిన రామ్‌ప్రసాద్, ఆపై ఆమె సినీ ప్రయాణానికి ఓ చుక్కానిలా మారారు. జానకి పాడే ప్రతి పాటను దగ్గరుండి పరిశీలించేవారు. స్టూడియోల్లోనూ వెంటే ఉంటూ సలహాలిచ్చేవారు. నేను ప్రస్తుతం ఇన్నేసి అవార్డులు పొందానంటే అందుకు రాము చూపిన శ్రద్ధే కారణమని తన భర్త గురించి జానకి చెప్పేవారు. పాటల్లో మిమిక్రీ చేసిన ఘనత జానకికే సొంతం. పసిబాలుడు మొదలుకుని మధ్య వయసు, పండు ముసలి గొంతుకలను కూడా తన స్వరంతో పలికించగలిగిన జానకి దక్షిణ భారత గానకోకిలగా ఖ్యాతి గడించారు. నైటింగేల్ ఆఫ్ సౌత్ సినిమా : 2013లో తనకొచ్చిన వార్తలో నిలిచారు. ఈ అవార్డుల్లో దక్షిణ భారత భారతీయ చిత్ర పరిశ్రమ 'నైటింగేల్ ఆఫ్ సౌత్ సినిమా 'అని పిలిచినా జానకి అన్ని అంటే పద్మభూషణ్ అవార్డు వచ్చిన నాడే 'నేను పద్మభూషణ్' ఏంటని భారత ప్రభుత్వాన్ని నేరుగా ప్రశ్నించారు. బహుశా ఉత్తర భారతదేశంలో పుట్టి ఉంటే ఎప్పుడో భారతరత్న అయి ఉండేదానినంటూ తన ప్రతిభపై అంతులేని విశ్వాసాన్ని ప్రదర్శించారు.

## ప్రాజెక్టులపై చిత్తశుద్ధి ఉంటే చర్చకు సిద్ధమా



**హైదరాబాద్ :** కాళేశ్వరం ప్రాజెక్టుపై ముఖ్య మంత్రి, మంత్రులు అవగాహన లేకుండా మూ ర్ఖంగా మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ నాయ కుడు, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ఆరోపిం చారు. తెలంగాణ భవన్‌లో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. కన్నెపల్లి పంపు( హౌస్ నుంచి నీళు వదిలితే రాష్ట్రాన్ని కరువు బారి నుంచి కాపాడుకోవచ్చని హితవు పలికారు. ప్రాజెక్టులపై, రైతులపై చిత్తశుద్ధి ఉంటే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చర్చకు సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. గంధమళ్ళ, బస్వాపూర్ నుంచి మొదలుపెట్టి కొండపోచమ్మ, మల్లన్న సాగర్, అప్పర్ మానేర్, మిడ్ మానేర్, అన్నపూర్ణ, రంగనాయక్ సాగర్, సుందిళ్ల, ఎస్సారెస్పీ, అన్నారం బ్యారేజీ నీళ్లు మొత్తం తీసుకుపోయి గోదావరిలో ఒక్కదగ్గర పోసినా కూడా భద్రాచలానికి ఏమీ కాదని పేర్కొన్నారు. నీటిని స్టోరేజీ చేస్తే భద్రాచలం మునిగిపోతుందని చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వాదనలను తిప్పికొట్టారు. ఇప్పటికైనా జ్ఞానం తెచ్చుకొని వెంటనే కన్నెపల్లి పంప్ హౌస్ ప్రారంభించాలని సూచించారు. సూపర్ ఎల్ నినో ప్రభావంతో రానున్న రెండు సంవత్సరాల వరకు తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు ఎదురయ్యే అవకాశముండడంతో రిటైర్డ్ ఇంజనీర్లు కన్నెపల్లి పంపు హౌజ్ నుంచి నీళ్లు విడుదల చేయవచ్చని సలహాలిస్తే వారిని జైలులో వేస్తానని అనడం శోచనీయమని పేర్కొన్నారు.

## యాదగిరిగుట్టలో భక్తుల కోలాహలం.



**యాదగిరిగుట్ట, జూలై12 :** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో భక్తుల కోలాహలం నెలకొన్నది. ఆదివారం సెలవు దినంతోపాటు వరుస సెలవులు రావడంతో స్వామివారిని దర్శించుకు నేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. ధర్మ దర్శనానికి మూడు గంటల సమయం పడుతుందని భక్తులు తెలిపారు. స్వామివారి నిత్యపూజలు కొనసాగుతున్నాయి. స్వామి వారి కల్యాణ ఉత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కొండపైకి వాహనాలు అధిక సంఖ్యలో రావడంతో కొండ కిందే వాహనాలను నిలిపివేశారు.

# సీఎం వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్ఎస్ మహాధర్నా



**కోదాడ :** రాష్ట్రంలో అత్యున్నత సీఎం పదవుల్లో ఉండి జుగుప్సకర వ్యాఖ్యలు చేస్తున్న రేవంత్ రెడ్డి ని తక్షణమే బర్తరఫ్ చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ ఆదివారం కోదాడ బస్టాండ్ ఎదుట ప్రధాన రహదారిపై మహాధర్నా నిర్వహించారు. రేవంత్ హఠావో.. తెలంగాణ బచావో అంటూ నినాదాలు చేశారుఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ 14 సంవత్సరాలు అలుపెరగని పోరాటం చేసి సబ్బండ వర్గాలను ఏకం చేసి రాష్ట్రాన్ని సాధించిన మహానేత కేసీఆర్ ను, ఉద్యమ నేతలు హరీష్ రావు, కేటీఆర్‌ను దుర్భాషలాడిన రేవంత్ రెడ్డి నాలుక కోసి కారం పెడితేనే పాప పరిహారం అవుతుదని స్పష్టం చేశారు. రాష్ట్రం అన్ని రంగాలలో అధోగతిపాలై కుక్కలు చింపిన విస్తరిలా తయారైందని అన్నారు. ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక ఇదేమిటని ప్రశ్నించిన ప్రతి వర్గాన్ని వీధి రౌడీలా బెదిరిస్తున్నారని విమర్శించారు. వర్షాభావంతో సాగు నీరు అందనీ పరిస్థితిలో అన్నదాతలు గగ్గోలు పెడుతుంటే కాళేశ్వరంలో నీరు ఉన్నా అందించని సైకో ముఖ్యమంత్రని విమర్శించారు. కరువు నేపథ్యంలో కాళేశ్వరం నుంచి సాగునీరు విడుదల చేయవచ్చని విశ్రాంత ఇంజనీర్ల సంఘం బాధ్యులు స్పష్టం చేస్తే వారిని బొక్కలో వేయాలని, థర్డ్ డిగ్రీ ట్రీట్మెంట్ ఇవ్వాలని ముఖ్యమంత్రి మతిభ్రమించి మాట్లాడుతున్నారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రాష్ట్రంలో పోలీసుల ఇష్ట రాజ్యం నడుస్తుందని, శాంతిభద్రతలు కరువయ్యాయని ఆరోపించారు. ముఖ్యమంత్రిగా కేసీఆర్ సాగునీరు అందించి కోటి ఎకరాలను సస్యశ్యామలం చేస్తే, నేడు రైతుల ద్రోహి రేవంత్ రెడ్డి నీటిని సముద్రం పాలు చేస్తున్నారని మండిపడ్డారు. అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు ఉద్యమ నేత కేసీఆర్ కు క్షమాపణ చెప్పకపోతే తెలంగాణ, ఆంధ్ర సరిహద్దు కోదాడ నుంచే ఉద్యమాన్ని షురూచేస్తామన్నారు. ఈ ధర్నాలో మండల పట్టణ బాధ్యులు రమేష్, అజయ్ కుమార్, ప్రదీప్, శివాజీ, రామాచారి తాళ్లూరు శ్రీను, నర్సిరెడ్డి, ఆంజనేయులు, శీల సైదులు, ఏలూరు వెంకటేశ్వర్లు, యుగంధర్ రెడ్డి, అప్పారావు, ఎస్.కె నయీమ్, చీమ నరేష్, తుమ్మలపల్లి భాస్కర్, కరీముల్లా బాబా, అబ్బు ఉపేందర్ గౌడ్, చలిగంటి వెంకట్, భాగ్యమ్మ, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజధాని అమరావతిపై గొడ్డలి పార్టీ విష ప్రచారం చేస్తోంది



**అమరావతి:** రాజధాని అమరావతి అభివృద్ధిని అడ్డుకునేందుకు వైసీపీ (గొడ్డలి పార్టీ) ఇప్పటికీ కుట్రలు కొనసాగిస్తోందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు నక్కా ఆనందబాబు ఆరోపించారు. రాజధాని అభివృద్ధికి 99.5 శాతం మంది రైతులు భూములు స్వచ్ఛందంగా ఇచ్చారని, భూములు ఇవ్వని అరశాతం మంది రైతులను అడ్డం పెట్టుకుని అమరావతిపై విష ప్రచారం చేస్తోందని విమర్శించారు. ఈ సందర్భంగా సీఆర్డీఏ సీడ్ యాక్సెస్ రోడ్ నిర్మాణం, భూసేకరణ వంటి అంశాలపై మీడియా సమావేశంలో నక్కా ఆనంద బాబు పలు వాస్తవాలను తెలియజేశారు. ఈ సందర్భంగా నక్కా ఆనంద బాబు మాట్లాడుతూ.. సీఆర్డీఏ చేపట్టిన ఈ-3 సీడ్ యాక్సెస్ రోడ్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియ పూర్తిగా నిబంధనల ప్రకారమే జరిగిందని స్పష్టం చేశారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేయాలనే ఉద్దేశంతోనే వైసీపీ వ్యవహరిస్తోందని ఆనంద బాబు పేర్కొన్నారు. 2014 నుంచి 2019 వరకు అమరావతి అభివృద్ధిని అడ్డుకునేందుకు తప్పుడు ఆరోపణలు, ఫిర్యాదులు చేసిన గొడ్డలి పార్టీ.. 2019 నుంచి 2024 వరకు మూడు రాజధానుల పేరుతో రాజధానిని పూర్తిగా నిర్వీర్యం చేసిందని ఆగ్రహించారు. రాష్ట్ర ప్రజలు తగిన గుణపాఠం చెప్పడంతో ఆ పార్టీ 11 అసెంబ్లీ స్థానాలకు పరిమితమైందని, కూటమి ప్రభుత్వం అమరావతే రాష్ట్ర రాజధాని అని పార్లమెంటులో స్పష్టం చేసినా వైసీపీ వైఖరిలో మార్పు రాలేదని అన్నారు.

# రూ.790 కోట్లతో మడకశిర బ్రాంచ్ కెనాల్ విస్తరణ పనులకు శ్రీకారం

**సత్యసాయి జిల్లా:** హిందూపురం, పెనుగొండ, మడకశిర నియోజకవర్గాల రైతులకు ఎంతో కీలకమైన మడకశిర బ్రాంచ్ కెనాల్ విస్తరణ పనులకు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణతో కలిసి శంకుస్థాపన చేశారు. రూ.790 కోట్ల వ్యయంతో చేపడుతున్న ఈ పనులు పూర్తయితే ఈ ప్రాంత రైతులకు సాగునీటి సమస్యలు గణనీయంగా తగ్గనున్నాయని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ.. మడకశిర బ్రాంచ్ కెనాల్ హిందూపురం, పెనుగొండ, మడకశిర నియోజకవర్గాల రైతులకు వరప్రదాయినిగా మారనుందని చెప్పారు. ఎమ్మెల్యే బాలకృష్ణ ప్రత్యేక కృషి వల్లే ఈ ప్రాజెక్టుకు నిధులు మంజూరై, నేడు పనులు ప్రారంభించే అవకాశం కలిగిందని పేర్కొన్నారు. రాయలసీ



మ అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. 2014--19 మధ్య తమ ప్రభుత్వం రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.12 వేల కోట్లు ఖర్చు చేసిందని గుర్తుచేశారు. అయితే గత వైసీపీ ప్రభుత్వం కేవలం రూ.2 వేల కోట్లు మాత్రమే కేటాయించి రాయలసీమకు అన్యాయం చేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే రాష్ట్రవ్యాప్తం గా సాగునీటి రంగంలో రూ.25 వేల కోట్లు ఖర్చు చేశామని, అందులో రాయలసీమకే రూ.12,900 కోట్లు, అంటే మొత్తం వ్యయంలో 51 శాతం నిధులు కేటాయించినట్లు వెల్లడిం చారు. హంద్రీ--నీవా కాలువ పనులను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఆరోపించిన మం త్రి, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే రూ.3,800 కోట్లు వెచ్చించి 728 కిలోమీటర్ల దూరంలోని కుప్పం వరకు కృష్ణా జలాలను తీసుకెళ్లిన ఘనత తమ ప్రభుత్వానిదేనని అన్నారు. కృష్ణా జలాలను తీసుకెళ్లిన ఘనత తమ ప్రభు రాయలసీమను అభివృద్ధి పథంలో నడిపించేందుకు గతంలో ఎన్టీఆర్, ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

# విశాఖలో భూప్రకంపనలు రిక్టర్ స్కేల్‌పై 4.5 తీవ్రత నమోదు

**విశాఖ:** ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో (ఆదివారం) తెల్లవారుజామున 4.5 తీవ్రతతో భూకఒపం సంభవించింది. నగరంలోని పలు ప్రాంతాల్లో భూమి కంపించడంతో ప్రజలు భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. కాకినాడకు 225 కి.మీ దూరంలో బంగాళాఖాతంలో 10 కి.మీ లోతులో భూకంప కేంద్రాన్ని అధికారులు గుర్తించారు. సాగర నగరం విశాఖలో ఒక్కసారిగా అలజడి, ఈ తెల్లవారుజామున జనం బయటకు పరుగులు తీశారు. భూ ప్రకంపనలు వణుకు పుట్టించాయి. ఇంట్లో అప్పుడప్పుడే నిద్ర నుంచి లేస్తున్న వారు కొందరు, వాకింగ్ కోసం బయటకు వెళ్లిన వారు మరి కొంతమంది భయభ్రాంతులకు గురయ్యారు. రాష్ట్ర తీరప్రాంతంలో ఈ తెల్లవారుజామున భూప్రకంపనలు చోటుచేసుకున్నాయి. బంగాళాఖాతంలో భూకంపం కారణంగా విశాఖ నగరంతో పాటు పరిసర ప్రాంతాల్లో భూమి కొన్ని సెకన్ల పాటు కంపించింది. భూకంపం తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 4.5గా నమోదైంది. నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ




నివేదిక ప్రకారం, ఈ తెల్లవారుజామున 5 గంటల 6 గంటల సమయంలో బంగాళాఖాతంలో భూకంపం సంభవించింది. కాకినాడకు తూర్పు దిక్కున సుమారు 225 కిలోమీటర్ల దూరంలో, సముద్ర గర్భంలో 10 కిలోమీటర్ల లోతున భూకంప కేంద్రం ఉన్నట్లు శాస్త్రవేత్తలు నిర్ధారించారు. భూకంప ప్రభావంతో విశాఖలోని , అప్పుఘర్, పెద్దవాల్తేరు, గాజువార, ఆరిలోవ, మంగళపాలెం సహా పలు ప్రాంతాల్లో సూమారు 7 సెకన్ల పాటు భూమి స్వల్పంగా కంపించింది. అయితే భూ ప్రకంపనలతో ఎక్కడా ఎలాంటి నష్టం సంభవించలేదు. దీంతో పీల్చుకున్నారు. బంగాళాఖాతంలో భూకంపం - విశాఖ, కాకినాడ తీర ప్రాంతాల్లో ప్రకంపనలు తెల్లవారుజామున 5:06 గంటల సమయంలో సుమారు 7 సెకన్ల పాటు కంపించిన భూమిరిక్టర్ స్కేలుపై 4.5 తీవ్రతగా నమదు చేసిన నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీకా కినాడకు తూర్పున 225 కిలోమీటర్ల దూరంలో, 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం గుర్తింపువిశాఖలోని అప్పుఘర్, పెదవాల్తేరు, గాజువాక, ఆరిలోవ, మంగళపాలెం ప్రాంతాల్లో ప్రకంపనలుభూకంపం రాకకు కారణం ఇదే : మనం నివసిస్తున్న భూమి మూడు పొరలుగా ఉంటుంది. పై పొరను భూ పటలం (), లోపలి పొర భూ కేంద్రం , ఈ రెమనం నివసిస్తున్న భూమి మూడు పొరలుగా ఒడింటి మధ్య పొరను భూ ప్రావారం () అంటారు. భూ పటలం మనకు కనిపించే భూమి పై పొర. ఇది ఇది రాళ్లు, నేలలతో కూడి ఉంటుంది. భూ ప్రావారం వేడి, దట్టమైన రాతితో కూడి ఉంటుంది. ఇది ఎక్కువ మందంగా ఉంటుంది. ఇక భూ కేంద్రం ఇది ఇనుము, నికెల్ లోహాలతో ఉంటుంది. భూ పటలంలోని టెక్టోనిక్ ప్లేట్లు నిరంతరం కదులుతూ ఒకదానితో ఒకటి ఢీకొంటాయి. అలా ఢీకొట్టడం వల్ల విడుదలైన శక్తి ఉపరితలంపై ప్రకంపనలు సృష్టిస్తుంది. భూకంపాల రాకకు ఇదే కారణం.

# బీసీ విద్యార్థుల విద్యకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోంది



**వత్సవాయి/ఎన్టీఆర్ జిల్లా, జులై 12 :** బీసీ విద్యార్థుల విద్యకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని ఏపీ మంత్రి సవిత వ్యాఖ్యానించారు. సన్నబియ్యంతో రుచికరమైన భోజనం అందిస్తున్నామని పేర్కొన్నారు. డైట్ ఛార్జీల బిల్లులు 10 శాతం పెంచబోతున్నామని తెలిపారు. బీసీ బిడ్డలకు రుచికరమైన, కడుపు నిండేలా భోజనం అందిస్తున్నామని చెప్పుకొచ్చారు. బీసీ విద్యార్థులు అత్యున్నత స్థానాల్లో నిలవాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమని ఉద్ఘాటించారు. (ఆదివారం) వత్సవాయి మండల కేంద్రంలో మంత్రి సవిత పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వత్సవాయి ఎంజేపీ గురుకుల పాఠశాలలో పీ-4 విధానంలో రూ.75 లక్షలతో నిర్మించిన డైనింగ్ హాల్, డార్మెటరీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజగోపాల్, మాజీ మంత్రి, కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాటాడారు. సీఎం చంద్రబాబు ఆశయాన్ని కొనసాగిస్తూ. పీ 4 విధానంలో వత్సవాయి ఎంజేపీ స్కూల్‌ను అభివృద్ధి చేసిన ఎన్ఆర్ఐ చిరుమామిళ్ల రాంబాబు దంపతులను అభి మంది దాతలకు స్ఫూర్తిగా నిలిచారని ప్రశంసించారు. దివంగత మాజీ సీఎం నందమూరి తారక రామారావుది అని తెలిపారు.

# ఇంద్రకీలాద్రిపై పోటెత్తిన భక్త జనం



**విజయవాడ, జులై 12 :** ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకునేందుకు (ఆదివారం) భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. సెలవు నేపథ్యంలో ఉదయం 9 గంటల నుంచే ఆలయానికి భక్తుల రద్దీ క్రమంగా పెరిగింది. భక్తులు భారీగా తరలి రావడంతో, సాధారణ భక్తులకు త్వరితగతిన దర్శనం కల్పించేందుకు అధికారులు ఉదయం 10:30 గంటల నుంచి అంతరాలయ దర్శనాలను తాత్కాలికంగా నిలిపివేశారు. అలాగే ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు అన్నిరకాల వీఐపీ దర్శనాలను పూర్తిగా రద్దు చేశారు. దీని వల్ల క్యూ లైన్లలోని సామాన్య భక్తులు అమ్మ వారిని అత్యంత వేగంగా, సులభంగా దర్శిం చుకున్నారు. నూతన నీటి సరఫరా విధానానికి భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని సరికొత్త నీటి సరఫరా విధానాన్ని ఆలయ అధికారులు ఏర్పాటు చేశారు. క్యూ లైన్లలోని భక్తుల వద్దకే నేరుగా సరికొత్త మొబైల్ వాటర్ క్యాన్ల (సంచార నీటి డబ్బాల) ద్వారా చల్లని తాగునీటిని ఆలయ సిబ్బంది అందజేశారు. అలాగే, ఆలయ పరిసరాల్లో నిరంతరాయంగా ఉచిత ప్రసాదం, అన్నదానం విరివిగా పంపిణీ చేశారు.

# విజయవాడలో భారీ అగ్నిప్రమాదం - కాలి బూడిదైన 7 ప్రైవేటు బస్సులు


**విజయవాడ:** నగరంలోని ఆటోనగర్ ప్రాంతంలో ఆదివారం మధ్యాహ్నం భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఓ మెకానిక్ షెడ్డులో ఆకస్మికంగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమా దంలో ఏకంగా ఏడు ప్రైవేటు బస్సులు పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. దటమైన పొగలు కమ్ముకోవడంతో స్థానికులు తీవ్ర భయాం దోళనలకు గురయ్యారు. భారీ ఎత్తున ఆస్తి నష్టం వాటిల్లింది. వెల్డింగ్ చేస్తుండగా ఎగిరిపడి న నిప్పురవ్వలు : ఆటోనగర్‌లోని ఓ మెకానిక్ షెడ్డుకు మరమ్మతుల కోసం పలు బస్సులను తీసుకువచ్చారు. అక్కడ ప్రైవేట్ ట్రావెల్స్‌కు చెందిన చాలా బస్సులను పార్కింగ్ చేసి ఉంచారు. ఆదివారం ఓ బస్సుకు మెకానిక్ వెల్డింగ్ పనులు చేస్తున్నాడు. ఈ క్రమంలోనే ప్రమాదవశాత్తు నిప్పురవ్వలు ఎగిరిపడి మంటలు చెలరేగాయి. పక్క బస్సులకు వ్యాపించిన మంటలు : మొదట ఒక బస్సులో మొదలైన మంటలు వెంటనే పక్కనున్న బస్సులకు వ్యాపించాయి. ఉదయం 11.20 గంటల సమయంలో ఒక్కసారిగా దట్టమైన



పొగలు వ్యాపించాయి. ఆ ప్రాంతమంతా నల్లటి పొగతో నిండిపోయింది. పక్కనే మరికొన్ని బస్సులు పార్కింగ్ చేసి ఉండటంతో మంటలు మరింత వేగంగా వ్యాపించాయి. ఇది గమనించిన స్థానికులు వెంటనే అప్రమత్తమయ్యారు. అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం అందించారు. సాహసం చేసిన స్థానికులు : ప్రమాద సమయంలో షెడ్డు నిండా బస్సులు ఉన్నాయి. అవి ఏవీ కూడా స్టార్టింగ్ కండిషన్‌లో లేవు. మంటలు మరింతగా వ్యాపించకుండా స్థానికులు సాహసం చేశారు. క్రేన్ల సహాయంతో బస్సులను పక్కకు లాగే ప్రయత్నం చేశారు. తమ ప్రాణాలకు తెగించి సుమారు 10 బస్సుల వరకు సురక్షితంగా బయటకు తీశారు. దీంతో మరింత భారీ నష్టం తప్పింది. రంగంలోకి అగ్నిమాపక సిబ్బంది : సమాచారం అందుకున్న వెంటనే ఆటోనగర్, గవర్నర్ పేట, కొత్తపేట ప్రాంతాల నుంచి అగ్నిమాపక సిబ్బంది హుటాహు టిన ఘటనా స్థలానికి చేరుకున్నా రు. ఫైరింజన్లతో మంటలను ఆర్పేందుకు తీవ్రంగా శ్రమించారు. బస్సుల్లో ఫైబర్, రబ్బరు టైర్లు ఎక్కువగా ఉండటంతో మంటలు పదే పదే చెలరేగాయి. సిబ్బంది శ్రమించి ఎట్టకేలకు మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ప్రమాదంలో మొత్తం ఏడు ప్రైవేటు బస్సులు కాలి బూడిదయ్యాయి. లక్షల్లో ఆస్తి నష్టం వాటిల్లింది. అయితే, అదృష్టవశాత్తూ ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని అధికారులు వెల్లడించారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలపై పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఆరా తీస్తున్నారు. "ఉదయం 11.20 సమయంలో దట్టమైన పొగలు వచ్చాయి. అప్పటికే షెడ్డు నిండా బస్సులు ఉన్నాయి. వెంటనే అప్రమత్తమై క్రేన్ సహాయంతో మేం ఎంతవరకు చేయగలమో అంతవరకు ప్రయత్నించాం. బస్సులేవీ స్టార్టింగ్ కండిషన్‌లో లేవు. అయినా సరే కనీసం 10 బస్సుల వరకు మంటలు అంటుకోకుండా సేవ్ చేశాం."-స్థానికులు" సమాచారం అందిన వెంటనే విజయవాడ, కొత్తపేట నుంచి 4 ఫైరింజన్లను ఘటనా స్థలానికి రప్పించాం. ఇక్కడ చాలా బస్సులు పార్కింగ్ చేసి ఉన్నాయి. బస్సుల్లో ఫైబర్, టైర్ రబ్బర్ ఎక్కువగా ఉండటంతో మంటలు మళ్లీ మళ్లీ ఎగసిపడ్డాయి. సిబ్బంది తీవ్రంగా శ్రమించి మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకొచ్చాం.

# ఏపీలో బుల్లెట్ రైలు - అమరావతి హైదరాబాద్ కేవలం 70 నిమిషాలే

**అమరావతి:** బుల్లెట్ రైలులో హైదరాబాద్ నుంచి అమరావతికి 70 నిమిషాల్లోనే చేరుకోవచ్చని కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. బెంగళూరుకు 2.35 గంటలు, పుణెకు 123 నిమిషాలు, చెన్నైకు 3 గంటల్లో చేరుకోవచన్నారు. దేశీయంగా సాంకేతిక రంగం సరికొత్త ఆవిష్కరణలతో దూసుకుపోతోందని, వికసిత భారత్-2047 స్వప్నాన్ని సాకారం చేయడంలో హైదరాబాద్ కీలక పాత్ర పోషిస్తోందని కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, జి. కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ఐటీ, సెమీకండక్టర్లు, ఎలక్ట్రానిక్స్ తయారీ, రైల్వే రంగాలు విప్లవాత్మక పురోగతి సాధిస్తున్నాయని పేర్కొన్నారు. శనివారం హైదరాబాద్‌లో 'వికసిత్ భారత్-2047- సాంకేతికత పాత్ర' అంశంపై ఐటీ పరిశ్రమ వర్గాలతో మంత్రులు ప్రత్యేకంగా భేటీ అయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో అశ్విని వైష్ణవ్ మాట్లాడారు. 'ముంబయి-అహ్మదాబాద్ మధ్య మొదటి బుల్లెట్ రైలు ప్రాజెక్టు నిర్మాణం అత్యంత వేగంగా సాగుతోంది. ప్రధాని మోదీ దేశవ్యాప్తంగా మరో 7 బుల్లెట్ రైలు కారిడార్లను మంజూరు చేశారు. ఇందులో 3 హైదరాబాద్ దక్కించుకుంది. హైదరాబాద్ నుంచి బెంగళూరు, చెన్నై, పుణె నగరాలకు బుల్లెట్ రైళ్లు రాకపోకలు సాగిస్తాయి. హైదరాబాద్ నుంచి అమరావతికి 70 నిమిషాలు, బెంగళూరుకు 2.35 గంటలు, పుణెకు 123



నిమిషాలు, చెన్నైకు 3 గంటల్లోనే చేరుకోవచ్చు. యూపీఏ ప్రభుత్వ హయాంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌కు రైల్వే బడ్జెట్‌లో రూ.880 కోట్లు దక్కాయి' అని వివరించారు. అమరావతి మీదుగానే హైస్పీడ్ రైల్ కారిడార్ : బుల్లెట్ రైళ్లు పరుగులు పెట్టేందుకు నిర్మించనున్న హైదరాబాద్-అమరావతి-చెన్నై హైస్పీడ్ రైల్ కారిడార్ రాజధాని అమరావతి మీదుగానే వెళ్లనుంది. అమరావతికి కొంత దూరంలో రావెల వద్ద అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మించనుండగా దానికి అనుకొని హైస్పీడ్ రైల్ కారిడార్ ఎలైన్‌మెంట్ ఉండాలని కొంతకాలం క్రితం సీఎం చంద్రబాబు సూచించారు. ఈ మేరకు ఫైనల్ లొకేషన్ సర్వే, డీపీఆర్ తయారీకి నేషనల్ హైస్పీడ్ రైల్ కార్పొరేషన్ సిద్ధమైంది. అయితే విమానాశ్రయానికి అనుకొని ఎలైన్‌మెంట్ ఖరారు చేస్తే ఆ కారిడార్ రాజధాని నగరానికి, విజయవాడకు దూరమైపోతుంది. విమానాశ్రయం సమీపం నుంచి గుంటూరు వైపు వెళ్లాల్సి ఉంటుందని గుర్తించారు. దీంతో రాజధాని నగరానికి తొలి ప్రాధాన్యం ఇవ్వాలనే ఉద్దేశంతో మొదట నిర్దేశించినట్లు అమరావతి మీదుగానే కారిడార్ వెళ్లేలా ఫైనల్ లొకేషన్ సర్వే, డీపీఆర్ రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వం తాజాగా సూచించింది. 760.09 కిలోమీటర్లు, 18 స్టేషన్లు : హైదరాబాద్-అమరావతి-చెన్నై కారిడార్ తెలంగాణ, ఏపీ, తమిళనాడుల్లో కలిపి మొత్తం 760.09 కిలోమీటర్లు ఉంటుంది. 18 స్టేషన్లు నిర్మిస్తారు. తెలంగాణలో 180.32 కిలోమీటర్లు కాగా, హైదరాబాద్, శంషాబాద్, భారత్ సిటీ, డ్రైపోర్ట్, హాలియా, వాడపల్లి వద్ద స్టేషన్లు నిర్మిస్తారు. ఏపీలో 518.54 కిలోమీటర్ల కారిడార్ ఉంటుంది. ఇందులో దాచేపల్లి మొదటి స్టేషన్ అవుతుంది. ఆ తర్వాత అమరావతి, గుంటూరు, చీరాల, ఒంగోలు, కావలి, నెల్లూరు, గూడూరు, తిరుపతి స్టేషన్లు నిర్మిస్తారు.

# వైసీపీ అధికార ప్రతినిధి నాగార్జున అరెస్టు.



**గుంటూరు:** వైసీపీ అధికార ప్రతినిధి నాగార్జున యాదవ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. గుంటూరులోని ఆయన నివాసానికి వెళ్లిన పోలీసులు అదుపు లోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు తెలంగాణ పోలీసులం అని కుటుంబసభ్యులకు చెప్పారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే నాగార్జున యాదవ్‌ను పోలీసులు తీసుకెళ్లారు. దీనిపై అడగ్గా.. నల్లపాడు పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇస్తామని పోలీసులు తెలిపారు. కాగా, ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే నాగార్జున యాదవ్‌ను అరెస్టు చేశారని కుటుంబసభ్యులు ఆందోళన చేపట్టారు. ఇటీవల ఓ లైవ్ డిబేట్‌లో నాగార్జున యాదవ్ సీఎం రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. రేవంత్ రెడ్డి ఒక జొమాటో డెలివరీ బాయ్ అని ఎద్దేవా చేశారు. ఆయనకు ఒక ప్రభుత్వ జీవో చదవడం కూడా రాదని.. కనీసం ఎమ్మెల్యేగా కూడా పనికిరాదని విమర్శించారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలోనే నాగార్జున యాదవ్‌ను అరెస్టు చేసి ఉంటారని తెలుస్తోంది.

# జులైలో శుభకార్యాలకు మంచిరోజులివే! - "ఆషాడం" ఆ రోజు నుంచే ప్రారంభం!



: హిందూ పంచాంగం ప్రకారం తెలుగు మాసాలలో "ఆషాఢ" మాసానికి ఒక ప్రతేక స్థానం ఉంది. ఈ మాసంలో శుభకార్యాలు జరగనప్పటికీ దైవారాధనకు ఎంతో విశిష్టమైనదిగా చెబుతారు. ఒకవైపు జప, తపాది ఆధ్యాత్మిక సాధనలకు, మరోవైపు ఆకాశంలో జరిగే అద్భుతమైన ఖగోళ మార్పులకు ఈ మాసం వేదికగా నిలుస్తోంది. పౌర్ణమి రోజు చంద్రుడు "పూర్వాషాఢ" లేదా "ఉత్తరాషాఢ" నక్షత్రంలో ఉండటం వల్ల ఈ మాసానికి ఆ పేరు వచ్చిందని చెబుతున్నారు జ్యోతిష్యులు డాక్టర్ శంకరమంచి శివశాయి శ్రీనివాస్. మరి, అంతటి విశిష్టమైన ఆషాడ మాసం ఎప్పటి నుంచి ప్రారంభమవుతుంది? జులైలో రానున్న పుణ్యతిథులు, శుభ ముహూర్తాల గురించి ఈ స్టోరీలో తెలుసుకుందాం. వర్ష రుతువుకు స్వాగతం పలికే జులై మాసంలో ఆకాశంలో గ్రహాల కదలికలు భూమిపై వాతావరణాన్ని, అలాగే మానవ జీవన విధానాన్ని ప్రభావితం చేస్తాయని చెబుతున్నారు జ్యోతిష్య పండితుడు శంకరమంచి శివశాయి శ్రీనివాస్. ఆధ్యాత్మిక సాధనకు అద్భుత కాలమైన ఈ మాసంలో చోటుచేసుకునే వివిధ సంఘటనల గురించి ఇప్పుడు చూద్దాం. ఈ నెలలోనే వ్యాస పూర్ణిమ జులై 29న వచ్చే 'వ్యాస పూర్ణిమ' కేవలం ఆధ్యాత్మిక పర్వదినం మాత్రమే కాదు, ఖగోళ అద్భుతంగానూ చెప్పుకోవచ్చంటున్నారు జ్యోతిష్యులు శ్రీనివాస్. వ్యాస పూర్ణిమకే మరొక పేరు 'గురు పూర్ణిమ'. ఆధ్యాత్మిపరంగా చూస్తే, వేదాలను నాలుగు భాగాలుగా విభజించి, అష్టాదశ పురాణాలను అందించిన వేదవ్యాసుని ఆరాధించే రోజుగా వ్యాస పూర్ణిమను జరుపుకొంటాం. అలాగే, ఈ రోజు నుంచే పరివ్రాజకులు చాతుర్మాస్య దీక్షను స్టార్ట్ చేస్తారు. ఖగోళ శాస్త్ర పరంగా చూస్తే, ఈ ఏడాది గురుపూర్ణిమ రోజు గురువు ఉచ్ఛ రాశిలో ఉండడం విశేషం. జ్యోతిష్యపరంగా, రవి-గురు గ్రహాల కలయిక అంటే సంపూర్ణ మౌఢ్యమి స్థితి. ఈ టైమ్?లో జప, ధ్యానాలు చేయడం వల్ల విశేషమైన మానసిక ప్రశాంతత లభిస్తుందంటున్నారు. ముఖ్యంగా గురు ధ్యానం చేయడం, గురువులకు నమస్కరించడం, వ్యాస పూజ మొదలైనవి శ్రేయస్సునిస్తాయని చెబుతున్నారు. "పూజ" చేసేటప్పుడు నేల మీద కూర్చోకూడదంటారు ఎందుకు? - మరి ఎలా చేస్తే మ ఫలితాలు? దక్షిణాయన పుణ్యకాలం :జులైలో దక్షిణాయన పుణ్యకాలం ప్రారంభమవుతుంది. ఇది ఖగోళపరంగా జరిగే అతి పెద్ద ఘట్టం. జులై 17నాడు ఉదయం 11 గంటల 04 నిమిషాలకు సూర్య భగవానుడు నిరయణ రాశి చక్రంలో పునర్వసు నక్షత్రం 4వ పాదంతో పాటు కర్కాటక రాశిలోకి ప్రవేశం చేస్తాడు. దీనినే "కర్కాటక సంక్రమణం" అని పిలుస్తారు. ఉత్తరం వైపుగా ప్రయాణించే సూర్యుడు, ఈ రోజు నుంచి తన దిశను మార్చుకుని దక్షిణ దిశగా ప్రయాణించడం స్టార్ట్ చేస్తాడు. సూర్యుడు భూమధ్యరేఖకు దక్షిణంగా ప్రయాణించే ఈ ఆరు నెలల సమయాన్ని "దక్షిణాయనం"గా పేర్కొంటారు. ఉత్తరాయణం దేవతలకు పగలు అని, దక్షిణాయనం దేవతలకు రాత్రి టైమ్ అని శాస్త్రాలు చెబుతున్నాయి. అందుకే, ఈ కాలంలో పితృ దేవతల ఆరాధన, వ్రతాలు, దానధర్మాలు చేయడం వల్ల విశేషమైన పుణ్యఫలాలు లభిస్తాయని చెబుతున్నారు జ్యోతిష్యులు. గ్రహ గమన విశేషాలు :ఈ నెలలో ఆకాశంలో జరిగే గ్రహాల కదలికలు సమాజంపై, వాతావరణంపై స్పష్టమైన ప్రభావాన్ని చూపుతాయంటున్నారు. జులై 3వ తేదీన సూర్యుడు ఆర్ద్ర-4లోకి ప్రవేశించడం వల్ల వాతావరణంలో మార్పులు సంభవించి వానలు పడుతాయి. జులై 4న శుక్రుడు రవి క్షేత్రమైన సింహ రాశిలోకి, కుజుడు రోహిణి నక్షత్రంలోకి ఎంట్రీ ఇవ్వడం వల్ల రాజకీయాల్లో కీలక నిర్ణయాలు, ప్రజల్లో ఉత్సాహం పెరుగుతాయని చెబుతున్నారు జ్యోతిష్యులు శివశాయి శ్రీనివాస్. జులైలో ముఖ్యమైన పర్వదినాలు, శుభ ముహూర్తాలివే :జులై మాసంలో జప, ధ్యానాదులు ఆచరించడానికి విశేషమైన పర్వదినాలు చాలా ఉన్నాయని చెబుతున్నారు జ్యోతిష్య పండితుడు డాక్టర్ శంకరమంచి శివశాయి శ్రీనివాస్. వాటిల్లో కొన్నింటిని ఇప్పుడు చూద్దాం. సంకట హర చతుర్థి : జులై 3వ తేదీన విఘ్న నివారణకు గణపతి ఆరాధన చేసే "సంకట హర చతుర్థి" పర్వదినం వస్తోంది. యోగిని ఏకాదశి : జులై 10న ఆరోగ్య ప్రాప్తినిచ్చే "యోగిని ఏకాదశి" రానుంది.

ప్రదోష వ్రతం : పరమేశ్వరుని పూజకు అత్యంత పవిత్రమైన మాస శివరాత్రి, ప్రదోష వ్రతం జులై 12న వస్తుండగా, మళ్లీ జులై 26న ప్రదోష వ్రతం ఆచరించవచ్చు.

ఆషాఢం : ఆధ్యాత్మిక సాధనకు అనుకూల మాసమైన "ఆషాఢం" జులై 15న ప్రారంభం కానుంది. పూరీ రథయాత్ర : జులై 16న విశ్వనాథుడైన పూరీ జగన్నాథుని ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన పవిత్ర "రథయాత్ర" అత్యంత వైభవంగా మొదలవుతుంది.

తొలి ఏకాదశి : జులై 25న శ్రీమహావిష్ణువు

# అందరూ సమానమే అని చాటిచెప్పే 'మేల్‌మరువత్తూర్ ఆది పరాశక్తి క్షేత్రం'- నెలసరి సమయంలోనూ అమ్మవారిని పూజించొచ్చు!





సృ ష్టికి మూలం ఆది పరాశక్తి. ఈ తల్లి దృష్టిలో అందరూ సమానమే! కులమత భేదాలు, స్త్రీ పురుష లింగ, వయో భేదాలు లేకుండా అందరినీ సమదృష్టితో ఆదరించే కరుణామయి. ఈ వాస్తవాన్ని అందరికీ చాటి చెప్పాలనే స్ఫూర్తితో రూపుదిద్దుకున్న ఆలయమే మేల్ మరువత్తూర్ ఆది పరాశక్తి క్షేత్రం. ఎరుపు రంగు వస్త్రాలు ధరించి, నిరంతరం 'ఓం శక్తి' అంటూ అమ్మవారిని ధ్యానించే భక్తులతో ఎల్లప్పుడూ కిటకిటలాడుతుండే ఈ ఆలయ విశేషాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

మేల్ మరువత్తూర్ ఆది పరాశక్తి క్షేత్రం ఎక్కడుంది? తమిళనాడు రాష్ట్రంలోని చెంగల్పట్టు జిల్లాలో మేల్ మరువత్తూర్ క్షేత్రం ఉంది. ఈ క్షేత్రంలో వెలసిన ఆది పరాశక్తి పీఠాన్ని బంగారు అడిగళార్ అనే స్వామిజి నిర్మించినట్లుగా ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది. ఒకానొకప్పుడు ఈ క్షేత్రంలో 21 మంది సిద్ధపురుషులు జీవసమాధి పొందారట! అందుకే ఈ క్షేత్రానికి సిద్ధర్ క్షేత్రమని పేరు వచ్చింది.

**స్వయంభువుగా కొలువైన పరాశక్తి**

మేల్ మరువత్తూర్ సిద్ధర్ క్షేత్రంలో ఆది పరాశక్తి సహస్రదళ పద్మంపై కొలువుదీరి భక్తులను అనుగ్రహిస్తోంది. భక్తుల సకల మనోభీష్టాలు నెరవేర్చడంతో పాటు ఆత్మజ్ఞానాన్ని కూడా ప్రసాదించే ఈ తల్లి కులమత భేదాలకు అతీతంగా అందరినీ సమానంగా అనుగ్రహిస్తుంది. దుర్గ, పార్వతి, సరస్వతి, మహాలక్ష్మి రూపాల్లో జగన్మాత పూజలందుకుంటున్న ఈ క్షేత్రంలో ఆదిపరాశక్తి స్వయంభువుగా కొలువై ఉండడం విశేషం.

**ఆలయ స్థల పురాణం**

ప్రస్తుతం ఆలయం ఉన్న ప్రదేశంలో ఒకప్పుడు పెద్ద వేప చెట్టు ఉండేది. కొన్ని రోజులకు వేప చెట్టు నుంచి పాలు కారుతుండేవి. స్థానికులు కొంతమంది ఆ పాలను రుచి చూస్తే అవి తియ్యగా ఉన్నాయి. అంతేకాదు ఆ పాలు సేవించిన వారికి దీర్ఘకాలిక అనారోగ్యాలు సైతం నయమయ్యాయంట! ఈ విషయం చుట్టుపక్కల ప్రాంతాలకు కూడా వ్యాపించడంతో భక్తులు తండోపతండాలుగా రావడం మొదలు పెట్టారు. వచ్చిన భక్తులు ఈ వేపచెట్టు పాలను తీర్థంగా స్వీకరిస్తూ, వేపచెట్టును పూజించడం మొదలు పెట్టారు.

**తుఫానుకు కూలిన వేపచెట్టు**

కొంతకాలానికి ఒక భయంకరమైన తుఫాను వచ్చి ఈ భారీ వేప చెట్టు వేళ్లతో సహా పెకిలించు కుని రావడంతో ఆ చెట్టుకింద భూగర్భంలో ఉన్న అమ్మవారి విగ్రహం బయట పడిందట!

**బంగారు అడిగళార్**

ఆ సమయంలో ఆ ప్రాంతంలో లెక్కల టీచర్?గా పనిచేస్తున్న బంగారు అడిగళార్ అనే వ్యక్తి దేవి రూపాన్ని ఆది పరాశక్తిగా గుర్తించి, ప్రతిష్ఠించి ఆరాధించి శాస్త్రోక్తంగా పీఠాన్ని స్థాపించి పూజలు ప్రారంభించారు. అప్పటి నుంచి భక్తులు దేవిని ఆరాధించడంతోపాటు బంగారు అడిగళార్?ను 'బంగారు అమ్మ' అని పిలుస్తూ భక్తితో సేవించసాగారు.

**ఆలయ విశేషాలు**

మేల్ మరువత్తూర్ సిద్ధర్ క్షేత్రంలో వెలసిన ఆది పరాశక్తి ధ్యానానికి ప్రతీక. జగన్మాత జ్ఞానముద్ర ✓తో దర్శనమిచ్చే ఈ ఆలయ ప్రాంగణంలో నవగ్రహాల స్థానంలో సప్తకన్నియర్ పేరుతో పరాశక్తి పరివార దేవతలైన సప్తమాతృకల ఆలయం ఉంటుంది. ఇక్కడ ఆది పరాశక్తి స్వయంభువు అయినా, గణపతి స్థపతి తయారు చేసిన దేవి విగ్రహాన్ని కూడా భక్తులు దర్శించుకుంటారు.

**అందరికీ ఒకటే దర్శనం**

అమ్మవారి సమక్షంలో అందరూ సమానమే అని తెలపడానికి ఈ ఆలయంలో అందరికీ సర్వదర్శనమే ఉంటుంది. అలాగే కులమతాలతో సంబంధం లేకుండా ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు అమ్మవారిని పూజించుకోవచ్చు.

**నెలసరి సమయంలోను పూజించవచ్చు**

సాధారణంగా మహిళలు నెలసరి సమయంలో దేవతారాధనకు, పూజకు దూరంగా ఉండటం సాధారణం. కానీ ఈ ఆలయంలో మహిళలు అమ్మవారిని నెలసరి సమయంలో కూడా పూజించవచ్చు.

**పూజోత్సవాలు**

మేల్ మరువత్తూర్ సిద్ధర్ ఆది పరాశక్తి ఆలయంలో ప్రతిరోజూ అభిషేకం, అర్చనలు జరుగుతాయి. ప్రతి మంగళవారం, అమావాస్య , పౌర్ణమి తిథుల్లో ప్రత్యేక పూజలు జరుగుతాయి.

**నిత్యాన్నదానం**

ఆలయ ప్రాంగణంలో ప్రతిరోజూ నిత్యాన్నదానం జరుగుతుంది. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులు ఇక్కడ అన్నప్రసాదాన్ని స్వీకరిస్తారు. అంతేకాదు ఈ దేవస్థానం ట్రస్టు తరఫున ఉచిత వైద్య సేవలు, విద్యా సేవలు నిర్వహిస్తున్నారు. మహిళలకు వృత్తి విద్యల్లో శిక్షణ తరగతులు కూడా నిర్వహిస్తున్నారు.

**ఇరుముడి దీక్ష**

స్త్రీ పురుష భేదం లేకుండా ఎరుపు వస్త్రాలు ధరించి, శక్తి మాల దీక్షాధారణతో సమర్పించే ఇరుముడి ఉత్సవం చూసి తీరాల్సిందే!


**ఎలా చేరుకోవాలి?**

చెన్నై నుంచి చెంగల్పట్టు మార్గంలో ఉండే ఈ ఆలయానికి చేరుకోవడానికి మేల్ మరువత్తూర్ రైల్వే నుంచి ప్రైవేటు వాహనాల్లో చేరుకోవచ్చు. దర్శించినంత మాత్రాన్నే అభీష్టాలు నెరవేర్చే మేల్ మరువత్తూర్ ఆది పరాశక్తి క్షేత్రాన్ని మనం కూడా దర్శించి తరిద్దాం.

**ఓం శ్రీ మాత్రే నమః**

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం

# సిగార్ గెలాక్సీ గుట్టు విప్పిన జేమ్స్ వెబ్: ధూళి పొరలను ఛేదించి కోట్ల నక్షత్రాల గుర్తింపు!



భూమికి సుమారు 1.2 కోట్ల కాంతి సంవత్సరాల దూరంలో ఒక వింత గెలాక్సీ ఉంది. దీన్ని 'వీ82 గెలాక్సీ' లేదా 'సిగార్ గెలాక్సీ' అని పిలుస్తారు. అంతరిక్షంలో అత్యంత వేగంగా నక్షత్రాలను ఉత్పత్తి చేసే 'స్టార్-ఫ్యాక్టరీ'గా దీనికి పేరుంది. నాసాకు చెందిన జేమ్స్ వెబ్ స్పేస్ టెలిస్కోప్ ఈ గెలాక్సీపై 65 గంటల పాటు నిశితంగా పరిశీలనలు జరిపి, సుమారు 1.65 కోట్ల నక్షత్రాలను విజయవంతంగా గుర్తించింది. అయితే ఇది గెలాక్సీలోని మొత్తం నక్షత్రాల సంఖ్య కాదని, టెలిస్కోప్ విడివిడిగా గుర్తించగలిగిన నక్షత్రాలను మాత్రమే సూచిస్తుందని శాస్త్రవేత్తలు స్పష్టం చేశారు. ఈ 1.65 కోట్లకు అదనంగా, మసకగా ఉండటం వల్ల టెలిస్కోప్ గుర్తించలేని నక్షత్రాలు ఇంకా ఎన్నో ఉన్నాయని వారు పేర్కొన్నారు. ఈ ఆవిష్కరణ ఎలా సాధ్యమైంది?: గతంలో హబుల్, స్పిట్జర్ టెలిస్కోప్‌లు కూడా వీ82 గెలాక్సీని పరిశీలించినప్పటికీ, అక్కడ దట్టంగా అలుముకున్న అంతరిక్ష ధూళి కారణంగా నక్షత్రాలను స్పష్టంగా చూడలేకపోయాయి. అయితే, ఆ ధూళిని సులభంగా దాటగల 'ఇన్‌ఫ్రారెడ్ కాంతి' ఆధారంగా పనిచేసే జేమ్స్ వెబ్ టెలిస్కోప్ ఈ అడ్డంకిని అధిగమించింది. ఇందులోని నియర్-ఇన్‌ఫ్రారెడ్ కెమెరా (చీ×=ఝఎ) లాంగ్ ఎక్స్‌పోజర్ ద్వారా గెలాక్సీ పొరలను చీల్చుకుంటూ వెళ్లి, అక్కడ దాగున్న లక్షలాది నక్షత్రాలను విడివిడి బిందువులుగా స్పష్టంగా ఆవిష్కరించింది. వాషింగ్టన్ విశ్వవిద్యాలయానికి చెందిన బెంజమిన్ విలియమ్స్ ప్రకారం, ఇంత పెద్ద సంఖ్యలో ఉన్న విడి నక్షత్రాలను స్పష్టంగా గుర్తించడం ఇంతకు ముందెన్నడూ సాధ్యం కాలేదు. ఈ నక్షత్రాలన్నీ కలిసి వీ82 ఆవిర్భావం, పరిణామ క్రమాన్ని వెల్లడిస్తున్నాయి. మిల్కీ వే కంటే పది రెట్లు వేగం: ఈ వీ82 గెలాక్సీ, మన మిల్కీ వే (పాలపుంత) గెలాక్సీతో పోలిస్తే దాదాపు పది రెట్లు వేగంగా సరికొత్త నక్షత్రాలను ఏర్పరుస్తోంది. అయితే, ఈ వేగం ఎక్కువ కాలం కొనసాగే అవకాశం లేదని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఈ గెలాక్సీలో నక్షత్రాల పుట్టుకకు సంబంధించిన ఈ క్రియాశీల (ూ‌ఔ‌అజవ) దశ కొన్ని వందల కోట్ల సంవత్సరాల పాటు కాకుండా, కేవలం కొన్ని పదుల కోట్ల సంవత్సరాలు మాత్రమే కొనసాగవచ్చని అంచనా వేస్తున్నారు. ఎందుకంటే అక్కడ ఉన్న భారీ నక్షత్రాలు 'సూపర్‌నోవా'లుగా (నక్షత్రాల పేలుడు దశ) మారుతుండటం వల్ల, నక్షత్రాల ఉత్పత్తికి అవసరమైన వాయువు (గ్యాస్) అత్యంత వేగంగా గెలాక్సీ నుంచి బయటకు ప్రవహిస్తోంది. గెలాక్సీకి ఇరువైపులా (పైకి, కిందికి) వెలువడుతున్న రెండు భారీ ప్లూమ్‌లు (వాయు ధారలు) కూడా ఈ అలజడికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. వాటిలో డిస్క్‌కు దగ్గరగా అయనైజ్డ్ వాయువు, దూరంగా సూక్ష్మ ధూళి కణాలు ఉన్నాయి. ఈ పరిశోధన బృంద సభ్యురాలు క్రిస్టన్ మెక్క్విన్ అభిప్రాయం ప్రకారం, ఏ ఒక్క మిషన్ కూడా దీని పూర్తి చిత్రాన్ని ఆవిష్కరించలేదు. అందుకే జేమ్స్ వెబ్, హబుల్ టెలిస్కోప్‌ల డేటాను అనుసంధానిస్తూ ఈ గెలాక్సీ గతాన్ని, భవిష్యత్తును అర్థం చేసుకునే ప్రయత్నాలు సాగుతున్నాయి.

# వోక్స్‌వ్యాగన్ కొత్త లగ్జరీ కార్- ధర ఎంతో తెలుసా?



భారతీయ ప్రీమియం ాఖఎ మార్కెట్లోకి వోక్స్‌వ్యాగన్ ఇండియా సరికొత్త మోడల్?ను ప్రవేశపెట్టింది. కంపెనీ తన ఫ్లాగ్‌షిప్ మోడల్‌లో 'టైరూన్ లైఫ్' అనే కొత్త వేరియంట్‌ను అధికారికంగా విడుదల చేసింది. స్పోర్టీ లుక్ కంటే కూడా రోడ్డుపై మరింత సింప్లిసిటీ, ప్రాక్టికాలిటీని (సౌకర్యాన్ని) ఇష్టపడే కస్టమర్లను దృష్టిలో ఉంచుకుని ఈ వేరియంట్‌ను ప్రత్యేకంగా రూపొందించారు. అయితే టాప్ మోడల్ ఆర్-లైన్ (=-ాఱఅవ) 7-సీటర్‌గా వస్తుండగా, ఈ కొత్త టైరూన్ లైఫ్ వేరియంట్ మాత్రం 5-సీటర్ ఆప్షన్‌తో మాత్రమే లభిస్తుంది. ధర ఎంతంటే?: కంపెనీ దీని ధరను రూ. 41.99 లక్షల (ఎక్స్-షోరూమ్)గా నిర్ణయించింది. ఇది టాప్-ఎండ్ మోడల్ అయిన 'ఆర్-లైన్' (=-ాఱఅవ) వేరియంట్ కంటే ఏకంగా రూ. 5 లక్షలు తక్కువ. ధర పరంగా తక్కువగా ఉన్నప్పటికీ, ఈ లైఫ్ వేరియంట్ కూడా టాప్ ఎండ్ 'ఆర్-లైన్' మోడల్ మాదిరిగానే పటిష్టమైన బిల్డ్ క్వాలిటీ, ప్రీమియం ఫీచర్లు, పవర్‌ఫుల్ ఎఅందిస్తుంది. ఛత్రపతి శంభాజీనగర్‌లో తయారీ: వోక్స్‌వ్యాగన్, మహారాష్ట్రలోని ఛత్రపతి శంభాజీనగర్?లో ఉన్న తన ప్లాంట్‌లో టైరాన్ చేస్తోంది. ఎక్స్?టీరియర్ డిజైన్: టైరూన్ లైఫ్ మోడల్‌లో వోక్స్‌వ్యాగన్ తన సరికొత్త డిజైన్ లాంగ్వేజ్‌ను ఉపయోగించింది. ఇది స్పోర్టీ లుక్?లో ఉండే 'ఆర్-లైన్' కంటే చాలా క్లాసిక్, సింపుల్ అండ్ హుందాగా ఫ్రంట్ లుక్: కారు ముందు భాగంలో స్లీక్ ఎల్ఈడీ (ాహెడ్‌లైట్స్ ఉన్నాయి. ఇవి కారు వెడల్పు పొడవునా సాగే పూర్తి స్థాయి ఎల్ఈడీ లైట్ బార్‌తో కనెక్ట్ అయి ఉంటాయి. ఈ లైట్ బార్ మధ్యలో ఉండే ఇల్యూమినేటెడ్ 'లోగో కారుకు మరింత ప్రీమియం లుక్‌ను ఇస్తుంది. బోల్డ్ బంపర్: బంపర్‌లో అడ్డంగా ఉండే స్లాట్లతో కూడిన వెడల్పాటి ఎయిర్ డ్యామ్ ఉంది. ఇది ఈ ాఖఎకి ఒకే సమయంలో పవర్‌ఫుల్ అండ్ ఎలిగెంట్ లుక్‌ను తెస్తుంది. సైడ్ ప్రొఫైల్: సైడ్ నుంచి చూసినప్పుడు ఈ రెగ్యులర్ టైరూన్ పొడవుగా, నిటారుగా ఉండే ాఖఎ సిల్హౌట్‌తో కనిపిస్తుంది. దీనికి స్పష్టమైన షోల్డర్ లైన్స్, స్క్వేర్ వీల్ ఆర్చెస్, రూఫ్ రైల్స్, సూక్ష్మమైన బాడీ క్లాడింగ్ ఉన్నాయి. ఈ డిజైన్ ఎలిమెంట్స్ అన్నీ కలిసి కి మరింత దృఢమైన, ఆకర్షణీయమైన రూపాన్ని ఇస్తాయి. ఇంటీరియర్ ఒ ఫీచర్లు: దీని క్యాబిన్ 'టైరాన్ లైఫ్ ఆర్-లైన్' ) మాదిరిగానే ఉంటుంది. అయితే ఇందులో 'ఆర్' (=) శ్రేణికి సంబంధించిన కొన్ని ప్రత్యేక బ్యాడ్జ్‌లు, స్పోర్టీ ఎలిమెంట్స్ మాత్రం కనిపించవు. ఈ వాహనంలో 15-అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, 10.25-అంగుళాల డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, పనోరమిక్ సన్‌రూఫ్, త్రీ-జోన్ క్లైమేట్ కంట్రోల్, పవర్డ్ ఒ వెంటిలేటెడ్ ఫ్రంట్ సీట్లు, 360-డిగ్రీ కెమెరా, 9 ఎయిర్‌బ్యాగ్‌లు, లెవల్ 2 వంటి అనేక ఫీచర్లను అందించారు.

# టీమిండియా బౌలర్లను ఉతికేసిన బ్రూక్,బట్లర్



: ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఐదో ఆఖరి టీ20 మ్యాచ్‌లో భారత బౌలర్లకు ఇంగ్లీష్ బ్యాటర్లు చుక్కలు చూపించారు. సౌతాంప్టన్‌లోని ది రోజ్ బౌల్ స్టేడియంలో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ ఓపెనర్ జోస్ బట్లర్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. భారత బౌలర్లపై సిక్సర్లు, ఫోర్లతో దండయాత్ర చేశాడు. ఈ సిరీస్‌లో ఇప్పటివరకు పెద్దగా ప్రభావం చూపని బట్లర్.. కీలకమైన ఆఖరి మ్యాచ్‌లో మాత్రం విశ్వరూపం చూపించారు. టాస్ గెలిచి మొదట ఫీల్డింగ్ ఎంచుకున్న భారత కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ నిర్ణయాన్ని తలకిందులు చేస్తూ ఇంగ్లండ్ బ్యాటర్లు మొదటి నుంచే బౌండరీల వేట సాగించారు. టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్‌కు ప్రారంభంలోనే ఓపెనర్ ఫిల్ సాల్ట్ (6) వికెట్ పడగొట్టి ప్రసిద్ధ్ కృష్ణ మంచి బ్రేక్‌థ్రూ ఇచ్చాడు. సాల్ట్ ఇచ్చిన క్యాచ్‌ను సూర్యాన్ష్ షెడ్గే అద్భుతంగా అందుకున్నాడు. అయితే ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన కెప్టెన్ హ్యారీ బ్రూక్‌తో కలిసి జోస్ బట్లర్ ఇన్నింగ్స్‌ను పూర్తిగా మార్చేశాడు. వీరిద్దరూ రెండో వికెట్‌కు ఏకంగా 233 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఈ క్రమంలోనే బట్లర్ కేవలం 51 బంతుల్లోనే తన సెంచరీ మార్కును అందుకున్నాడు. అవుట్ అయ్యే సమయానికి బట్లర్ 64 బంతుల్లో 12 ఫోర్లు, 8 సిక్సర్ల సాయంతో 131 పరుగుల విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడాడు. మరోవైపు కెప్టెన్ హ్యారీ బ్రూక్ కూడా కేవలం 19 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకుని భారత్‌కు కోలుకోలేని దెబ్బ తీశాడు. మొత్తంగా తాను ఈ మ్యాచులో 95 పరుగులు సాధించి సెంచరీ మిస్ చేసుకున్నాడు.భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్ మాత్రమే 4 ఓవర్లలో 33 రన్స్ ఇచ్చి కొంతవరకు కట్టడి చేయగలిగాడు. మిగిలిన బౌలర్లందరినీ ఇంగ్లండ్ బ్యాటర్లు బెంబేలెత్తించారు. అక్షర్ పటేల్ వేసిన ఓ ఓవర్లో బ్రూక్ రెండు సిక్సర్లు, ఒక ఫోర్‌తో 25 పరుగులు రాబట్టగా.. సూర్యాన్ష్ షెడ్గే ఓవర్లో 24 పరుగులు వచ్చాయి. అయితే ఇన్నింగ్స్ 19వ ఓవర్ వేసిన శివమ్ దూబే ఓవర్ మ్యాచ్‌లోనే అత్యంత ఆసక్తికరంగా మారింది. ఆ ఓవర్లో 6, 6, 4, ఔ, ఔ, 6 చొప్పున ఏకంగా 22 పరుగులు వచ్చాయి. కాకపోతే, ఇదే ఓవర్లో దూబే సెంచరీ హీరో జోస్ బట్లర్‌ను శ్రేయస్ అయ్యర్ క్యాచ్ ద్వారా అవుట్ చేయడమే కాకుండా.. ఆ తర్వాతి బంతికే జాకబ్ బెథెల్‌ను డకౌట్‌గా వెనక్కి పంపడం విశేషం.ఈ మ్యాచ్‌లో భారత ఫీల్డింగ్ వైఫల్యాలు మరోసారి స్పష్టంగా కనిపించాయి. ప్రిన్స్ యాదవ్ వేసిన ఇన్నింగ్స్ 6వ ఓవర్లో శివమ్ దూబే అత్యంత సులువైన క్యాచ్‌ను వదిలేసి హ్యారీ బ్రూక్‌కు లైఫ్ ఇచ్చాడు. ఆ తర్వాత బట్లర్ ఇచ్చిన క్యాచ్‌ను సూర్యాన్ష్ షెడ్గే కూడా నేలపాలు చేశాడు. ఈ అందివచ్చిన అవకాశాలను వాడుకున్న ఇంగ్లండ్ బ్యాటర్లు చివరకు నిర్ణీత 20 ఓవర్లు ముగిసేసరికి 3 వికెట్ల నష్టానికి 257 పరుగుల భారీ స్కోరును బోర్డుపై ఉంచారు. ఒకవేళ భారత్ ఈ మ్యాచ్‌లో విజయం సాధించి పరువు నిలుపుకోవాలంటే టీమిండియా బ్యాటర్లు కూడా ఇదే రేంజ్‌లో భారీ హిట్టింగ్‌తో విరుచుకుపడాల్సి ఉంటుంది.

# బట్లర్, బ్రూక్ విధ్వంసం- ఐదో టీ20లోనూ భారత్ ఓటమి




ఇంగ్లాండ్‌తో ఐదో టీ20లోనూ టీమ్ఇండియా తీరు మారలేదు. ఈ మ్యాచ్?లో కూడా భారత్ ఓడిపోయింది. ఇంగ్లాండ్ నిర్దేశించిన 258 పరుగుల భారీ ఛేదనలో ఓవర్లన్నీ ఆడిన 8 వికెట్లు కోల్పోయి 201 రన్స్? మాత్రమే చేసింది. ఫలితంగా 56 పరుగుల తేడాతో ఇంగ్లాండ్ విజయం సాధించింది. ఛేజింగ్?లో ఇషాన్ కిషన్ (56), తిలక్ వర్మ (53) మాత్రమే చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఆడారు. బ్యాటర్లు మరోసారి విఫలమయ్యారు. ఇంగ్లాండ్ బౌలర్లలో శామ్ కరన్ 3, ఆదిల్ రషీద్ 2, ఆర్చర్, టంగ్, డాసన్ తలో 1 వికెట్ పడగొట్టారు.తాజా విజయంతో ఇంగ్లాండ్ సొంత గడ్డపై ఐదు మ్యాచ్?ల టీ20 సిరీస్?ను 4- 0తో దక్కించుకుంది. తొలి మ్యాచ్ వర్షం కారణంగా రద్దు అవ్వగా, ఆ తర్వాత వరుసగా జరిగిన నాలుగు టీ20ల్లో ఆతిథ్య ఇంగ్లాండ్ నెగ్గింది. అలాగే 2026 టీ20 వరల్డ్?కప్ తర్వాత భారత్ వరుసగా రెండో టీ20 సిరీస్? కోల్పోవడం గమనార్హం. పొట్టి కప్పు ఫైనల్ తర్వాత టీమ్ఇండియా ఆడిన ఏడు టీ20ల్లో ఏ అంతకుముందు బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 257 పరుగుల భారీ స్కోర్ చేసింది. జాస్ బట్లర్ (131), హ్యారీ బ్రూక్ (95 నాటౌట్) చెలరేగిపోయారు భారత బౌలర్లలో శివమ్ దూబే 2, ప్రసిద్ధ్ కృష్ణ 1 వికెట్ దక్కించుకున్నారు.

# లండన్ వేటకు కింగ్ కోహ్లీ రెడీ

ఐపీఎల్ 2026 సీజన్ ముగింపు దశలో గాయపడి క్రికెట్ అభిమానులను తీవ్ర ఆందోళనకు గురిచేసిన రికార్డుల రారాజు విరాట్ కోహ్లీ, తాజాగా బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో జరిగిన కీలకమైన ఫిట్‌నెస్ పరీక్షలో విజయం సాధించాడు. దీంతో వచ్చే నెలలో ఇంగ్లాండ్ గడ్డపై జరగబోయే వన్డే సిరీస్‌లో అతడు బరిలోకి దిగడం ఖాయమైంది.అభిమానుల్లో జోష్.. గాయం నుంచి కోలుకున్న రారాజు..రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరపున ఐపీఎల్ ఆడుతున్న సమయంలో విరాట్ కోహ్లీకి తొడకండరాల గాయం (హ్యామ్‌స్ట్రింగ్) అయింది. ఈ గాయం కారణంగానే అతడు ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన వన్డే సిరీస్‌కు కూడా దూరమయ్యాడు. అయితే, ఇంగ్లాండ్ టూర్ కోసం ప్రకటించిన 15 మంది సభ్యుల భారత జట్టులో కోహ్లీ పేరును చేర్చినప్పటికీ, అతడి ఎంపిక అనేది ఫిట్‌నెస్ నిరూపించుకోవడంపైనే ఆధారపడి ఉంటుందని బోర్డు స్పష్టం చేసింది. తాజాగా సోమవారం జరిగిన ఈ ఫిట్‌నెస్ పరీక్షను కింగ్ కోహ్లీ విజయవంతంగా పూర్తి చేయడంతో సెలెక్టర్లతో



పాటు కోట్లాది మంది అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు.మూడో నంబర్‌లో కింగ్ రీఎంట్రీ.. మారనున్న సమీకరణాలు.విరాట్ కోహ్లీ ఫిట్‌నెస్ సాధించడంతో ఇంగ్లాండ్ వన్డే సిరీస్‌లో భారత టాప్ ఆర్డర్ అత్యంత పటిష్టంగా మారనుంది. భారత క్రికెట్ బోర్డు వర్గాల సమాచారం ప్రకారం.. ఇంగ్లాండ్‌పై టాప్ ఆర్డర్‌లో ఎటువంటి ప్రయోగాలు ఉండవు. కెప్టెన్ శుబ్‌మన్ గిల్, హిట్‌మ్యాన్ రోహిత్ శర్మలు ఓపెనర్లుగా ఇన్నింగ్స్ ప్రారంభిస్తుండగా, విరాట్ కోహ్లీ తన సంప్రదాయ మూడో స్థానంలో బ్యాటింగ్‌కు రానున్నాడు. కోహ్లీ జట్టులోకి రావడంతో, గత సిరీస్‌లో అతడి స్థానంలో ఆడి శతకం బాదిన యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌కు ఈ సిరీస్‌లో చోటు దక్కలేదు.15 వేల పరుగుల మైలురాయిపై కన్ను..!ఈ ఇంగ్లాండ్ వన్డే సిరీస్ విరాట్ కోహ్లీ కెరీర్‌లో మరో అద్భుతమైన మైలురాయికి వేదిక కానుంది. వన్డే క్రికెట్ చరిత్రలో 15,000 పరుగుల మార్కును అందుకోవడానికి కోహ్లీ కేవలం 203 పరుగుల దూరంలో ఉన్నాడు. ప్రస్తుతమున్న ఫామ్ ప్రకారం మూడు మ్యాచ్‌ల ఈ సిరీస్‌లోనే కింగ్ కోహ్లీ ఈ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకునే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. జూలై 14

# ఆషాడంలో బంగారం ధర పెరుగుతుందా? తగ్గుతుందా..?

ఆషాడ మాసం ప్రారంభం కానుంది. ప్రస్తుతం బంగారం, వెండి ధరలు ఊగిసలాడుతున్నాయి. గతంలో పరుగులు పెట్టిన బంగారం, వెండి ధరలు క్రమంగా దిగి వస్తున్నాయి. అయితే గత నాలుగైదు రోజుల నుంచి బంగారం, వెండి ధరలు పెద్దగా దిగడం లేదు.. పెద్దగా తగ్గడం లేదు. స్వల్ప మార్పులతో కొనసగుతున్నాయి. తాజాగా 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,44,330 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,32,300 వద్ద కొనసాగుతోంది. అయితే నిన్న ఒక్క రోజు బంగారం ధర రూ.500 వరకు తగ్గుముఖం పట్టింది. అదే వెండి ధర రూ.500 వరకు తగ్గింది. తాజాగా జూలై 12 దేశంలోని ప్రధాన నగరాల్లో ధరల వివరాలు తెలుసుకుందాం. .హైదరరాబాద్ -- 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,44,330 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,32,300 వద్ద కొనసాగుతోంది.విజయవాడ -24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,44,330 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,32,300 వద్ద కొనసాగుతోంది.ఢిల్లీ-24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,44,480 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,32,450 వద్ద కొనసాగుతోంది.ముంబై -24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,44,330 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర



రూ.1,32,300 వద్ద కొనసాగుతోంది.చెన్నై - 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,45,090 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,33,000 వద్ద కొనసాగుతోంది.బెంగళూరు -24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,44,330 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,32,300 వద్ద కొనసాగుతోంది.కోల్‌కతా -24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,44,330 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,32,300 వద్ద కొనసాగుతోంది.కేరళ -- 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,44,330 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,32,300 వద్ద కొనసాగుతోంది.ఇక వెండి విషయానికొస్తే.. హైదరాబాద్, చెన్నై, చెన్నైలలో కిలో వెండి ధర రూ.2,40,000 వద్ద కొనసాగుతుండగా, ఢిల్లీ, ముంబై, బెంగళూరు సహా ఇతర నగరాల్లో రూ.2,35,000 వద్ద ట్రేడవుతోంది. వెండి ధర నిన్న ఒక్క రోజే 5000 రూపాయల వరకు దిగి వచ్చింది.సాధారణంగా లోకల్ సెంటిమెంట్ ఆధారంగా చూసినట్లయితే బంగారం ధరలు ఆషాడంలో తగ్గుతాయని చాలామంది భావిస్తూ ఉంటారు. దీనికి ఒక ప్రధానమైన కారణం ఉంది ఎందుకంటే ఆషాడమాసంలో పెళ్లిళ్లు శుభకార్యాలు జరగవు. ముఖ్యంగా ఆషాడ మాసంలో బంగారు ఆభరణాల షాపింగ్ కూడా చేసేందుకు చాలా మంది ఆసక్తి చూపించరు. దీన్ని దృష్టిలో ఉంచుకొని బంగారు దుకాణాల

# పీఎఫ్ వడ్డీ అకౌంట్లోకి వచ్చేసింది.




ఈపీఎఫ్ఓ ఖాతాదారులకు కేంద్రం గుడ్ న్యూస్ తెలిపింది. పీఎఫ్ వడ్డీ జమ చేయడం ప్రారంభించింది. ఇప్పటికే చాలామంది ఖాతాల్లోకి వడ్డీ నగదు వచ్చేసింది. జూలై 15 లోపు అందరి ఖాతాల్లో జమ చేయనున్నట్లు ఈపీఎఫ్ఓ వెల్లడించింది. గత ఆర్థిక సంవత్సరానికి 8.25 శాతం వడ్డీ ప్రకటించింది. ఇప్పుడు దాని ప్రకారం జమ చేస్తోంది. సుమారు రూ.1.44 లక్షల కోట్లకు పైగా వార్షిక వడ్డీని ఆటోమేటిక్‌గా ప్రాసెస్ చేసి, ఆ తర్వాత ఫీల్డ్ అథారిటీలచే ధృవీకరించి సభ్యుల ఖాతాలకు పీఎఫ్ సంస్థ జమ చేస్తోంది. అయితే మీకు వడ్డీ పడిందా.. లేదా అనేది ఎలా చెక్ చేసుకోవాలో చూద్దాం.యూఏఎన్ పోర్టల్ ద్వారా ఎలా చెక్ చేసుకోవాలి..నెంబర్, పాస్‌వర్డ్, క్యాప్చా ఉపయోగించి సైన్ ఇన్ చేయండి-మీ ఆధార్ లింక్డ్ ఫోన్ నంబర్‌కు వచ్చిన ఓటీపీని నమోదు చేయండి.

-సంబంధిత కంపెనీ ×ఐడిని ఎంచుకోండి.

-"పాస్‌బుక్‌ను వీక్షించండి" పై క్లిక్ చేయండి

పడిందనేది చెక్ చేసుకోవచ్చుఉమాంగ్ యాప్ ద్వారా చెక్ చేసుకోవడం ఎలా..-గూగుల్ ప్లే స్టోర్ లేదా యాప్ స్టోర్ నుండి ఉమాంగ్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోండి-ఆ తర్వాత యాప్‌ను తెరిచి సెర్చ్‌లో ఈపీఎఫ్ఓ అని సెర్చ్ చేయండి

-ఈపీఎఫ్‌వో సేవలను ఎంచుకోండి

-అనంతరం పాస్‌బుక్ ఆప్షన్‌పై క్లిక్ చేయండి

- నెంబర్ ఎంటర్ చేసి మొబైల్‌కు పంపిన ఓటీపీని నమోదు చేసింది-అనంతరం యజమాని ఖాతాను ఎంచుకోండి-అక్కడ పీఎఫ్ బ్యాలెన్స్‌లో వడ్డీని చెక్ చేసుకోవచ్చుమిస్డ్ కాల్ నంబర్ ద్వారా తెలుసుకోవడం ఎలా..

-మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ నుండి 9966044425 నంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వండి-రెండు రింగుల తర్వాత కాల్ ఆటోమేటిక్‌గా డిస్‌కనెక్ట్ అవుతుంది

# లోన్లు తీసుకునేవారికి ఆర్బీఐ సడెన్ షాక్.. అమల్లోకి రానున్న కఠిన రూల్స్..

మీ క్రెడిట్ స్కోర్ 730 కంటే తక్కువగా ఉందా..? అయితే మీకు లోన్లు రావడం ఇక కష్టం కావొచ్చు. ఈ మేరకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కఠిన నిబంధనలను అమల్లోకి తీస్నుకురానుంది. ఎక్స్‌పెక్టెడ్ క్రెడిట్ లాస్ పేరుతో కొత్త రూల్స్‌ను ఆర్బీఐ ప్రవేశపెట్టేందుకు సిద్ధమైంది. వచ్చే ఏడాది ఏప్రిల్ నుంచిఈ కొత్త నిబంధనలను అమలు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ కొత్త నియమాలతో 730 కంటే సిబిల్ స్కోర్ తక్కువ ఉన్న వారికి రుణాలు ఇచ్చే విషయంలో బ్యాంకులకు మరింత కఠి నిబంధనలు విధించారు. దీంతో క్రెడిట్ హిస్టరీ సరిగ్గా లేకపోయినా, తక్కువగా ఉన్నా రుణ దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యే ప్రమాదం తక్కువగా ఉంటుంది.సిబిల్ తక్కువుంటే రుణం కష్టమేఎక్స్‌పెక్టెడ్ క్రెడిట్ లాస్ (ఈసీఎల్) డైరెక్షన్-2026 ఫ్రేమ్‌వర్క్‌ను ఆర్బీఐ వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి అమల్లోకి తీసుకురానుంది. ఇది బ్యాంకింగ్ రంగంలో ఒక కీలకమైన సంస్కరణగా చెప్పవచ్చు. ఈ సంస్కరణల ప్రకారం 730 కంటే తక్కువ సిబిల్ స్కోర్ ఉన్నవారు రుణాలు పొందే విషయంలో కఠినమైన పరిశీలనను ఎదుర్కొంటారు. అధిక వడ్డీ రేట్లు, అదనపు పూచీకత్తు సమర్పించడం వంటి సమస్యలు రావొచ్చు. దేశంలోని రుణ దరఖాస్తుదారులలో 62 శాతం మంది ఈ వర్గంలో ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ప్రస్తుత వ్యవస్థ ప్రకారం బ్యాంకులు రుణ డిఫాల్ట్‌లు జరిగిన తర్వాతే స్పందిస్తున్నాయి. కొత్త నిబంధనల ప్రకారం బ్యాంకులు భవిష్యత్ డేటాను ఉపయోగించి రుణగ్రహీత రిస్క్‌ను





నిరంతరం అంచనా వేస్తాయి. ఈఎంఐ ఆలస్యంగా చేయడం, అస్థిరమైన ఆదాయ సరళి, క్రెడిట్ వినియోగంలో ఆకస్మిక పెరుగుదల వంటి వాటిని పరిగణలోకి తీసుకుని పూర్తిగా రుణ దరఖాస్తులు తిరస్కరించవచ్చు.రానున్న రోజుల్లో కష్టమే

కొత్త రూల్స్ వల్ల 730 కంటే ఎక్కువ సిబిల్ స్కోర్ ఉన్న సుమారు 7 కోట్ల ప్రీమియం కస్టమర్లకు బ్యాంకులు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తాయి. వీరికి బహుమతులు అందించడంతో పాటు పోటీతత్వంతో కూడిన ఆర్థిక ఉత్పత్తుల పూర్తి శ్రేణితో సేవలు అందిస్తారు. మిగతా అందరికీ రుణం అందటం కష్టంగా మారవచ్చు. అయితే సెక్యూర్డ్ క్రెడిట్ కార్డులు, స్టెప్-అప్ లోన్ ఉత్పత్తులు, సూక్ష్మ రుణ మార్గాలు వంటి వాటిని తక్కువ క్రెడిట్ స్కోర్ ఉన్నవారి కోసం అందుబాటులో ఉంచను న్నారు. ప్రటిని పరిగణలోకి తీసుకుని పూర్తిగా రుణ దరఖాస్తులు తిరస్కరించవచ్చు.రానున్న రోజుల్లో కష్టమేకొత్త రూల్స్ వల్ల 730 కరస్తుతం బ్యాంకులు సిబిల్ స్కోర్ తక్కువగా ఉన్నా తమకు నమ్మకమైన కస్టమర్‌గా ఎక్కువ కాలం పాటు కొనసాగుతుంటే రుణాలు చేస్తున్నాయి. కానీ రానున్న రోజుల్లో ఈ విధా నంలో రుణాలు పొందటం కష్టం కావొచ్చు. ఆర్బీఐ నియమాలు అందుకు అనుమతించవు.

సోమవారం, జూలై 13, 2026

ప్రజావాణి తెలుగు డైలీ





## ఉదయం లేవగానే ముఖానికి ఉమ్మి రాస్తా..

సినీరంగంలో హీరోహీరోయిన్స్ తమ లుక్స్, ఫిట్నెస్ పై ఎంతో శ్రద్ధ తీసుకుంటారు. ముఖ్యంగా సీనియర్ తారలు ఇప్పుడు వర్కవుట్స్ పై ఫోకస్ పెట్టారు. ఇదిలా ఉంటే.. సినిమా ఇండస్ట్రీలో మోస్ట్ గ్లామరస్ అండ్ ఫ్లాలెస్ స్కిన్ ఉన్న హీరోయిన్లలో మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా ఒకరు. తెలుగులో ఈ అమ్మడుకు ఉన్న క్రేజ్ గురించి చెప్పక్కర్లేదు. నార్త్ నుంచి సౌత్ వరకు దాదాపు అందరు అగ్ర హీరోల సరసన నటించిన ఈ ముద్దుగుమ్మ... ఇప్పుడు ఓటీటీల్లో ఎక్కువగా వెబ్ సిరీస్ చేస్తుంది. అంతేకాకుండా అటు యాడ్స్ ద్వారా బిజీగా ఉంటుంది. అయితే ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి దశాబ్దాలు దాటిన ఈ అమ్మడు అందం ఏమాత్రం తగ్గడం లేదు. ఇప్పటికీ కుర్ర భామలకు పోటీగా ఫిట్నెస్, లుక్స్ మెయింటైన్ చేస్తుది. అయితే ఈ అమ్మడు అందం వెనుక ఉన్న రహస్యం ఏంటా అని అభిమానులు ఎప్పుడూ ఆరా తీస్తూనే ఉంటారు. అయితే తాజాగా తమన్నా తన స్కిన్ కేర్ రొటీన్‌కు సంబంధించి రివీల్ చేసిన ఒక ఇంట్రెస్టింగ్ అండ్ షాకింగ్ న్యూస్ ఇప్పుడు నెట్టింట తెగ వైరల్ అవుతోంది.ముఖంపై వచ్చే పింపుల్స్ (మొటిమలు), మచ్చలను తగ్గించుకోవడానికి తమన్నా ఎవరూ ఊహించని ఒక వింత చిట్కాను పాటిస్తుందట. అదేంటంటే.. ఆమె తన ముఖ రక్షణ కోసం సొంత లాలాజలాన్ని (ఉమ్మిని) ఫేస్‌పై అప్లై చేస్తుందట! వినడానికి కొంచెం వింతగా ఉన్నా ఇది నిజం. సహజంగా ఉదయాన్నే నిద్ర లేవగానే నోట్లో ఉండే లాలాజలంలో ఎన్నో యాంటీ బాక్టీరియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉంటాయని నమ్ముతారు. ముఖంపై మొటిమలు ప్రారంభ దశలో ఉన్నప్పుడు, రాత్రి పడుకునే ముందు లేదా ఉదయాన్నే లాలాజలాన్ని ఆ పింపుల్స్‌పై రాస్తే అవి త్వరగా తగ్గిపోతాయని కొందరి అభిప్రాయం. ఇప్పుడు తమన్నా కూడా ఇదే ప్రాచీన, సహజసిద్ధమైన పద్ధతిని ఫాలో అవుతూ తన చర్మాన్ని మొటిమల బారి నుంచి కాపాడుకుంటున్నట్లు సమాచారం.సాధారణంగా సెలబ్రిటీలు అనగానే వేలకు వేలు ఖరీదు చేసే బ్యూటీ ప్రొడక్ట్స్, కెమికల్ ట్రీట్‌మెంట్స్

## జానకమ్మ చివరి కోరిక అదే..




లెజెండరీ గాయని ఎస్. జానకి గారి మృతితో సినీరంగంలో విషాదచాయలు అలుముకున్నాయి. కొన్నిరోజుల క్రితం ఆమె కోడుకును కోల్పోయారు. దీంతో తీవ్ర మానసిక క్షోభకు గురయ్యారు. మరోవైపు వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న ఆమె.. శనివారం సాయంత్రం మైసూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ఉండగా గుండెపోటు వచ్చింది. దీంతో తుదిశ్వాస విడిచారు. గతంలో ఓ ఇంటర్వ్యూలో ఎస్ జానకి గారు మాట్లాడుతూ... తన జీవితంలోని వివిధ కోణాలను, వ్యక్తిగత నమ్మకాలను, ఆధ్యాత్మిక అన్వేషణను, సంగీత ప్రపంచంపై తన లోతైన ఆలోచనలను పంచుకున్నారు. ఆమె కట్టు, బొట్టు విషయంలో తీసుకున్న నిర్ణయాలపై ప్రశ్నించగా, తన ప్రియమైన వ్యక్తిని కోల్పోయిన తర్వాత రంగు చీరలు, జరీతో కూడిన వస్త్రాలు ధరించడం మానేసినట్లు తెలిపారు. అప్పటి నుండి కేవలం తెలుపు రంగు వస్త్రాలనే ధరిస్తున్నట్లు, సిల్క్ చీరలు కూడా కట్టడం లేదని చెప్పారు. అలాగే, గతంలో తాను పెద్ద బొట్టు పెట్టుకునేదాన్నని, దానికి ఒక విలువ ఉండేదని, అయితే ప్రస్తుతం బొట్టు పెట్టుకోవడానికి ఇష్టపడటం లేదని, తను లేనప్పుడు దానికి విలువ లేదని ఆమె భావిస్తున్నారని వివరించారు.జానకి గారికి ఈ వయసులో ఉన్న కోరికల గురించి అడగగా, తనకు ఏ కోరికలు లేవని, నిండైన జీవితాన్ని చూశానని తెలిపారు. అయితే, "నేను ఎవరు?" అని తెలుసుకోవాలనే ఆకాంక్ష మాత్రమే తనకు మిగిలిందని ఆమె స్పష్టం చేశారు. ప్రతి మనిషి తెలుసుకోవాల్సింది ఇదేనని, మనం ఈ దేహం కాదని, మనలో ఉండే పరమాత్మను తెలుసుకోవాలని ఆమె తెలిపారు. ఈ దేహం ఒక కారణంతో వస్తుందని, కానీ నిజమైన మన అస్తిత్వం పరమాత్మలోనే ఉందని ఆమె విశ్వసించారు. ఈ జ్ఞానం లభిస్తే ఇంక జీవించాల్సిన అవసరం ఉండదని, అది తెలిసే వరకు ఈ దేహాన్ని కాపాడమని ప్రార్థించాలన్నారు. ఈ ఆధ్యాత్మిక ప్రయాణాన్ని ఆలస్యం చేయకుండా ప్రతి మనిషి

## క్షణ క్షణం ఉత్కంఠ.. జనాలు తెగ చూస్తున్న సైకలాజికల్ థ్రిల్లర్..



ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఒక యాక్షన్ థ్రిల్లర్ డ్రామా తెగ వైరలవుతుంది. ఆ సినిమా పేరు అనలి. ఈ మూవీ ప్రస్తుతం ట్రెండింగ్‌లో నిలుస్తోంది. ఒక తల్లి తన బిడ్డను రక్షించుకోవడానికి పడే తపన, చేసే పోరాటమే ఈ సినిమా ముఖ్య కథాంశం. థ్రిల్లర్ జోనర్ సినిమాలను ఇష్టపడే ప్రేక్షకులకు ఈ చిత్రం ఒక విభిన్నమైన అనుభూతిని అందిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో ఈ కథ సాగుతుంది.'జాన్సి' అనే ఒక సామాన్యమైన మహిళ, ఆమె ఎనిమిదేళ్ల చిన్నారి ఒక ఊహించని ప్రమాదకరమైన పరిస్థితిలో చిక్కుకుంటారు. ఒక భయంకరమైన రాత్రి వేళ ముగ్గురు క్రూరమైన వ్యక్తులు వారిని వేటాడుతుంటారు. ఆ ముగ్గురు హంతకుల బారి నుంచి తన బిడ్డను కాపాడుకోవడానికి ఆ తల్లి ఎలాంటి సాహసాలు చేసింది? తన తెలివితేటలు, మనోధైర్యంతో ఆ రాత్రిని ఎలా దాటగలిగింది? అనేదే సినిమా. సింథియా లూర్డే (జఎత్ష్ట్రఖు రాశీబతీఎవ) ప్రధాన పాత్ర అయిన జాన్సిగా అద్భుతమైన నటనను కనబరిచారు. ఒకవైపు భయం, మరోవైపు బిడ్డను రక్షించుకోవాలనే పట్టుదలను ఆమె తన నటనతో పండించారు.'జాన్సి' అనే ఒక సామాన్యమైన మహిళ, ఆమె ఎనిమిదేళ్ల చిన్నారి ఒక ఊహించని ప్రమాదకరమైన పరిస్థితిలో చిక్కుకుంటారు. ఒక భయంకరమైన రాత్రి వేళ ముగ్గురు క్రూరమైన వ్యక్తులు వారిని వేటాడుతుంటారు. ఆ ముగ్గురు హంతకుల బారి నుంచి తన బిడ్డను కాపాడుకోవడానికి ఆ తల్లి ఎలాంటి సాహసాలు చేసింది? తన తెలివితేటలు, మనోధైర్యంతో ఆ రాత్రిని ఎలా దాటగలిగింది? అనేదే సినిమా. సింథియా లూర్డే (జఎత్ష్ట్రఖు రాశీబతీఎవ) ప్రధాన పాత్ర అయిన జాన్సిగా అద్భుతమైన నటనను కనబరిచారు. ఒకవైపు భయం, మరోవైపు బిడ్డను రక్షించుకోవాలనే పట్టుదలను ఆమె తన నటనతో పండించారు.నెగెటివ్ పాత్రల్లో కబీర్ దుహాన్ సింగ్, శక్తి వాసు (రాష్ట్రుస్ట్రఅ ఖుంబ) తమ నటనతో మెప్పించారు. దినేష్ దేనా దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగుతుంది. సినిమాలోని యాక్షన్ సీక్వెన్స్, బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ కథకు మరింత బలాన్ని చేకూర్చాయి. సర్వైవల్ థ్రిల్లర్ సినిమాలకు ఉండే క్రేజ్ దృష్ట్యా, ప్రైమ్ వీడియోలో అందుబాటులోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే ఈ మూవీ మంచి వీక్షక ఆదరణను సొంతం చేసుకుంది. హిందీ, తమిళ వెర్షన్లతో పాటు దక్షిణాది ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటూ ప్రస్తుతం టాప్ ట్రెండింగ్ సినిమాల్లో ఒకటిగా నిలిచిందినెగెటివ్ పాత్రల్లో కబీర్ దుహాన్ సింగ్, శక్తి వాసు (రాష్ట్రుస్ట్రఅ ఖుంబ) తమ నటనతో మెప్పించారు. దినేష్ దేనా దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగుతుంది. సినిమాలోని యాక్షన్ సీక్వెన్స్, బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ కథకు మరింత బలాన్ని చేకూర్చాయి. సర్వైవల్ థ్రిల్లర్ సినిమాలకు ఉండే క్రేజ్ దృష్ట్యా, ప్రైమ్ వీడియోలో అందుబాటులోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే ఈ మూవీ మంచి వీక్షక ఆదరణను సొంతం చేసుకుంది. హిందీ, తమిళ వెర్షన్లతో పాటు దక్షిణాది ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటూ ప్రస్తుతం టాప్ ట్రెండింగ్ సినిమాల్లో ఒకటిగా నిలిచింది

## లెనిన్?లో భాగ్యశ్రీ అక్క పాత్రలో నటించిన ఈ అమ్మాయి ఎవరో తెలుసా..



అక్కినేని అఖిల్ హీరోగా వచ్చిన లేటెస్ట్ మూవీ 'లెనిన్' బాక్సాఫీస్ వద్ద థియేటర్లలో సూపర్ రన్ అవుతోంది. ఈ సినిమాలో అఖిల్ పర్ఫార్మెన్స్, హీరోయిన్‌గా భాగ్యశ్రీ భోర్సే నటన ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. మొదటి రోజే ఈ చిత్రం రూ.16.7 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి బాక్సాఫీస్ వద్ద దుమ్మురేపుతుంది. ఇక ఇప్పుడు శనివారం, ఆదివారాల్లో ఈ మూవీ కలెక్షన్స్ మరింత పెరిగే ఛాన్స్ ఉందని అంటున్నారు సినీవిశ్లేషకుల. చాలా కాలం తర్వాత అఖిల్ ఖాతాలో మొదటి సారి సాలిడ్ హిట్ పడింది. శనివారం ఈ మూవీ సక్సెస్ మీట్ నిర్వహించింది చిత్రయూనిట్. అయితే, ఈ సినిమాలో హీరోయిన్ భాగ్యశ్రీ కంటే ఎక్కువగా అందరి దృష్టిని ఆకర్షిస్తూ, కథను ఊహించని మలుపులు తిప్పిన ఒక కీలక పాత్ర ఉంది. అదే హీరోయిన్ అక్క 'వైదేహి' క్యారెక్టర్!సినిమా చూసి థియేటర్ల నుంచి బయటకు వస్తున్న ఆడియన్స్ అంతా.. ఆ వైదేహి పాత్రలో నటించిన అమ్మాయి ఎవరబ్బా అని గూగుల్‌లో తెగ వెతికేస్తున్నారు. ఎందుకంటే ఆ క్యారెక్టర్‌తో సినిమాలో వచ్చే రెండు పెద్ద ట్విస్ట్‌లు ప్రేక్షకులను షాక్‌కు గురిచేస్తున్నాయి. దీంతో ఈ అమ్మడు గురించి తెలుసుకోవడానికి తెగ ప్రయత్నిస్తున్నారు మేకర్స్. ఇంతకీ ఈ వైదేహి పాత్రలో నటించిన బ్యూటీ ఎవరో తెలుసా. ఆమె మరెవరో కాదు.. పక్కా తెలుగమ్మాయి శ్రావణి కృష్ణవేణి రెడ్డి గుంతబిల్లు. శ్రావణి కెరీర్ తొలినాళ్లలో సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ, పలు షార్ట్ ఫిలిమ్స్ ద్వారా తన టాలెంట్ నిరూపించుకుంది. ఒకవైపు సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూనే, సినిమాపై ఉన్న ప్యాషన్‌తో ఆడిషన్స్ ఇస్తూ అవకాశాల కోసం ప్రయత్నించింది. ఈ క్రమంలోనే గతేడాది విడుదలైన 'లవ్ రెడ్డి' సినిమాలో హీరోయిన్‌గా నటించి, తన ఎమోషనల్ యాక్టింగ్‌తో విమర్శకుల ప్రశంసలు అందుకుంది.ఇప్పుడు 'లెనిన్' సినిమాలో కేవలం హీరోయిన్ అక్కగానే కాకుండా, కథను మలుపు తిప్పే అత్యంత ప్రాధాన్యత ఉన్న పాత్రలో అద్భుతంగా నటించి మెప్పించింది. ఈ సినిమాతో పాటు ప్రస్తుతం కిరణ్ అబ్బవరం నిర్మిస్తున్న 'గువ్వల చెరువు ఘాట్'

## 50 ఏళ్ల వయసులోనూ పాతికేళ్ల కుర్రాడిలా..



షూటింగ్స్ లేనప్పుడు ఆయన రోజువారీ జీవితం ఎలా ఉంటుంది, ఆయన ఫిట్‌నెస్ వెనుక ఉన్న రహస్యాలు ఏమిటో ఒక ఇంటర్వ్యూలో ఆయనే స్వయంగా పంచుకున్నారు. సుమంత్ తనకు ఉదయం వేళలంటే చాలా ఇష్టమని, తాను 'మార్నింగ్ పర్సన్' అని చెప్పారు. షూటింగ్ లేని రోజుల్లో ఉదయం 6:30 నుండి 7:30 గంటల మధ్యలో నిద్ర లేస్తారు. నిద్ర లేవగానే ఆయన చేసే మొదటి పని తనకోసం తానే స్వయంగా రెండు కప్పుల టీ తయారు చేసుకోవడం. ఆ టీలో పాలు, చక్కెర చాలా తక్కువగా ఉండేలా చూసుకుంటారు.టీ కప్పుతో తన ఇంటి తోటలోకి వెళ్లి, ఎలాంటి ఆలోచనలు లేకుండా ప్రశాంతంగా మొక్కలను, ఆకులను చూస్తూ దాదాపు రెండు గంటల సమయం గడుపుతారు. కోవిడ్ లాక్‌డౌన్ సమయం నుండి ఆయనకు ఈ గార్డెనింగ్ హాబీగా మారిందని, ఇది తన తాతగారైన అక్కినేని నాగేశ్వరరావు గారి నుండి వచ్చి ఉండవచ్చని సుమంత్ గుర్తుచేసుకున్నారు.టీ కప్పుతో తన ఇంటి తోటలోకి వెళ్లి, ఎలాంటి ఆలోచనలు లేకుండా ప్రశాంతంగా మొక్కలను, ఆకులను చూస్తూ దాదాపు రెండు గంటల సమయం గడుపుతారు. కోవిడ్ లాక్‌డౌన్ సమయం నుండి ఆయనకు ఈ గార్డెనింగ్ హాబీగా మారిందని, ఇది తన తాతగారైన అక్కినేని నాగేశ్వరరావు గారి నుండి వచ్చి ఉండవచ్చని సుమంత్ గుర్తుచేసుకున్నారు.ఉదయం ప్రశాంతత తర్వాత సుమంత్ ప్రతిరోజూ క్రమం తప్పకుండా రెండు గంటల పాటు జిమ్‌లో వర్కవుట్ చేస్తారు. ఈ వర్కవుట్ సమయంలో బోర్ కొట్టకుండా వెయిట్స్ లిఫ్ట్ చేస్తూనే ఏదైనా సినిమా, షో లేదా పాడ్‌కాస్ట్ వినడం ఆయనకు అలవాటు. ఇక ఆహారం విషయానికి వస్తే, సుమంత్ హోమ్ ఫుడ్ (ఇంటి వంట) తినడానికే ఇష్టపడతారు.ఉదయం ప్రశాంతత తర్వాత సుమంత్ ప్రతిరోజూ క్రమం తప్పకుండా రెండు గంటల పాటు జిమ్‌లో వర్కవుట్ చేస్తారు. ఈ వర్కవుట్ సమయంలో బోర్ కొట్టకుండా వెయిట్స్ లిఫ్ట్ చేస్తూనే ఏదైనా సినిమా, షో లేదా పాడ్‌కాస్ట్ వినడం ఆయనకు అలవాటు. ఇక ఆహారం

# అయ్యగారే నెంబర్ వన్

అక్కినేని అఖిల్ ప్రధాన పాత్రలో నటించిన లేటేస్ట్ మూవీ లెనిన్. డైరెక్టర్ మురళీ కిషోర్ అబ్బూరు దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో అఖిల్ సరసన భాగ్య శ్రీ బోర్సే కథానాయికగా నటించింది. శుక్రవారం జూలై 10న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ మూవీ ఉదయం నుంచే పాజిటివ్ రెస్పాన్స్ అందుకుంది. ఈ క్రేజీ మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ సినిమాను చూసేందుకు అడియన్స్ తెగ ఆసక్తి చూపిస్తున్నారు. ఇక మొదటి రోజే ఈ సినిమాకు ఊహించని స్థాయిలో కలెక్షన్స్ వచ్చాయి. తాజాగా ఈ మూవీ బాక్సాఫీస్ లెక్కలు అధికారికంగా ప్రకటించారు మేకర్స్. సినిమాకు వస్తున్న రెస్పాన్స్ గురించి చెబుతూ.. చిత్ర నిర్మాణ సంస్థ లెనిన్ మూవీ వరల్డ్ వైడ్ కలెక్షన్స్ అధికారిక పోస్టర్ రిలీజ్ చేసింది.లెనిన్ సినిమా మొదటి రోజు ప్రపంచవ్యాప్తంగా రూ.16.7 కోట్ల గ్రాస్ వసూళ్లు రాబట్టింది. అఖిల్ కెరీర్ లోనే ఎంట్రీ ఇచ్చి పదేళ్లు పూర్తైనా ఇప్పటివరకు సరైన హిట్టు పడలదనే వెలితిని ఈ సినిమా తుడిచేసింది. సినిమా ప్రారంభం నుంచే అఖిల్ పర్ఫార్మెన్స్, స్క్రీన్ ప్లే ప్రేక్షకులను ఆకట్టుకుంది.ఈ చిత్రానికి జూనియర్ ఎన్టీఆర్ వాయిస్ ఓవర్, ఇంటర్వెల్ ట్విస్టులు ప్రేక్షకులను ఆద్యంతం మెప్పిస్తున్నాయి. ఇక ఇప్పుడు రెండవ శనివారం, ఆదివారం కావడంతో ఈ సినిమా వసూళ్లు మరింత పెరగడం ఖాయమని తెలుస్తోంది. ముఖ్యంగా ఈచిత్రానికి ప్రధాన బలం స్క్రీన్ ప్లే అని సినీ విశ్లేషకులు అంటున్నారు. పక్కా మాస్ ఎలిమెంట్స్, స్క్రీన్ ప్లేతో విమర్శకులను మెప్పించాడు డైరెక్టర్ మురళీ కిషోర్ అబ్బూరి. ప్రస్తుతం ఈ మూవీ థియేటర్లలో దూసుకుపోతుంది.




Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com